


# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 | సంచిక : 23 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | బుధవారం 15 అక్టోబర్ 2025 | పేజీలు : 12 | వెల : 2/-




## 20 ప్రాణాలు బుగ్గిపాలు

- బస్సు ప్రమాదంలో సజీవదహనమైన ప్రయాణికులు
- మరో 16 మందికి తీవ్ర గాయాలు
- రాజస్థాన్‌లోని జైసల్మీర్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం
- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ప్రధాని
- తలో రెండు లక్షల ఎక్స్‌గ్రేషియా విడుదల

6

## ప్రపంచ స్థాయి ఏఐ హబ్‌గా ఏపీ



- 'వికసిత్ భారత్' లక్ష్యసాధనలో కీలకమవుతుందన్న చంద్రబాబు
- ఏఐలో పెద్ద ముందడుగు: ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్
- గ్లోబల్ కనెక్టివిటీకీ కేంద్రంగా మారుస్తాం
- భారత్ మాకు ఇల్లులాంటిది
- గూగుల్ క్లౌడ్ గ్లోబ్ సీఈఓ థామస్ కురియన్
- ఏపీ, గూగుల్ మధ్య కీలక ఒప్పందం
- విశాఖలో గూగుల్ అతి భారీ ఏఐ హబ్
- రూ.1.36 లక్షల కోట్లకు పెరిగిన పెట్టుబడి
- అమెరికా వెలుపల అతిపెద్ద డేటా సెంటర్ ఇదే
- రాంబిల్లి, తర్లువాడ, అడవివరంలో మూడు ఏఐ డేటా సెంటర్ల ఏర్పాటుకు ఓకే

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

'గూగుల్ ప్రస్థానం భారత్‌లో ప్రారంభమై 21 ఏళ్లయింది. ఇక్కడ సంస్థ కోసం 14 వేల మంది పనిచేస్తున్నారు. దేశంలోని ఐదు విభిన్న ప్రాంతాల్లో క్లౌడ్ సేవలు ప్రారంభించాం. ఇక్కడ పరికరాలు కూడా తయారు చేస్తున్నాం. చాలా విషయాల్లో భారత్‌కు మాకు ఇల్లులాంటిది. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రోత్సాహంతో విశాఖపట్నంలో 1 గిగావాట్ ఏఐ హబ్ ఏర్పాటు చేస్తున్నాం. ఇది ప్రపంచంలో ఎక్కడా లేనంత భారీ ఏఐ హబ్' అని గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్ ప్రకటించారు. విశాఖలో గూగుల్ ఏఐ హబ్ ఏర్పాటుకు ఏపీ ప్రభుత్వంతో మంగళవారం ఒప్పందం కుదుర్చుకున్న సందర్భంగా ఆయన మాట్లాడారు. 'ఐదేళ్లలో విశాఖలో దీనిపై 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెడతాం. దీన్ని బహుళ గిగావాట్ల స్థాయికి తీసుకెళ్తాం. 12 విభిన్న దేశాల్లో ఉన్న ఏఐ సెంటర్లను నెట్‌వర్క్ చేయడంలో భాగంగా దీన్ని ఏర్పాటు చేస్తున్నాం. అమెరికా వెలుపల ఏర్పాటు చేస్తున్న అతి పెద్ద సెంటర్ ఇదే' అని చెప్పారు. విశాఖపట్నాన్ని - మిగతా2లో

## జోగి-జనార్దన్ మధ్య లిక్కర్ లింకే!



- మద్యమే కలిపింది ఇద్దరినీ అద్దేపల్లిది కిరాణా వ్యాపారం
- జోగిది కల్లు, సారా బిజినెస్
- రమేశ్ మద్యం వ్యాపారానికి అద్దేపల్లి కుటుంబం సాయం
- లాభాలు చూశాక వ్యాపారంలోకి
- జోగి రాజకీయాల్లోకి వచ్చాక మద్యం వ్యాపారాలన్నీ అద్దేపల్లికే

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

జోగి రమేశ్‌తో జనార్దన్‌రావుకు చాలా సాన్నిహిత్యమే ఉందన్న విషయం వారి వాట్సాప్ చాటింగ్ ద్వారా వెలుగు చూసింది. జోగిని 'అన్నా' అని సంబోధించడమే దీనికి ఉదాహరణ. జోగి రమేశ్ ఆధ్వర్యంలోనే తాము నకిలీ మద్యం తయారు చేసినట్టు జనార్దన్‌రావు ఇప్పటికే వీడియోలు విడుదల చేశారు. తాజాగా వీరిద్దరికీ మధ్య జరిగిన వాట్సాప్ చాటింగ్ బయటికి వచ్చింది. 'కాల్ మీ.' అని జోగి రమేశ్.. జనార్దన్‌రావుకు మెసేజ్ చేయగా, దానికి ఆయన 'ఓకే..' అని సమాధానం ఇచ్చారు. తర్వాత 'కమ్ టు మై హెూం.' అని జోగి నుంచి సందేశం వచ్చింది. అంతేకాదు.. 'వెన్ ఆర్ యూ గోయింగ్ ఆఫ్రికా. కాల్ మీ, ఫేస్‌టైమ్' అని మెసేజ్ చేశారు. దీని ప్రకారం జనార్దన్‌రావు ఆయన ఇంటికి వెళ్లినట్టు తెలుస్తోంది. ఈ దిశగానే ఎక్సైజ్ పోలీసులు దర్యాప్తు - మిగతా2లో



## ఐజీ ఆత్మహత్య కేసులో ట్విస్ట్

- ఆయనపై అవినీతి ఆరోపణలు చేస్తూ ఓ ఏఎస్ఐ ఆత్మహత్య
- పూరన్ సన్నిహిత కానిస్టేబుల్ సుశీల్‌ను అరెస్టు చేసింది ఇతడే
- హరియాణా డీజీపీ శత్రుజీత్‌ను సెలవుపై పంపిన ప్రభుత్వం
- తాత్కాలిక డీజీపీగా ఓపీ సింగ్‌కు బాధ్యతలు
- పూరన్‌కుమార్ కుటుంబాన్ని పరామర్శించిన రాహుల్‌గాంధీ

6లో

## మీ అభివృద్ధిలో భారత్ విశ్వసనీయ భాగస్వామి



- మంగోలియా అధ్యక్షుడు ఖురెల్‌సుఖ్ ఉఖ్నాతో ప్రధాని మోదీ వ్యాఖ్య
- ఇరువురు నేతల మధ్య కొనసాగిన ద్వైపాక్షిక చర్చలు
- మంగోలియా పౌరులకు ఉచితంగా ఈ-వీసాలిస్తామన్న మోదీ

6

## రాష్ట్ర ప్రభుత్వం దర్యాప్తు చేయకుంటే మీరే విచారణ చేపడతారా?



- రాష్ట్రం హక్కును లాగేసుకుంటారా?
- మరి సమాఖ్యవాదం మాటేమిటి?
- తమిళనాడు లిక్కర్ లైసెన్సుల కేసులో ఈడీని నిలదీసిన సుప్రీంకోర్టు
- దర్యాప్తుపై స్టే పొడిగింపు

## బనకచర్ల డీపీఆర్ చట్ట విరుద్ధం



- ప్రాజెక్టుపై ఏపీ ముందుకు వెళ్లకుండా అడ్డుకోవాలి
- ప్రాజెక్టుకు అనుమతుల ప్రక్రియను చేపట్టరాదు
- కేంద్ర జలశక్తి శాఖకు తెలంగాణ ప్రభుత్వం లేఖ
- అత్యవసర సమావేశం నిర్వహించాలని పీపీఏకు మరో లేఖ

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు (డీపీఆర్) రూపకల్పన కోసం తాజాగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టెండర్లను ఆహ్వానించడం పూర్తిగా చట్టవిరుద్ధమని తెలంగాణ ప్రభుత్వం ఆక్షేపించింది. ఈ ప్రాజెక్టును చేపట్టకుండా ఏపీని కట్టడి చేయాల్సిన బాధ్యత కేంద్రంపై ఉందని స్పష్టం చేసింది. ఈ మేరకు రాష్ట్ర నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా మంగళవారం కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి కాంతారావుకు లేఖ రాశారు. కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ) 2010, 2017లో జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం 75 శాతం నీటి లభ్యత ఆధారంగానే కొత్త ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టాల్సి ఉందని గుర్తు చేసింది. దీనికి విరుద్ధంగా వరద జలాల ఆధారంగా ప్రతిపాదించిన పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతుల జారీ అంశాన్ని ఏ ప్రాతిపదికన పరిశీలిస్తారని - మిగతా2లో

## సమాజంపై శ్రద్ధ ఉన్న వాళ్లే ఇలాంటి సేవలు చేస్తారు

**ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్**

**స్టాక్ ద రూమ్స్ ఆర్గనైజేషన్ ఫౌండర్ తూము హన్సిక ఆధ్వర్యంలో 2500 మంది కళాశాల విద్యార్థినులకు ఆర్గానిక్ పాడ్స్ పంపిణీ**




అవనిగడ్డ

సమాజం పట్ల అవగాహన, శ్రద్ద ఉన్న వాళ్ళు మాత్రమే ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయగలరని మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి అన్నారు. మంగళవారం సాయంత్రం అవనిగడ్డ మండలం రామచంద్రాపురంలోని ఏ-కన్వెన్షనులో థాట్ వేవ్ కంప్యూటర్స్ అండ్ సొల్యూషన్స్ సంస్థ చైర్మన్ రమేష్ తూము (యూఎస్ఏ) కుమార్తె స్టాక్ ద రూమ్స్ ఆర్గనైజేషన్ ఫౌండర్ తూము హన్సిక (యూఎస్ఏ) ఆధ్వర్యంలో 2,500 మంది కళాశాల విద్యార్థినులకు సాధికారక అవగాహన సదస్సు - ఆర్గానిక్ పాడ్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎంపీ బాలశౌరి మాట్లాడుతూ మహిళా శక్తి గొప్పదన్నారు. ఐరన్ లేడి ఇందిరా గాంధీ, డైనమిక్ సీఎం జయలలిత, బెంగాల్ టైగర్ దీదీ మమతా బెనర్జీ ఇలా ఎందరో రాజకీయాల్లో మహిళల ప్రాధాన్యత చాటి చెప్పారన్నారు. కొన్ని సంస్థలు రసాయనాల పూతతో తయారుచేసే శానిటరీ పాడ్స్ వినియోగంతో కాన్సర్ తరహా ప్రమాదకర వ్యాధుల బారిన మహిళలు పడుతున్న దశలో అవనిగడ్డ ఝాన్సీ లక్ష్మీభాయ్ తరహాలో హన్సిక ఈ సమస్య గుర్తించి ఆర్గానిక్ పాడ్స్ ఇవ్వటం మంచి నిర్ణయం అన్నారు. చిన్న వయసులోనే సమాజం గురించి ఆలోచించి అమెరికా రాజకీయాల్లో ప్రవేశించాలనే ఆకాంక్ష కలిగిన హన్సిక ఇదే స్ఫూర్తితో ఎదగాలని కోరారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ చిన్న గ్రామం కే.కొత్తపాలెం నుంచి సాఫ్ట్ వేర్ రంగంలో అడుగుపెట్టి అమెరికా, విశాఖపట్నం, హైదరాబాద్, చల్లపల్లిల్లో యువతకు ఉపాధి కల్పిస్తున్న తూము రమేష్ తన కుమార్తె హన్సికను సైతం సేవా మార్గంలో నడపటం ముదావహం అన్నారు. ప్రస్తుత మార్కెట్లో లభిస్తున్న అనేక శానిటరీ పాడ్స్ వినియోగంతో గర్భాశయ క్యాన్సర్, ఇంకా అనేక ఆరోగ్య సమస్యలకు మహిళలు గురవుతున్న దశలో మహిళల ఆరోగ్య సంరక్షణకు ఆర్గానిక్ పాడ్స్ ఇవ్వాలనే మంచి ఆలోచన చేసిన హన్సిక స్ఫూర్తి ప్రదాత అన్నారు. అమెరికా రాజకీయాల్లో అడుగు పెట్టాలనే ఆలోచనలో ఉన్న హన్సికను అభినందించారు. అమెరికా రాజకీయాల్లో రాణిస్తున్న తెలుగువారిని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. దాత, కార్యక్రమ నిర్వాహకురాలు హన్సిక తూము మాట్లాడుతూ అరవై మంది దాతల ద్వారా తొమ్మిది వేల అమెరికన్ డాలర్ల నిధులు సమీకరించి, యూఎస్ అంతటా 200లకు పైగా రెస్ట్ రూమ్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పది కంపెనీలతో కలిసి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాధారణ పాడ్స్ వినియోగంతో ఎదురయ్యే సమస్యలు గుర్తించి, తమ స్వగ్రామం కే.కొత్తపాలెంకు పేరు తెచ్చేలా ఈ నియోజకవర్గంలోని 2,500మంది కళాశాల విద్యార్థినులకు ఆర్గానిక్ పాడ్స్ అందించినట్లు తెలిపారు. అనంతరం థాట్ వేవ్ సాఫ్ట్ వేర్ అండ్ సొల్యూషన్స్ చైర్మన్ తూము రమేష్, హన్సిక అతిధులను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బొండాడ గ్రూప్ చైర్మన్ బొండాడ రాఘవేంద్రరావు, ప్రముఖ దర్శకుడు తరుణ్ భాస్కర్ మాతృమూర్తి, సినీనటి గీతా భాస్కర్, ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ నల్లపనేని కీర్తి, ఆలీవ్ మిఠాయి అధినేత ఆలీవ్ దొరరాజు, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, ఎస్.వీ.ఎల్ క్రాంతి విద్యాసంస్థల చైర్మన్ దుట్టా ఉమామహేశ్వరరావు, ప్రిన్సిపాల్ దుట్టా శివరామ ప్రసాద్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమారాణి, వివేకానంద డిగ్రీ కళాశాల చైర్మన్ యార్లగడ్డ శివప్రసాద్, ప్రిన్సిపాల్ అబ్దుల్ రహీమ్, అధ్యాపకులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## బనకచర్ల డీపీఆర్ చట్ట విరుద్ధం



-మొదటిపేజీ తరువాయి

కేంద్రాన్ని ప్రశ్నించింది. ఇప్పటికే ఈ ప్రాజెక్టు ప్రతిపాదనలను పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ), సీడబ్ల్యూసీ, గోదావరి యాజమాన్య బోర్డు (జీఆర్ఎంబీ), కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ)తో పాటు ప్రభావిత రాష్ట్రాలు తీవ్రంగా వ్యతిరేకించాయని గుర్తు చేసింది. ఏపీ సమర్పించిన పోలవరం-బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టు ప్రిఫీజిబిలిటీ నివేదిక (పీఎఫ్ఆర్)ను పరిశీలించరాదని కేంద్రాన్ని కోరింది. పోలవరం ప్రాజెక్టుకు తెలంగాణ సమ్మతి ఇచ్చినట్టు పరిగణించాలని పేర్కొంటూ రాష్ట్ర పునర్విభజన చట్టంలో పొందుపరిచిన సెక్షన్ 90 (3)ని ఉల్లంఘించి ఈ ప్రాజెక్టును ఏపీ ప్రతిపాదించిందని అభ్యంతరం తెలిపింది. పోలవరం ప్రాజెక్టుకు తెలంగాణ ఇచ్చిన సమ్మతి పోలవరం-బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టుకు వర్తించదని స్పష్టం చేసింది. ఇదే చట్టంలోని సెక్షన్-30(2) ద్వారా పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హెూదా కల్పించడంతో పాటు ఈ ప్రాజెక్టు ఆపరేషన్ ప్రొటోకాల్‌ను సైతం కేంద్రమే ఖరారు చేసిందని గుర్తు చేసింది. వీటన్నింటినీ ఉల్లంఘిస్తూ ఏపీ ప్రతిపాదించిన పోలవరం-బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టుకు అనుమతుల జారీ ప్రక్రియను చేపట్టరాదని కేంద్రాన్ని కోరింది.

**అత్యవసర సమావేశం నిర్వహించాలి**

ఏపీ అక్రమంగా నిర్మించతలపెట్టిన పోలవరం-బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టుపై చర్చించడానికి అత్యవసర సమావేశం ఏర్పాటు చేయాలని పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ)ని తెలంగాణ రాష్ట్రం కోరింది. ఈ మేరకు రాష్ట్ర నీటిపారుదల శాఖ ఈఎన్సీ (జనరల్) అంజాద్ హుస్సేన్ ఈ నెల 10న లేఖ రాశారు. గోదావరి ట్రిబ్యునల్ తీర్పు, ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం పోలవరం ప్రాజెక్టు ద్వారా 484.5 టీఎంసీల గోదావరి జలాల తరలింపునకు మాత్రమే అనుమతి ఉండగా, దీనికి విరుద్ధంగా ప్రతిపాదించిన పోలవరం%-%బనకచర్ల ప్రాజెక్టు డీపీఆర్ రూపకల్పన కోసం ఏపీ టెండర్ ప్రకటన జారీ చేసిందని అభ్యంతరం తెలిపారు. దీని వల్ల ప్రభావితం కానున్న గోదావరి పరీవాహకంలోని రాష్ట్రాలతో తక్షణమే అత్యవసర సమావేశం నిర్వహించాలని లేఖలో కోరారు. బనకచర్ల ప్రాజెక్టు డీపీఆర్ రూపకల్పన కోసం ఏపీ టెండర్లను ఆహ్వానించడం పట్ల అభ్యంతరం తెలుపుతూ ఈఎన్సీ అంజాద్‌హుసేన్ ఈ నెల 10న కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ) చైర్మన్ అతుల్ జైన్‌కు మరో లేఖ రాశారు.

# గ్రామీణ ప్రాంతాల నర్సులకు రక్షణ కరవు

- ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఖాళీలను తక్షణమే భర్తీ చేయండి
- ప్రభుత్వం స్పందించకుంటే ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషిస్తాం
- సంఘాన్ని చీల్చేందుకు జరుగుతున్న కుట్రలను సహించం సహించబోము
- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నర్సుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు ఎస్. రాధమ్మ




విజయవాడ

రాష్ట్ర ప్రభుత్వం విధించిన మార్గదర్శకాలకు అనుగుణంగా సంఘం ఎన్నికలు నిర్వహించి, రాష్ట్రంలోని 13 జిల్లాలలో కార్యవర్గాలను సైతం ఏర్పాటు చేసుకుంటున్న తమ సంఘాన్ని చీల్చేందుకు జరుగుతున్న కుట్రలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నర్సుల అసోసియేషన్ అడ్డుకుంటుందని సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఎస్. రాధమ్మ అన్నారు. గాంధీనగర్ లోని ఎన్జీవో హెూం లో మంగళవారం నిర్వహించిన రాష్ట్ర కార్యవర్గ సమావేశం అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో నర్సులు ఎదుర్కొంటున్న సమస్యలు వివరించారు. గత ఏడాది అక్టోబర్ లో చట్టబద్ధంగా ఎన్నికలు జరుపుకొని ప్రభుత్వం నియమించిన ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల ద్వారా ఏర్పడిన తమ విజ్ఞప్తిని ప్రభుత్వం గుర్తించాలని కోరారు. ప్రధానంగా రాష్ట్రవ్యాప్తంగా నర్సులు ఎదుర్కొంటున్న ముఖ్య సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతున్నప్పటికీ ప్రభుత్వ స్పందన నిరాశాజనకంగా ఉందన్నారు. అసోసియేషన్ ఏర్పడిన దగ్గర నుంచి గవర్నమెంట్ వారికి పదేపదే ప్రైమరీ హెల్త్ సెంటర్స్ లో పనిచేయుచున్న స్టాఫ్ నర్స్ ఇబ్బందులు తెలియజేస్తున్నామన్నారు. కానీ ప్రభుత్వంలోని ఉన్నతాధికారులు ఫోర్త్ స్టాఫ్ ని ఇవ్వడానికి అదనపు సిబ్బందిని భర్తీ చేసేందుకు అవసరమైన నిధులు లేవని చెప్పడం సరైనది కాదన్నారు. తాము అసోసియేషన్ తరపున కనీసం లీవులు కి డే ఆఫ్ లకు అయినా పని దినాలు సర్దుబాటు చేసుకునేందుకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నామన్నారు. గత కొంతకాలంగా 143 జీవో ప్రకారం అన్ని ప్రైమరీ హెల్త్ సెంటర్స్ రిఫ్లెక్సరింగ్ చేశారని గుర్తు చేశారు. అందులో ముగ్గురు స్టాఫ్ నర్సులను మాత్రమే కేటాయించారని తెలిపారు. వారిలో ఒకరు ఆఫ్ తీసుకుంటే మిగతా ఇద్దరూ 12 గంటలు చొప్పున డ్యూటీ చేయవలసి వస్తుంది ఒక్కొక్క సెంటర్లో ఒకరు స్టడీ లీవ్క మెటర్నరీ సెలవులు తీసుకున్న సమయాల్లో మిగిలిన సిబ్బంది 24-7 పని చేయవలసి వస్తుందని, వారం రోజులు పని చేసి వారాంతపు సెలవు తీసుకోవడానికి కూడా అవకాశం లేకపోవడం మహిళలకు చాలా ఇబ్బందికరంగా ఉంటుందని పేర్కొన్నారు. మారుమూల గ్రామాలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో రాత్రి వేళల్లో విధులు నిర్వహించే నర్సులకు రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. కొన్ని గ్రామీణ కొందరు మద్యం సేవించినవారు ఆరోగ్య కేంద్రాలపై రాళ్లు రువ్వడం వంటి ఘటనలు జరిగాయన్నారు. సంఘ ప్రధాన కార్యదర్శి ఎస్ కోటమ్మ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో తమ సంఘం తరఫున పోటీ చేసి పరాజయం పాలైన డి. మంజులా దేవి అనే పేరు గల స్టాఫ్ నర్సు కర్నూలు హాస్పిటల్ లో విధులు నిర్వహిస్తున్న ఈమె నాయకురాలిగా చెప్పుకుంటున్నారని, కొంతమంది మంత్రులతో నర్సుల సమస్యలపై చర్చిస్తున్నట్లు చెప్పుకుంటున్నారని, ఈమెకు తమ సంఘంతో సంబంధం లేదని పేర్కొన్నారు. ఇలాంటి కొంతమంది ఉద్యోగులతో కొన్ని సంఘాలు తమ సంఘాన్ని చీల్చేందుకు చేస్తున్న కుట్రలను సహించబోమన్నారు. ఇలాంటి వారికి మద్దతు పలుకుతున్న కొంతమంది నాయకులు అక్రమ మార్గంలో నాయకులుగా ఎదగాలనుకుంటున్న వారికి అండగా నిలవడం బాధాకరమన్నారు. సమావేశంలో ఉపాధ్యక్షురాళ్లు పి. లత, వి.పి. చంద్రసాయి, జి. శాంతిభవాని, కొత్తపల్లి మంజేష్, పి. శాంతకుమారి, సంయుక్త కార్యదర్శులు ఎం. దయావతమ్మ, వై. పద్మజ, డి. వరలక్ష్మి, జె. జ్యోతి, కార్యనిర్వాహక కార్యదర్శి పి జాన్సన్ రాణి, కోశాధికారి గంగాభవాని, తదితరులతో సహా రాష్ట్రంలోని 13 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# జోగి-జనార్దన్ మధ్య లిక్కర్ లింకే!

-మొదటిపేజీ తరువాయి

చేస్తున్నారు. చాటింగ్ జరిగిన తేదీని బట్టి జోగి రమేశ్ ఇంటి చుట్టుపక్కల ఉన్న సీసీ కెమెరాల ఫుటేజీలను సైతం పోలీసులు సేకరిస్తున్నారు.

నకిలీ మద్యం కేసు సూత్రధారి అద్దేపల్లి జనార్దన్‌రావు, వైసీపీ నేత, మాజీమంత్రి జోగి రమేశ్ మధ్య సన్నిహిత సంబంధాలు వెలుగులోకి వచ్చాయి. జనార్దన్‌రావుతో తనకు ఎలాంటి సంబంధమూ లేదని జోగి బుకాయించినా.. వాస్తవాలు ఇప్పుడు బట్టబయలయ్యాయి. ఎన్టీఆర్ జిల్లాలోని ఇబ్రహీంపట్నంలో ఒకే వీధిలో ఎదురెదురుగా నివాసం ఉన్న వీరి కుటుంబాల మధ్య మద్యం వ్యాపారం విడదీయలేని బంధాన్ని పెనవేసింది. కల్లుగీత నుంచి మంత్రి వరకు ఎదిగిన జోగి రమేశ్ కుటుంబానికి జనార్దన్‌రావు కుటుంబం ఆర్థికంగా సహకారం అందించింది. ఈ వ్యాపారంలో జోగి కుటుంబం బాగా సంపాదించటంతో హెూల్‌సేల్ కిరాణా వ్యాపారం నిర్వహించే జనార్దన్‌రావు కుటుంబం కూడా మద్యం వ్యాపారం వైపు అడుగులు వేసింది. కొంతకాలం పరస్పర సహకారాలతో మద్యం వ్యాపారం నిర్వహించారు. వ్యాపార పోటీలో రెండు కుటుంబాల మధ్య పొరపొచ్చాలు వచ్చాయి. జోగి కుటుంబం రాజకీయంగా ఎదిగే క్రమంలో ఇరు కుటుంబాలు మళ్లీ సన్నిహితమయ్యాయి. రాజకీయంగా, మద్యం వ్యాపారపరంగా పరస్పరం సహకరించుకున్నారు. జోగి రమేశ్ పూర్తిస్థాయి రాజకీయాల్లోకి వచ్చే సమయానికి వారి మద్యం వ్యాపారం కూడా అద్దేపల్లి జనార్దనరావు కుటుంబానికి విక్రయించారు. ఈ వ్యాపారంలో రెండు చేతులా ఆర్జించిన అద్దేపల్లి ఆ తర్వాత జగ్గయ్యపేటలోని ఓ ఫ్యాక్టరీ ఏర్పాటుతో ఆర్థికంగా దెబ్బతిని అప్పుల పాలయ్యారు. మద్యం వ్యాపారాలు కూడా దెబ్బతిన్నాయి. తర్వాత క్రమంలో నకిలీ మద్యం వ్యాపారం దిశగా అడుగులు వేసిన అద్దేపల్లి పునర్వైభవం సాధించారు. తాజాగా అనేక వైన్ షాపుల్లో స్లీపింగ్ పార్టనర్‌గా ఉంటూ నకిలీ మద్యం ప్లాంట్లు ఏర్పాటు చేసి ఆ వ్యాపారాన్ని కూడా కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో దక్షిణాఫ్రికాలోనూ డిస్టిలరీ ప్లాంట్ ఏర్పాటుచేసే స్థాయికి ఎదిగారు. కల్తీ మద్యం తయారీలో పట్టుబడిన జనార్దన్‌రావు.. జోగి రమేశ్ ఆధ్వర్యంలో ఈ పని చేశానని చెప్పటంతో వీరి బంధాలకు సంబంధించి ఆసక్తికరమైన అంశాలు వెలుగులోకి వచ్చాయి.

**స్లీపింగ్ పార్టనర్**

ప్రస్తుత ప్రభుత్వంలో వైన్ షాపులకు నిర్వహించిన వేలంపాటలలో షాపులు దక్కించుకున్న పలువురితో అద్దేపల్లి ఒప్పందం కుదుర్చుకుని స్లీపింగ్ పార్టనర్‌గా చేరారని తెలిసింది. మరికొన్నివైన్ షాపులను ప్రత్యక్షంగా దక్కించుకున్నారు. విద్యాధరపురం చెరువు సెంటర్‌లోని ఓ వైన్‌షాపు, మైలవరంలోని రెండు వైన్ షాపులలో స్లీపింగ్ పార్టనర్‌గా ఉంటూ, ఇబ్రహీంపట్నంలో ఏఎన్నార్ బార్ అండ్ రెస్టారెంట్‌ను సొంతంగా నిర్వహిస్తున్నారు.

**విలాసాలు-వివాదాలు!**

అద్దేపల్లి చుట్టూ వివాదాలు, నేరాలు నిత్యం తిరుగుతుంటాయని పలువురు చెబుతున్నారు. అంతేకాదు, జనార్దన్‌రావు మంచి విలాస పురుషుడని అంటున్నారు. ఆయన సోదరుడు జగన్మోహన్‌రావు కూడా అదే బాటలో పయనించారు. ఇంజనీరింగ్ చదివే రోజుల నుంచే జనార్దన్‌రావు ఆలోచనలు నేరపూరితంగా ఉండేవని ఆయన స్నేహితులు చెబుతున్నారు. అద్దేపల్లి జనార్దన్‌రావు తన తాత అద్దేపల్లి నాగేశ్వరరావు(ఏఎన్ఆర్) పేరుతో బార్‌ను ఏర్పాటు చేశారు. తొలుత జాతీయ రహదారి పక్కన ఈ బార్‌ను నెలకొల్పారు. దీనికి అప్పట్లో టీడీపీకి చెందిన ఓ నేత సహకరించినట్లు స్థానికులు చెబుతున్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో బార్‌ను తొలగించినా ఈ స్థలంలోనే జనార్దన్‌రావు నకలీ మద్యం తయారీ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నేతలతో అంటకాగేవారు. బార్ ముసుగులో ఆయన చేస్తున్న వ్యాపారాలపై నేతలకు సమాచారం ఉన్నా.. వారు నోరెత్తకుండా అద్దేపల్లి అన్ని 'ఏర్పాట్లు' చేసేవారని తెలిసింది.

# ప్రపంచ స్థాయి ఏఐ హబ్‌గా ఏపీ

-మొదటిపేజీ తరువాయి

మేం గ్లోబల్ కనెక్టివిటీ హబ్‌గానూ మార్చబోతున్నాం. సబ్‌సీ కేబుల్స్‌ను విశాఖపట్నంలో ల్యాండ్ చేస్తున్నాం. దాంతో గ్లోబల్ సబ్‌సీ కేబుల్ నెట్‌వర్క్‌ను అనుసంధానం చేస్తాం. అది కేబుళ్ల ల్యాండింగ్ స్టేషన్‌గానే కాకుండా దేశంలోని విభిన్న ప్రాంతాలకు డిజిటల్ సేవలందించేందుకు వెన్నెముకగా నిలుస్తుంది. ఇక్కడ మేం కేవలం ఏఐ టెక్నాలజీని మాత్రమే కాకుండా డిజిటల్ మౌలిక వసతులనూ తీసుకొస్తున్నాం. ఆంత్రప్రెన్యూర్స్, వాణిజ్య సంస్థల అవసరాలు తీరుస్తాం. గూగుల్ సెర్చ్, యూట్యూబ్, జీ మెయిల్, ప్రకటనల్లాంటి అన్ని వినియోగ సేవలను భారత్ నుంచి ఈ ఏఐ హబ్ ద్వారా అందిస్తాం.

మా ఏఐ టెక్నాలజీని భారత్‌కు తీసుకురావడం ద్వారా ఇక్కడ కేంద్ర ప్రభుత్వం సంకల్పించిన ఏఐ మిషన్‌ను ఆచరణలోకి తీసుకురావడానికి సహకారం అందిస్తున్నాం. దీని ద్వారా కంపెనీలకు అత్యుత్తమ ఏఐ టెక్నాలజీలను అందిస్తాం. ఇందుకు అవసరమైన నైపుణ్య శిక్షణ, సామర్థ్యాల పెంపు కార్యక్రమం చేపడతాం. దానివల్ల ఈ దేశ యువత ఏఐలో ప్రావీణ్యం సాధించి ప్రపంచస్థాయి నిపుణులుగా ఎదగడానికి, భారత్ ఈ రంగంలో తనదైన ప్రతిభాసామర్థ్యాలతో ముందడుగు వేయడానికి వీలవుతుంది. ఈ హబ్ ద్వారా కేవలం భారత్ అవసరాలే కాకుండా ఆసియా, ప్రపంచంలోని ఇతర ప్రాంతాల అవసరాలూ తీరుస్తాం. ఈ రోజు గూగుల్ ప్రస్థానంలో ఓ గొప్ప మైలురాయి. ఇది వికసిత్‌భారత్ 2047 విజన్ దిశగా మా వంతు ఉడత సాయం' అని కురియన్ వెల్లడించారు. అనంతరం చర్చావేదిక నిర్వహించారు. చర్చావేదికలో గూగుల్ గ్లోబల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వైస్‌ప్రెసిడెంట్ బికాస్ కోలీ ప్రశ్నలు అడిగారు.

**మన ఏఐ మిషన్‌కు ఇది వెన్నుదన్ను**

భారత్‌ను ఏఐ, ఇన్నోవేషన్‌లో గ్లోబల్ లీడర్‌గా నిలబెట్టడానికి, మరీ ముఖ్యంగా వికసిత్ భారత్-2047 లక్ష్య సాధనకు ఈ ఏఐ హబ్ ఎలా ఉపయోగపడుతుందని భావిస్తున్నారు?

కేంద్ర ఐటీ మంత్రి అశ్వినీ వైష్ణవ్: 15 బిలియన్ డాలర్ల పెట్టుబడిని ప్రకటించినందుకు గూగుల్‌కు ధన్యవాదాలు. భారత్ ఏఐ మిషన్ లక్ష్యాల సాధనకు ఈ డిజిటల్ మౌలిక వసతులు చాలా ఉపయోగపడతాయి. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు మేం ఏం చేసినా సంతృప్తి చెందరు. దాన్ని మించి ఒక కొత్త ప్రమాణాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఏఐతో తమ ఉద్యోగాలకు ముప్పు వస్తుందని చాలా మంది ఐటీ నిపుణులు ఆందోళన చెందుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మన ఐటీ ఉద్యోగుల నైపుణ్యాలను భారీ స్థాయిలో రీస్కిల్, అప్‌స్కిల్ చేయాలి. ఈ విషయంలో మన ఐటీ పరిశ్రమకు సాయం చేయడమే గూగుల్ ఎజెండాలో ప్రధాన అంశం కావాలి.

**సబ్‌సీ కేబుల్స్ ఏర్పాటుకు అండమాన్ నికోబార్ మేలు**

అండర్ సబ్‌సీ కేబుల్స్ ఏర్పాటుకు అండమాన్ నికోబార్ దీవులు చాలా వ్యూహాత్మక స్థావరంగా ఉంటాయి. అండమాన్‌ను ఇంటర్‌నెట్ డేటా ట్రాన్స్‌ఫర్ హబ్‌గా మార్చడానికి కేంద్రం పూర్తి స్థాయి మద్దతిస్తుంది. ఇంటర్నెట్ సంస్థలు ఆగ్నేయాసియా, ఆస్ట్రేలియా చేరుకోవడానికి ఇది ఉపయోగపడుతుంది. విశాఖ నుంచి మయన్మార్‌లోని సిట్వేకి లింక్ ఏర్పాటు చేస్తే ఈశాన్య రాష్ట్రాలకు కేబుల్ తీసుకెళ్లడానికి సులువవుతుంది. ప్రస్తుతం ఈశాన్య రాష్ట్రాలకు రైల్వే నెట్‌వర్క్ ద్వారా కనెక్టివిటీ ఏర్పాటు చేశాం. అలాకాకుండా మయన్మార్ ద్వారా మిజోరం వెళ్తే ఈశాన్య రాష్ట్రాలంతటికీ కనెక్టివిటీ పెరుగుతుంది. డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో ఏఐ పూర్తిగా కొత్త కేటగిరీ. ఇక్కడి యువతను దీనిలో సేవలందించేలా తీర్చిదిద్దాలని కోరుతున్నా.

**పరిపాలనలో డైనమిజం ఫలితమిది**

భారత్‌లో ఏఐ హబ్ ఏర్పాటు చేయాలన్న నిర్ణయం ప్రపంచంలో భారత్ ఏఐకి నాయకత్వం వహించాలన్న ఉద్దేశాన్ని చెబుతోంది. అయితే రాబోయే ఏఐ విప్లవంలో భారత్‌ను నిరంతరంగా ముందుకు తీసుకెళ్లడానికి ఏం చర్యలు తీసుకుంటున్నారు?

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్: విశాఖపట్నంలో ఏఐ హబ్ ఏర్పాటు పెద్ద ముందడుగు. పురోగమన విధాన నిర్ణయాలు, పరిపాలన నిర్ణయాలు తీసుకోవడంలో డైనమిజం ఉంటే ఎలాంటి ఫలితాలొస్తాయో చెప్పడానికి విశాఖపట్నంలో ఏఐ హబ్, కేబుల్ ల్యాండింగ్ కేంద్రాల ఏర్పాటే ఉదాహరణ. కాగితాల్లో చాలా అంశాలు ఉంటాయి. వాటిని దూరదృష్టితో ఆచరణలో పెట్టడం ముఖ్యం.

# విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

బుధవారం, 15 అక్టోబర్ 2025


www.viswamvoice.com

## నారా వారి సారా సీరియల్లు చూసి
# జనం నవ్వుతున్నారు

- ◆ కల్తీ మద్యం సినిమాలో బీసీ నేత జోగు రమేష్ ని ఇరికించడం నారావారి కుట్ర
- ◆ కల్తీ మద్యం కేసులో టిడిపి నాయకులు అడ్డంగా దొరికిపోయారు.
- ◆ డైవర్షన్ రాజకీయాలు మాని ప్రజాపాలనపై నారా వారు దృష్టి పెట్టాలి..
- ◆ టిడిపి అనుచరులు సిండికేటుగా మారి ఎమ్మార్పీ కంటే అదనంగా నిలువు దోపిడీ...
- ◆ మీడియా సమావేశంలో మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ విమర్శలు..



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రంలో గత 15 నెలలుగా కూటమి ప్రభుత్వంపై అన్ని వర్గాల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతున్న క్రమంలో ప్రజల దృష్టిని మరల్చడానికి కొత్తగా కల్తీ మద్యం కథతో నారా వారు సారా సీరియల్లు తీస్తున్నారని, రోజుకో కొత్త మలుపు తిరుగుతున్న నారావారి సినిమా చూసి రాష్ట్ర ప్రజలు నవ్వుకుంటు న్నారని మాజీ మంత్రి పాపాల కృష్ణ ఎద్దేవా చేశారు. స్థానిక రాజమహేంద్రవరం రూరల్ అసెంబ్లీ నియోజకవర్గం బొమ్మూరు క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, నారా వారు చెబుతున్న దానికి, చేస్తున్న దానికి పొంతన ఉండదని నాణ్యమైన మద్యం ఇస్తానని చెప్పి కల్తీ మద్యం సరఫరా చేస్తు ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారని మండి పడ్డారు. కల్తీ మద్యం కేసులో తెలుగుదేశం నాయకులు అడ్డంగా దొరికిపోవడంతో వైసీపీ కోవర్టులుగా చిత్రీకరించడం దారుణమన్నారు. ఈ కేసులో జైల్లో ఉన్న ప్రధాన నిందితుడుతో వైసిపి బీసీ నేత జోగి రమేష్ ఇరికిస్తూ వీడియో విడుదల చేయడం చంద్రబాబు కుట్రకు తార్కాణమన్నారు. జోగి రమేష్ చేస్తున్న చాలెంజ్‌కి ప్రభుత్వం అంగీకరించాలన్నారు. చంద్రబాబు చెబితే సిట్, స్టాండింగ్ అయ్యే సిట్ వల్ల నిజాలు నిగ్గు తేలవని సిబిఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. మద్యం కేసులో ఉండి బెయిల్ పై విడుదలైన ఎం.పీ మిధున్ రెడ్డి రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో గుట్టుగా సాగుతున్న నకిలీ మద్యంపై కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశారని, దాంతో చంద్రబాబులో భయం పట్టుకుందన్నారు. గత ఎన్నికల్లో ప్రధాన నిందితుడికి తంబళ్లపల్లె అసెంబ్లీ టికెట్ జోగు రమేష్ చెప్తే ఇచ్చారా అని ప్రశ్నించారు. మద్యం అమ్మకాల్లో తెలుగుదేశం పార్టీ అనుచరులు సిండికేట్‌గా మారి ఎమ్మార్పీ కంటే అదనంగా వసూళ్లు చేస్తూ దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పోయిందని, సామాన్య ప్రజలకు వైద్యం అందడం లేదని, విద్యుత్తు ఉద్యోగులు వైద్యులు సమ్మెలో ఉన్నారన్నారు. వైసీపీ వారిపై కక్ష సాధింపు చర్యలు, డైవర్షన్ రాజకీయాలు మానుకొని, ప్రజాపాలనపై దృష్టి పెట్టాలని చంద్రబాబుకు హితవు పలికారు. రచ్చబండ కార్యక్రమం ద్వారా ప్రజలను చైతన్యవంతులను చేస్తామని వేణుగోపాలకృష్ణ తెలిపారు.

## డాక్టర్ కొల్లూరు లక్ష్మణ్‌కు
# అంతర్జాతీయ పురస్కారం..

- విజయభారతి పల్స్ హాస్పిటల్‌లో ఘన సత్కారం - పలువురి వైద్య నిపుణుల అభినందనలు
- పురస్కారాలు అంకితభావాన్ని పెంపొందిస్తాయి : ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ గూడూరి శ్రీనివాస్



**దివాన్ చెరువు, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ కొల్లూరు లక్ష్మణ్‌కు అరుదైన గౌరవం దక్కింది. ఏషియా పిసిఆర్ 2025 అంతర్జాతీయ సదస్సు స్నాతకోత్సవంలో డాక్టర్ కొల్లూరు లక్ష్మణ్ ఇంటర్నేషనల్ కార్డియాలజీ విభాగంలో చేసిన విశిష్ట సేవలను గుర్తించి ఫెలోషిప్‌తో గౌరవించింది. ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ అశోక్ శేట్, మైకేల్ కాంగ్ ఇన్లీ చేతుల మీదుగా ఈ పురస్కారం అందుకున్నట్టు తెలియజేశారు. సింగపూర్‌లోని గ్రాండ్ హయత్ లో రెండు రోజుల జరిగిన అంతర్జాతీయ సదస్సులో డాక్టర్ కొల్లూరు లక్ష్మణ్ చేసినటువంటి సంక్లిష్టమైన కేసులు వివరించడం జరిగింది. అంతర్జాతీయ సదస్సులో మన దేశం నుంచి అతి కొద్దిమందికి లభించిన అవకాశంలో డాక్టర్ కొల్లూరికి ఈ పురస్కారం లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ప్రముఖ వైద్య నిపుణులు విజయ భారతి చెస్ట్ ఇన్స్టిట్యూట్ అధినేత డాక్టర్ గూడూరి శ్రీనివాస్ అభినందనలు తెలియజేశారు. అదే విధంగా ఈ సంవత్సరంలో విజయ భారతి చెస్ట్ ఇన్స్టిట్యూట్ పల్స్ హాస్పిటల్‌లో చేసిన కేసులు రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం పట్ల విజయ భారతి చెస్ట్ ఇన్స్టిట్యూట్ అధినేత ప్రముఖ పలమనాలజిస్ట్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. ఈ గుర్తింపు, పురస్కారాలు మరింత అంకిత భవన్తో సేవ చేయడానికి దోహద పడతాయని డాక్టర్ గూడూరి శ్రీనివాస్, పల్స్ హాస్పిటల్ ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ వంశీకృష్ణం రాజు పేర్కొన్నారు. ప్రముఖ కార్డియాలజీ వైద్య నిపుణులు డాక్టర్ లక్ష్మణ్ కొల్లూరిని పలువురు వైద్య నిపుణులు అభినందనలు తెలియజేశారు. డాక్టర్ లక్ష్మణ్ కొల్లూరికి రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి అంతర్జాతీయ పురస్కారాలు లభించడం తో విజయ భారతి చెస్ట్ ఇన్స్టిట్యూట్ అధినేత ప్రముఖ వైద్యనిపుణులు డాక్టర్ గూడూరి శ్రీనివాస్, డాక్టర్ సోమనాథ్, డాక్టర్ వంశీ కృష్ణరాజు, విజయ భారతి సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ అన్వేష్ క్యానామ్, డాక్టర్ హితేష్ చరన్, డాక్టర్ సాహితి, విజయభారతి చెస్ట్ ఇనిస్యూట్ సీఈవో గూడూరి రాధిక, డాక్టర్లు రమ్య, వినీత, శ్రావణి, స్పందన, హేమాంజలి, జనరల్ మేనేజర్ పెండ్యాల కోదండరామయ్య, మేనేజర్ అయ్యప్ప మణికంఠధర్, జూనియర్ డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, సిబ్బంది అభినందనలు తెలియజేశారు. ఈ మేరకు మంగళవారం దివాన్ చెరువులోని విజయభారతి చెస్ట్ ఇనిస్యూట్‌లో విజయభారతి టెస్ట్ ఇనిస్టిట్యూట్ అధినేత డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అభినందన సత్కార సభ ఏర్పాటుచేసి అభినందించారు.



# విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ స్టడీ మెటీరియల్ పంపిణీ



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సీతానగరం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ టెస్టుకు సిద్ధమవుతున్న విద్యార్థులకు యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉచితంగా స్టడీ మెటీరియల్ అందజేయడం జరిగింది. ఏపియుటిఎఫ్ మరియు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రస్తుత జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు మరియు కృష్ణ గుంటూరు జిల్లాల మాజీ శాసనమండలి సభ్యులు కెఎస్ లక్ష్మణరావు రూపొందించిన స్టడీ మెటీరియల్ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు ఉచితంగా అందజేసే కార్యక్రమం ప్రారంభించారు. దానిలో భాగంగా సీతానగరం మండలంలో కూడా ఎన్ ఎం ఎం ఎస్ పోటీ పరీక్షకు సిద్ధమవుతున్న విద్యార్థులందరికీ స్టడీ మెటీరియల్ ఏర్పాటు చేయడం జరిగింది. రఘుదేవపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన మెటీరియల్ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.శ్యామలాదేవి మండల యుటిఎఫ్ అధ్యక్షులు ఎస్ రాజు మరియు ప్రధాన కార్యదర్శి ఆర్.పాపారావు లు పుస్తక ఆవిష్కరణ చేసి విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ అందజేశారు. మండలంలోని పరీక్ష రాయబోతున్న 180 మంది విద్యార్థులకు ఈ స్టడీ మెటీరియల్ను సరఫరా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం.ఆంజనేయులు, ఇస్సా ఖాన్, జి. శేఖర్, బి.కామరాజు, కె.గంగాధర్, పి. సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# తీపర్రు గ్రామంలో శ్మశానవాటిక ఏర్పాటు చేయాలి

## జిల్లా కలెక్టర్‌కు బీఎస్పీ నాయకుల వినతి పత్రం..



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** పెరవలి మండలం తీపర్రు గ్రామంలో దళితులకు శ్మశాన వాటిక లేక తమ పూర్వీకుల కాలం నుంచి చాలా ఇబ్బందులు పడుతున్నామని ఎన్నిసార్లు అధికారులు, ప్రజా ప్రతినిధులకు మొం పెట్టుకున్నా ప్రయోజనం కనిపించడం లేదని బిఎస్పీ నాయకులు ఆవేదన వ్యక్తం చేసారు. ఈ మేరకు బహుజన సమాజ్ పార్టీ (బిఎస్పీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుమ్మాపు చిత్రసేను ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో వినతి పత్రం అందచేసారు. మా సమస్య తీవ్రతను తెలుసుకున్న అప్పటి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పెరవలి తహశిల్దార్ స్థానిక రైతుతో మాట్లాడి భూ సేకరణకు ఒప్పించి జిల్లా కలెక్టర్‌కు ప్రతిపాదనలు పంపించారన్నారు. ఆ తరువాత కలెక్టర్ సదరు భూమి విషయంపై కొవ్వూరు ఆర్డీఓని విచారణకు పంపగా ఆయన విచారణ చేసి నివేదిక ఇచ్చారని తెలిపారు. ప్రభుత్వం 2024 జూల్కై 27వ తేదీన ఫారం%-%సి నోటీసు జారీచేసినట్టు వివరించారు. ఆ తరువాత భూ సేకరణ ప్రక్రియ ముందుకు సాగడం లేదని, అధికారులు తక్షణం స్పందించి ప్రక్రియ పూర్తి చేసి రైతుకు నిధులు విడుదల చేసి భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు. బిఎస్పీ జిల్లా అధ్యక్షుడు పట్నాల విజయకుమార్, నిడదవోలు నియోజకవర్గ అధ్యక్షుడు బయ్యే మునీంద్ర, రాజానగరం నియోజకవర్గ అధ్యక్షుడు కొల్లాటి అబ్బులు, నాయకులు టి.సుందర్రావు, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## సత్యనారాయణస్వామి ఆలయ కమిటీని
# అభినందించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** భక్తుల మనోభావాలకు తగ్గట్టుగా పాలక మండలి వ్యవహరించాలని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సూచించారు. దేవాదాయ శాఖ ఆధీనంలోని స్థానిక ఆర్యాపురం సత్యనారాయణ స్వామి దేవస్థానానికి నూతనంగా నియమించబడిన పాలక మండలి సభ్యులు తిలక్ రోడ్డులోని నగర టీడీపీ కార్యాలయంలో రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్‌ను ఈ రోజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా నియచబడిన సభ్యులు మళ్ల వెంకటరాజు, నక్కెళ్ల హరి ప్రసాద్, కోల రామచంద్రరావు, పెండ్యాల ఉమామహేష్, శీలం సత్యనారాయణ, కొప్పల రామేశ్వరి, తంగెళ్ళ పద్మావతి, కల్లూరి సూర్యనాగ వెంకట అన్నపూర్ణ, అరవ సువర్చల, వంజరపు శంకర్, ఉప్పులూరి సూర్య కుమారిలను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆలయానికి వచ్చే భక్తులకు వారికి ఇబ్బంది లేకుండా కావాల్సిన సౌకర్యాలు కల్పించి, భక్తుల మనోభావాలకు తగ్గట్టుగా పాలక సాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ గుత్తేదారుల సమస్యలు పరిష్కరించాలి..

## - జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన కమిటీ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రభుత్వ గుత్తేదారులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై సబ్కా తూర్పుగోదావరి జిల్లా కమిటీ తరపున కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరిని కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ముఖ్యంగా రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ చాలాకాలంగా పెండింగ్ లో బిల్లులు చెల్లింపులు చేసేందుకు ట్రెడ్స్ విధానం అమలు పరచాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2025 మే 5వ తేదీన విడుదల చేసిన జీఓ. ఎమ్ ఎస్ నెంబర్ 71 ను పరిగణన లోనికి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే బిల్లులు చెల్లింపు విధానంలో ఫిఫో పద్ధతి పాటించాలని, ఇందుకు సదరు అధికారులకు తగిన ఆదేశాలు ఇవ్వాలని కలెక్టర్ ని కోరడం జరిగింది. ప్రభుత్వం ద్వారా బిల్లులు ఎప్పటికప్పుడు సక్రమంగా చెల్లించే విధంగా చర్యలు తీసుకుని ప్రభుత్వ గుత్తేదారులను ఆదుకోవాలని కోరారు. జిల్లా కమిటీ చెప్పిన సమస్యలను సావధానంగా విన్న కలెక్టర్ చాలా సానుకూలంగా స్పందించి వెంటనే తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తూర్పు గోదావరి అధ్యక్షులు మద్దాల ధర్మాజీ రావు, సబ్కా స్టేట్ జాయింట్ సెక్రెటరీ ముత్యాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# 69వ ఏపీ స్కూల్ గేమ్ బాక్సింగ్ పోటీలు ముగింపు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక ఎస్‌కేవిటి స్కూల్ మైదాన ప్రాంగణంలో 69వ ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్ ఫెడరేషన్ అంతర్ జిల్లాల బాక్సింగ్ అండర్ 14 బాయ్స్ ,అండర్ 17 గర్ల్స్ మరియు బాయ్స్, ఛాంపియన్షిప్ 2025 పోటీలు మంగళవారం మధ్యాహ్నం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. విజేతలకు కాకినాడ జోన్-2 ఆర్.ఐ.పి.ఈ బి.జాన్సన్ క్రీడాకారులకు మెడల్స్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో అండర్ 19 బాక్సింగ్ అండర్ 14 అబ్జర్వర్ సురేంద్ర బాబు (చిత్తూర్), 17 అబ్జర్వర్ (నెల్లూరు), తూర్పుగోదావరి జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రెసిడెంట్ ఎస్.నాగరాజు, చైర్మన్ సి.హెచ్ రాజశేఖర్, సెక్రెటరీ వీరబాబు, ప్రజల విజయ్ కుమార్, ఎస్ఆర్‌కెవి స్వామి, ఏ.మల్లికార్జున్, ఎం.డేవిడ్, ఎస్‌వివి సత్యనారాయణ, ఏడి ప్రసాద్, అచ్చయ్య, డి.విజయ విక్టర్, బి.వెంకటేశ్వరరావు, టీ.బాపిరాజు, డి.శీనుబాబు, బాలసుంకయ్య నూకరాజు, షఫీ, డాక్టర్ రాజేంద్ర, విజయ్ కుమార్, స్వామి, శ్యామలాదేవి, కుమారి, శారద, పరిమళా కుమారి, సుబ్బలక్ష్మి, సునీత, ధనలక్ష్మి, కల్పన అన్నపూర్ణ, కళావతి, లక్ష్మి, సుజాత, బసివిరెడ్డి, గౌస్, శ్రీకాంత్, పాల్గొన్నారు.

## సీనియర్ పాత్రికేయులు అడపా అప్పారావు
# మరణం జర్నలిజానికి తీరనిలోటు




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** జర్నలిజంలో నైతిక విలువలు పాటిస్తూ, ఎందర్నో జర్నలిస్టులుగా ప్రోత్సహించిన సీనియర్ పాత్రికేయులు స్వర్గీయ అడపా అప్పారావు మరణం జర్నలిజానికి తీరనిలోటని పలువురు సీనియర్ పాత్రికేయులు కొనియాడారు. స్వర్గీయ అడపా అప్పారావు సంతాప సభ ది రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం నిర్వహించారు. సభలో అప్పారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.రెండు నిముషాలు మౌనం పాటించి, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అప్పారావుతో తమకున్న అనుబంధాన్ని మిత్రులు గుర్తు చేసుకున్నారు. రాజకీయ కథనాలు అందించడంలో అప్పారావు శైలి అందరినీ ఆకట్టుకునేదని వక్తలు కొనియాడారు. నాటి జర్నలిజం విలువలు, నైతికత ఇప్పుడు ఎక్కడా కనిపించడంలేదనీ, సీనియర్ పాత్రికేయులు అనుభవాలను గ్రంథస్తం చేయడం ద్వారా భావితరాలకు కొన్ని జర్నలిజం మెలుకువలు తెలియజేసేందుకు అవకాశాలు ఉంటాయని పలువురు సూచించారు. ఈ సంతాప సభకు ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు ఎం.శ్రీరామమూర్తి, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కుడుపూడి పార్థసారధి నేతృత్వం వహించారు. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, సీనియర్ పాత్రికేయులు పి.నవీన్, జి.భూషణ్ బాబు, విఎస్ ఎస్.కృష్ణ కుమార్, శైలేంద్ర, సన్నిధానం శాస్త్రి, ఎం.శ్రీనివాసరెడ్డి, ఎన్ఎన్ఎన్ సత్యనారాయణ, దేవులపల్లి రామలింగం, పాత్రికేయులు ఎనుముల విశ్వనాథం, టీవీ9 సత్య, మహా టీవీ సతీష్, ఎసిటీ కృష్ణ తులసి రామకృష్ణ, కుదేల్లి రత్నకిషోర్,ఏబీసీ అత్తులూరి కిషోర్, మారంపూడి సోమరాజు, కెమెరామెన్ రసూల్, ఫోటోగ్రాఫర్లు బాబీ,సత్య నారాయణ తదితరులు పాల్గొనీ అప్పారావుకు ఘనంగా నివాళులర్పించారు.

బుధవారం 15 అక్టోబర్ 2025
www.viswamvoice.com
ఎడిటోరియల్
విశ్వం వాయిస్

# ఎడిటర్ వాయిస్

## భారత ఆర్థిక పునాది గ్రామీణ మహిళల కృషి

ప్రతి సంవత్సరం అక్టోబర్ 15వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ గ్రామీణ మహిళల దినోత్సవంగా జరుపుకుంటారు. ఈ దినోత్సవం ప్రధాన ఉద్దేశం ప్రపంచ ఆహార భద్రత, పేదరిక నిర్మూలన, పర్యావరణ పరిరక్షణ, గ్రామీణ ఆర్థికాభివృద్ధి వంటి రంగాలలో గ్రామీణ మహిళలు పోషిస్తున్న కీలకమైన పాత్రను గుర్తించి వారికి గౌరవం తెలపడం. గ్రామీణ మహిళలు ప్రపంచ సమాజం నిర్మాణానికి కనిపించని స్థంభాలు. వారి కష్టపడి చేసిన శ్రమ, సహన శక్తి, అంకితభావం వల్లే అనేక కుటుంబాలు, సమాజాలు, దేశాల ఆర్థిక వ్యవస్థలు బలపడుతున్నాయి. ఈ దినోత్సవ ఆలోచన 1995లో బీజింగ్‌లో జరిగిన ఐక్యరాజ్య సమితి నాల్గవ మహిళా సమ్మేళనంలో పుట్టింది. అక్కడ గ్రామీణ మహిళల శ్రమకు తగిన గుర్తింపు లభించడం లేదని, వారిపై సామాజిక-ఆర్థిక వివక్ష కొనసాగుతోందని గమనించిన పౌర సమాజ సంస్థలు "గ్రామీణ మహిళల కోసం ప్రత్యేక దినోత్సవం" ఏర్పాటు చేయాలని ప్రతిపాదించాయి. ఆ ఆలోచనను ఐక్యరాజ్య సమితి సమర్థించి, 2007 డిసెంబర్ 18న తీర్మానం 62/136 ద్వారా అక్టోబర్ 15ను అధికారికంగా "అంతర్జాతీయ గ్రామీణ మహిళల దినోత్సవం"గా ప్రకటించింది. 2008 నుండి ఈ దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం జరుపు కుంటున్నారు. ప్రపంచ జనాభాలో దాదాపు 22 శాతం గ్రామీణ మహిళలే. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో వ్యవసాయ రంగంలో పనిచేస్తున్న శ్రామిక శక్తిలో సుమారు 40 శాతం మహిళలే ఉన్నారు. యునైటెడ్ నేషన్స్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ అంచనాల ప్రకారం ప్రపంచ ఆహార ఉత్పత్తిలో మహిళల వాటా సుమారు 43 శాతం. వారు విత్తనం వేసే దశ నుంచి పంటను మార్కెట్‌కు చేరవేసే వరకు ప్రతి దశలోనూ కీలకమైన పాత్ర పోషిస్తున్నారు. భారతదేశ పరిస్థితిని పరిశీలిస్తే, గ్రామీణ మహిళల జీవన గాథ అనేది శ్రమ, సహనము, అంకిత భావము యొక్క ప్రతిరూపం. దేశ జనాభాలో సగానికి పైగా గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నవారు, వారిలో సుమారు 80 శాతం మహిళలు వ్యవసాయం, పశుపోషణ, గృహ పరిశ్రమలు, కూలి పనుల్లో నిమగ్నమై ఉన్నారు. భారత వ్యవసాయ రంగంలో మహిళల ప్రత్యక్ష శ్రామిక భాగస్వామ్యం 65 నుంచి 70 శాతం వరకు ఉంటుందని అంచనా. అయినప్పటికీ భూమి యాజమాన్యం విషయంలో మహిళల హక్కులు చాలా తక్కువ. దేశవ్యాప్తంగా రైతు కుటుంబాల్లో భూమి యాజమాన్యం ఉన్న మహిళల శాతం కేవలం 13 శాతం మాత్రమే. అంటే, భూమిపై శ్రమించే మహిళకు యాజమాన్య హక్కు లేకపోవడం, ఆమె సామాజిక-ఆర్థిక స్థితిని బలహీన పరుస్తోంది. 1990ల చివర్లో ప్రారంభమైన స్వయం సహాయక బృందాల ఉద్యమం గ్రామీణ మహిళల జీవితంలో విప్లవాత్మక మార్పులు తెచ్చింది. ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రారంభమైన ఐఔజ=ూ (ఐవజవశ్రీశీజూఎవత్ శీట ఔశీఎవఅ ఖఅస జష్ట్రఱశ్రీసతీవఅ ఱఅ =బత్ఝుశ్రీ ాతీఝుం) పథకం ఆధారంగా ఏర్పడిన ఈ బృందాలు దేశ వ్యాప్తంగా మహిళల సాధికారతకు దారి తీశాయి. ప్రస్తుతం నేషనల్ రూరల్ లైవ్లీహుడ్ మిషన్ గణాంకాల ప్రకారం దేశ వ్యాప్తంగా 80 లక్షలకు పైగా స్వయం సహాయక బృందాలు పనిచేస్తున్నాయి. వీటిలో 1.2 కోట్లకు పైగా మహిళలు సభ్యులుగా ఉన్నారు. ఈ బృందాల ద్వారా 14 కోట్లకు పైగా మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేస్తున్నారు. ప్రతి బృందం సగటున రూ.1.5 లక్షల వరకు లావాదేవీలు నిర్వహిస్తోంది. ఈ బృందాల ద్వారా మహిళల్లో పొదుపు, ఆర్థిక అవగాహన, చిన్న వ్యాపార నిర్వహణా నైపుణ్యాలు, సమూహ శక్తి పెంపొందాయి. ఈ స్వయం సహాయక బృందాలు గ్రామీణ మహిళల జీవితానికి కొత్త దిశను చూపిన సామాజిక ఆర్థిక విప్లవం అని చెప్పవచ్చు.అయినప్పటికీ గ్రామీణ మహిళల ఎదుగుదల ఇంకా అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. భూమి యాజమాన్యం లోపం, తక్కువ వేతనాలు, విద్యా-ఆరోగ్య సదుపాయాల కొరత, సాంకేతిక పరిజ్ఞానానికి దూరంగా ఉండడం, సామాజిక బంధనాలు, కుటుంబ ఆర్థిక నియంత్రణ వ్యవస్థల్లో ప్రాతినిధ్యం లేకపోవడం వంటి అంశాలు వారి పురోగతికి అడ్డంకిగా నిలుస్తున్నాయి. కుటుంబంలోనూ సమాజంలోనూ నిర్ణయాధికార వ్యవస్థల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగడం అత్యవసరమైంది. వాతావరణ మార్పులు కూడా గ్రామీణ మహిళల జీవితాన్ని ప్రభావితం చేస్తున్నాయి. వర్షాభావం, భూసార క్షీణత, నీటి కొరత, వనరుల తగ్గుదల వంటి పరిస్థితుల్లో కూడా వారు కుటుంబ స్థిరత్వాన్ని కాపాడుతూ వ్యవసాయం, పశుపోషణ, నీటి సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారు. వారు సహజ వనరుల సంరక్షకులు, పర్యావరణ రక్షకులు, జీవన ధార యొక్క కాపాడు వారిగా నిలుస్తున్నారు. ప్రతి సంవత్సరం యునైటెడ్ నేషన్స్, ఖీూూ, ×ఖీూణ, ఖచీ ఔశీఎవఅ వంటి అంతర్జాతీయ సంస్థలు ఈ దినోత్సవాన్ని ఒక నిర్దిష్ట అంశంతో నిర్వహిస్తాయి. 2025 సంవత్సరానికి ఐక్యరాజ్యసమితి ప్రతిపాదించిన థీమ్..."సుస్థిర భవిష్యత్తు కోసం గ్రామీణ మహిళల శక్తి". ఈ అంశం ద్వారా మహిళల పర్యావరణ అవగాహన, సుస్థిర వ్యవసాయ విధానాలు, నీటి వనరుల సంరక్షణ, వాతావరణ మార్పులకు ప్రతిఘటన వంటి అంశాలకు



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్




# చిన్న చిన్న కాగితం ముక్కలు ఇచ్చి కోటి యాభై లక్షలు కొటేసారు

- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన కురాడ గ్రామం డ్వాక్రా మోసం
- అంత మొత్తంలో డ్వాక్రా డబ్బులు పెండింగ్ ఉన్న విషయం మెయిన్ బ్రాంచ్ వాళ్ళుకు తెలియదా
- తెలిస్తే అంత మొత్తంలో పెండింగ్ ఉన్న వరుకు ఎందుకు స్పందించలేదు
- వేళంగి స్టేట్ బ్యాంకు సిబ్బంది అండదండలుతో ఈ భారీ మోసం జరిగిందా
- అవుననే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి
- కురాడ గ్రామంలో యానిమేటర్ గా ఉన్న చిన్నం మంగ
- ఆమె కూతురే చిన్నం ప్రేమ భారతి ప్రధాన సూత్ర దారి
- స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా వేళంగి బ్రాంచ్ నుండి కురాడలో బిసి (మినీ బ్యాంకు)పాయింట్ తీసుకున్న ప్రేమ భారతి
- ఒక పక్క తల్లి మంగ యానిమేటర్,ఇంకో పక్క కూతురు ప్రేమ భారతి మినీ బ్రాంచ్ ప్రొప్రైటర్
- అయితే పక్కా ప్రణాళికతో కురాడ గ్రామానికి చెందిన సుమారు 100కు పైగా డ్వాక్రా గ్రూపులు డబ్బులు కోటేయాలని ప్లాన్
- తల్లి కూతుర్లు మాయ మాటలుతో గ్రామ డ్వాక్రా మహిళలు ఆకట్టుకున్నారు
- మోస పోయాము అని తెలుసుకునేటప్పుడుకి మొత్తం అంతా పోయింది
- కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగించే కుటుంబాలు రోడ్డు మీద పడేలా చేసిన తల్లి కూతుర్లు







విశ్వం వాయిస్ న్యూస్ కాకినాడ జిల్లా..కరప మండలం.. చిన్న చిన్న చీటి ముక్కలు ఇచ్చి డ్వాక్రా డబ్బులు కోటి యాభై లక్షలు కోటేసిన విషయం ఆలస్యంగా కాకినాడ జిల్లా కరప మండలం కురాడ గ్రామంలో వెలుగులోకి వచ్చింది.మోస పోయాము అని తెలుసుకునే సరికి మొత్తం జోబు కాలి అయిపోయిందని కురాడ గ్రామానికి చెందిన సుమారు 100కు పైగా డ్వాక్రా గ్రూప్ సంఘం సభ్యులు లభో దిభో మంటున్నారు.విశ్వం వాయిస్ న్యూస్ దినపత్రిక రీపోటర్ పెయ్యల శ్రీనివాస్ అందించిన వివరాలు మేరకు కరప మండలం వేళంగి పంచాయతీ కురాడ గ్రామానికి చెందిన చిన్నం మంగ అనే మహిళ డ్వాక్రా యానిమేటర్ గా పని చేస్తుంది.అయితే ఈ కురాడ గ్రామానికి డ్వాక్రా సంబందించిన బ్యాంకు వెళ్ళంగి గ్రామంలో స్టేట్ బ్యాంకు ఉంది.కొన్నేలుగా డ్వాక్రా యానిమేటర్ గా పనిచేస్తున్న మంగ పలుకబడితో మెయిన్ బ్రాంచ్ అధికారులుతో మంతనలు జరిపి తన కూతురు అయిన చిన్నం ప్రేమభారతి కి స్టేట్ బ్యాంకు సంబందించిన మినీ బ్యాంకు బీసీ పాయింట్ వచ్చేలా చేసుకొంది.అయితే అస్సలు కద ఇక్కడనుండే మొదలయింది. తల్లి కూతుర్లు యొక్క తెలివితేటలుతో చక్కటి ప్రణాళికతో ఒక పథకం ద్వారా కురాడ గ్రామంలో ఉన్న సుమారు 100కు పైగా డ్వాక్రా డబ్బులు కోటేయలని సిద్దమయ్యారు.అయితే ఇంకెందుకు ఆలస్యం అని ఒక సంవత్సరం నర కాలం నుండి డబ్బులు డ్వాక్రా సంఘాలు దగ్గర డబ్బులు కోటేయడం ప్రారంభించారు.అంత మొత్తంలో ఎలా సాధ్యం అనుకుంటున్నారా?. అయితే మీరు పప్పులో కాలు వేసినట్టే.ఎదుకంటే తల్లికూతుర్లు మహా ముదుర్లు కనుక.ఎందుకంటే డ్వాక్రా డబ్బులు కట్టడానికి వెళ్ళంగిలో ఉన్న మెయిన్ బ్రాంచ్ కి వెళ్ళి కడుతుంటే అక్కడ వున్న సిబ్బంది ఇక్కడ కటించుకోము, మీకు మి ఊరులో మినీ బ్యాంకు బ్రాంచ్ ఇచ్చాము కదా అక్కడే కట్టుకోవాలని ఉన్న పల్లంగా పంపించేయడం జరిగిందని బాధితులు అంటున్నారు. తల్లి మంగ,కూతురు ప్రేమభారతికి వెళ్ళంగి స్టేట్ బ్యాంకు మెయిన్ బ్రాంచ్ సిబ్బందికి ఈ భారీ మొత్తం కుంభ కోణంలో సంబంధం ఉన్నట్లు అనుమానాలు కూడా వ్యక్తం అవుతున్నాయి.సరే ఇది ఇలా ఉండగా కురాడ గ్రామంలో ఏదైతే మినీ స్టేట్ బ్యాంకు నడుపుతున్న చిన్నం ప్రేమభారతి తన తెలివితేటలుతో డ్వాక్రా డబ్బులు కట్టడానికి వచ్చిన వారి దగ్గర నుండి డబ్బులు ఇచ్చుకొని, వాళ్ళుకు ఆన్లైన్ రసీదు ఇవ్వకుండా ఏదో చిన్న చిన్న చీటిలపై చేతితో రాసి తన తెలివితేటలు ఉపయోగించి ప్రింట్ రాదు, కరెంట్ లేదు నేను వున్నాను కదా,నా మీద నమ్మకం లేదా అని నమ్మించే క్రమంలో తల్లి యానిమేటర్ అయిన చిన్నం మంగ కూడా యానిమేటర్ గా నేను వున్నాను కదా అంతా నేను చూసుకుంటానని చెప్పి పంపించేదని బాధితులు సమాచారం ఇస్తున్నారు. ఇక సంవత్సరం నర నుండి మనం డబ్బులు కాటేసాము కదా,మొత్తం అప్పు అంతా తిరిపోయిందని అనుకోని కొత్త డ్వాక్రా లోన్ లు కోసం మెయిన్ బ్రాంచ్ అయిన వెళ్ళంగి స్టేట్ బ్యాంకుకి వెళ్లగా అక్కడ సిబ్బంది మీరు ఎవరు ఎంతవరకు డబ్బులు కట్టలేదని, ఇప్పుడు ఎలా కొత్తగా లోన్ లు ఇస్తామని అంటే మేము అందరం సంవత్సరం నర నుండి ఎక్కడ కూడా పెండింగ్ లేకుండా మీరు చెప్పిన మా కురాడ గ్రామంలో ఉన్న మినీ స్టేట్ బ్యాంకులో కాటేసామని అంటుంటే అలా ఏమీ కట్టలేదు మీరు కట్టిన బ్యాంకు స్టేట్మెంట్ ఇదిగో అని చేతులో పెటేసరికి కురాడ గ్రామంలో ఉన్న 100పైగా ఉన్న డ్వాక్రా గ్రూప్ మహిళలులో ఆందోళన చెందారు. అయితే ఈ విషయం అవునా కదా అని తెలుసుకోవడనికి యానిమేటర్ చిన్నం మంగ దగ్గరికి మరియు ఆమె కూతురు నడుపుతున్న మినీ స్టేట్ బ్యాంకు దగ్గరికి వెళ్ళి అడగగా వారు ఎలాంటి సమాధానం చెప్పలేకపోవడంతో మోస పోయమని గ్రహించి ఎమ్ చెయ్యాలో తెలియని స్థితిలో డ్వాక్రా మహిళలు వున్నారు. దీనిపై పోలీస్ కంప్లైంట్ ఇవ్వాలని భావించి వెంటనే వందలాది మందితో కరప మండలంలో ఉన్న పోలీస్ స్టేషన్ కు వెళ్ళి తమకు జరిగిన మోసం వివరించడానికి వెళ్లడం జరిగింది. అయితే స్థానిక ఎస్ఐ అందుబాటులో లేకపోవడంతో కంప్లైంట్ ఇచ్చి,అక్కడే ఉన్న ఎమ్ డి ఓ కార్యాలయంలో కూడా సమాచారం ఇవ్వడంకి వెళ్ళారు. అయితే సుమారు 100 గ్రూప్ లకు సంబందించిన కోటి యాభై లక్షలు కోటేసి చాలా ధీమాగా ఉంటున్న తల్లి కూతుర్లును వదలకుండా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, అలానే మా డబ్బులు మాకు ఇప్పించాలని కోరుతున్నారు. కూలి పనులు చేసుకుంటూ కుటుంబాలను నెత్తుకొస్తునమని అలాంటింది మా డబ్బులు లక్షలులో కోటేస్తే మేము ఎలా తీర్చాలని బాధితుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇది చిన్న విషయం కాదని దిని వెనకాల ఎవరు ఉన్నరో బయటకు తీయాలని కొరరు.అలానే స్టేట్ బ్యాంకు వారు ఎంత వత్తిడి మా మీద తెచ్చినా మేము తిరిగి డబ్బులు కట్టేదే లేదని తెగేసి కురాడ గ్రామ డ్వాక్రా మహిళలు అంటున్నారు. ఒక గ్రామం నుండి ఇంత పెద్ద మొత్తం డ్వాక్రా డబ్బులు పెండింగ్ ఉన్న విషయం మెయిన్ బ్రాంచ్ వారికి తెలిసినా,ఏమీ తెలియనట్లు వున్నారు అంటే ఈ తల్లికూతుర్లు చేసిన మోసంలో బ్యాంకు సిబ్బందికి కూడా భాగం ఉందనే అనుమానాలు చాలా బలగంగా వున్నాయి అనే విషయంలో సందేహం లేకుండా ఉంది. అయితే రానున్న రెండు రోజులలో బ్యాంకుని భారీ సంఖ్యలో కురాడ గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో ముట్టడించడం జరుగుతుందని హెచ్చరించారు.



### చేనేత సహకార సంఘాలను

# అధికారులు అన్ని రకాలుగా ప్రోత్సహించాలి : కలెక్టర్



**అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** కోనసీమ జిల్లాలోని చేనేత సహకార సంఘాల అభివృద్ధికి పూర్వ వైభవం సంతరింప చేయడం జవసత్వాలు తీసుకు రావడం అరటి పీచు ఫైబర్ ద్వారా వినూత్న ఆలోచ నలతో వస్త్రాలు తయారీ పై వివిధ చేనేత సహకార సంఘాలను అన్ని రకాలుగా ప్రోత్సహించాలని జిల్లా మహేష్ కుమార్ చేనేత జోలి శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లో చేనేత జోలి శాఖ 23 చేనేత సహకార సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ప్రస్తుతం సంఘాల పనితీరు ప్రభుత్వం నుండి వివిధ రకాల బకాయిలు ప్రోత్సాహకాలు చెల్లింపు వంటి పెండింగ్ అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయం తరువాత అత్యధిక జనాభాకు ఉపాధి కల్పిస్తున్నది చేనేత రంగమన్నారు. పోగు పోగు వడికి పొట్టపోసుకునే చేనేతలకు ఉపాధి భారం కాకుండా ప్రోత్సాహాన్ని అం దించడానికి సన్నాహాలు చేసిందన్నారు. కార్మికులకు సంక్షేమ ఫలాలు అందిం చేందుకు పాటుపడుతోందన్నారు. ఆర్థిక సహాయం, విద్యుత్ రాయితీలు, పవర్ పద్ధతులు, మార్కెటింగ్ మద్దతు, కేంద్ర పథకాల ద్వారా సమగ్ర అభివృద్ధి చర్యలు ద్వారా ఆ రంగాన్ని ప్రోత్సహించాలన్నారు. కొత్త పేట నియోజకవర్గంలో అరటి సాగు ప్రాచుర్యంలో ఉండి అరటి గెల నరికిన పిదప కాండం నిరుప యోగంగా ఉంటుందని దాని ద్వారా ఫైబరు పీచు తయారు చేస్తూ ఆకర్ష ణీయమైన వస్త్రాలను తయారు చేసేందుకు సంఘాలు ముందుకు రావాలని అందుకు అను గుణంగా చేనేత జోలి శాఖ అన్ని విధాల ప్రోత్సాహం అందించాలన్నారు ఇప్పటికే విష్ణు అనే పారిశ్రామికవేత్త అరటి ఫైబర్ పీచు తయారు చేసి నూతన వస్త్రాలు అరటి పీసుతో గాని చేనేత నూలుతో మిక్స్ చేసి వస్త్రాలతో కలిపి ఆకర్షణీయంగా రూపొందించేందుకు ప్రయత్నించారని, ఆ దిశగా చేనేత సహకార సంఘాలను వారి సహకారంతో అరటి ఫైబర్ పీచు సరఫరా చేస్తూ నూతన వస్త్రాల చేనేతను రాయితీలతో ప్రోత్సహించాలన్నారు చేనే త సహకార సంఘాలకు పెండింగ్ బకాయిల చెల్లింపు నిమిత్తం డి వో లెటర్ రూపొందించాలని ఆదేశించారు, 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్తు అందిస్తున్నట్లు తెలిపారురూ 4 వేలు నెలవారీ పింఛన్ 50 ఏళ్లు పైబడిన వారికి అందిస్తు న్నట్లు తెలిపారు. మార్కెటింగ్ ఆధునికీకరణ చర్యలు చర్యలు తీసుకోవాలన్నారు ఆధునిక మార్కెట్ అవసరా లను తీర్చాలన్నారు చేనేత రంగాన్ని తిరిగి బలోపేతం చేయాలనే లక్ష్యంతో అన్ని ప్రధాన సహకార సంఘాలకు ఆర్థిక, మౌలిక, మార్కె టింగ్ మద్దతు అందించాలన్నారు. ఈ చర్యలతో చేనేత కార్మికులకు స్థిరమైన ఉపాధి, ఆర్థిక భద్రత, ఆధు నిక మార్కెట్ చేరికలు సాధ్యపడతాయన్నారు. ఎన్నో కుటుంబాలు చేనేత వృత్తిపై ఆధారపడి ఉన్నాయనీ. సహకార సంఘాలు డీసీసీబీ నుంచి తీసుకున్న రుణాల బకాయిలు చెల్లించలేక అప్పులతో సతమతమ వుతున్నాయని సంఘాలు పునర్జీవనానికి ప్రభుత్వం దశలవారీగా చర్యలు చేపట్టిందన్నారు అంగర మండపేట ఏడిద నేలటూరు సంఘాలు న్యాచురల్ డయింగ్ విధానాలపై దృష్టి పెట్టాలని అందుకు అవసరమైన సహకారాన్ని జిల్లా యం త్రాంగం విష్ణు పారిశ్రామిక వేత్త సహకారంతో వినూత్న రీతిలో అరటి ఫైబర్ వస్త్ర తయారీకి పాటుపడాలన్నా రు. అరటి పీచు ఫైబర్ ద్వారా ఎన్ని సహకార సంఘాలు వస్త్ర తయారీకి ముందుకు వస్తాయో నివేది కలు రూపొందించాలన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా చేనేత జోలి శాఖ సహాయ సంచాలకులు కె పెద్దిరెడ్డి చేనేత సహకార సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ కనుసైగల్లోనే నారా వారి

# కల్తీ మద్యం తయారీ : ఎమ్మెల్సీ తోట

**కల్తీ మద్యం తయారీని చిన్న తరహా పరిశ్రమల జాబితాలో చేర్చారా... - సిబిఐ విచారణకు ఆదేశాలు ఇవ్వాలి...**
**ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు నేతృత్వంలో నిరసన... - తహసిల్దార్‌కు వినతిపత్రం...**

**మండపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** కల్తీ మద్యంతో అమాయక ప్రజల ప్రాణాలు తీస్తున్న ఈ కూటమి ప్రభుత్వానికి ప్రజలే తగిన రీతిలో బుద్ధి చెబుతారని రాష్ట్ర సబార్డినేట్ కమిటీ చైర్మెన్, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అన్నారు. ప్రభుత్వ అండతోనే కల్తీ మద్యం తయారీ అవుతుందని విమర్శించారు. చిన్న తరహా పరిశ్రమల మాదిరి చంద్రబాబు అభివృద్ధి చేస్తున్నారని ధ్వజమెత్తారు. చిత్తశుద్ధి ఉంటే సి బి ఐ విచారణకు లేఖ రాయాలనీ డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు నేతృత్వంలో మండపేట లో కల్తీ మద్యంకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. మండపేట తహసిల్దార్ తేజేశ్వరరావు కు వినతిపత్రం అందజేశారు. తొలుత మండపేట విజయలక్ష్మి నగర్ లోని వైసీపీ కార్యాలయం నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలతో కలిసి కలువపువ్వు సెంటర్ మీదుగా తహసిల్దార్ కార్యాలయం కు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కల్తీ మద్యం తయారీ లో అధికార పార్టీ నేతలు భాగస్వామ్యులు గా ఉన్నారని పేర్కొన్నారు. కల్తీ మద్యం తాగి చాలా మంది మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు ఈ కేసులో నిందితుడు జనార్ధన్ చేత మాజీ మంత్రి జోగి రమేష్ పేరు చెప్పిస్తున్నారని ఇంకా ఎంతమంది పేర్లు చెప్పిస్తారో చూడాలని ఇదంతా కల్తీ మద్యం వ్యవహారాన్ని ప్రజల దృష్టి మళ్లించేందుకే ప్రయత్నమన్నారు. ఎంపీ మిథున్ రెడ్డి కేంద్ర హోం మంత్రి అమిత్ షా ను కలిసి ఈ అంశం పై సి బి ఐ విచారణ చేపట్టాలని కోరారని వెల్లడించారు. చంద్రబాబు ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సి బి ఐ కి అప్పగించాలని కేంద్రానికి లేఖ రాయాలని సవాల్ చేశారు. అపుడు నిజమైన దొంగలు బయట పడతారని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలో అక్కడి ఎమ్మెల్యేలకు పావలా వాటా మద్యం షాపుల్లో ఉన్నాయని ఆరోపించారు. వారి నేతృత్వం లోనే వాడ వాడ లా బెల్టు షాపులు నడుస్తున్నాయని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ నిష్పక్షపాతంగా వ్యవహరిస్తుందనడం హాస్యాస్పదమన్నారు. సి బి ఐ విచారణ చేసి బాధ్యులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ నకిలీ మద్యం బయటపడిందని ఆరోపించారు. నకిలీ మద్యం నియంత్రణకి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. నకిలీ లేబుళ్లు, రంగులు, రసాయనాలతో తయారు చేస్తున్న ఈ కల్తీ మద్యం కారణంగా సామాన్య ప్రజల ఆరోగ్యం తీవ్ర ప్రమాదంలో పడుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమ పార్టీ నేతలు ఆదాయాన్ని మాత్రమే లక్ష్యంగా పెట్టుకుందన్నారు. మద్యం నాణ్యతను పర్యవేక్షించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఇంత పెద్ద ఎత్తున కల్తీ మద్యం తయారీ




యూనిట్లు నడుస్తున్నా, ఎక్సైజ్, పోలీసు ఇంటెలిజెన్స్ వ్యవస్థలు ఏం చేస్తున్నాయని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వంలోని పెద్దల అండదండలు లేకుండా ఈ మాఫియా ఇంతకాలం చెలరేగిపోవడం అసాధ్యమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కల్తీ మద్యం విక్రయాలు జరగకుండా ఎక్సైజ్ శాఖ తనిఖీలను ముమ్మరం చేయాలని డిమాండ్ చేశారు. పట్టుబడిన కల్తీ మద్యం తయారీదారుల వివరాలను ప్రజలకు పారదర్శకంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు. ప్రజారోగ్య పరిరక్షణ కోసం కల్తీ మాఫియాను అరికట్టడం కోసం వైసిపి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండపేట పురపాలక సంఘం చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గా రాణి, వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు దూలం వెంకన్నబాబు, కో ఆప్షన్ సభ్యులు రెడ్డి రాధాకృష్ణ, వైసిపి నాయకులు వేగుళ్ల పట్టాభి రామయ్య చౌదరి, టౌన్ ,మండలాల వైసిపి కన్వీనర్లు పిల్లి శ్రీనివాస్, అడబాల బాబ్జీ, గూటం సత్యనారాయణ, వెలగల సత్యనారాయణరెడ్డి, కౌన్సిలర్లు నీలం దుర్గ, జొన్నపల్లి విజయలక్ష్మి సత్తిబాబు, ఎంపిపి నౌడు వెంకటరమణ, వైస్ ఎంపిపి పసుమర్తి నాగేశ్వరరావు, పార్టీ నాయకులు కురుపూడి రాంబాబు, సాధనాల శివ భగవాన్, జిన్నూరి సాయిబాబా, శెట్టి నాగేశ్వరరావు, షేక్ అలీఖాన్ బాబా,ఎండీ సర్కార్, మేకా శ్రీనివాస్, పెంకే వెంకట్రావు, గంగాధరం, యరమాటి వెంకన్నబాబు, మేడిశెట్టి సత్యవేణి, పేరూరి మాధవి, తిగిరెడ్డి మహేష్, పలివెల మధు,వైసిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అభాగ్యులను ఆదుకుంటున్న రమణారావుకు కృతజ్ఞతలు

### దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు నాగవరపు పరశురాముడు



**అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పట్టణం పరిసర గ్రామాలలో ఎవరికి ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ గుడ్ సీడ్ ఫౌండేషన్ ద్వారా భరోసా ఇస్తూ ఆపదలో ఉన్నవారికి వెంటనే సహాయ సహకారాలు అందిస్తున్న వైయస్సార్సీపి నాయకుడు, గుడ్ సీడ్ ఫౌం న్యూస్డేషన్ ఫౌండర్ కుంచె రమణ రావు సేవలకు కోనసీమ దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు నాగవరపు పరశురాముడు కృతజ్ఞతలు తెలిపారు. కుల మతాలకు అతీతంగా తన పర భేదం లేకుండా కష్టంలో ఉన్నారని ఫౌండేషన్ సభ్యుల ద్వారా తెలుసుకుని వెను వెంటనే ఆర్థికంగా, నిత్యవసర సరుకుల పంపిణీగా చదువుకునే, నిరుపేద పిల్లలకు స్కాలర్షిప్ ద్వారా ప్రమాదాలలో గాయపడిన వారికి, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి, మరీ ముఖ్యంగా దివ్యాంగులకు నేనున్నానంటూ అండగా ఉంటూ వారికి ట్రై సైకిల్స్, వితంతు మహిళలకు కుట్టు మిషన్లు ఇస్తూ అమలాపురం పట్టణ పరిసర గ్రామాలలో ఎవరికి ఏ కష్టం ఉన్న వచ్చిన నేనున్నానంటూ భరోసా కల్పిస్తూ కష్టంలో ఉన్నానని, తన వద్దకు వచ్చిన వారికి లేదు కాదు అనకుండా గుడ్ సీడ్ ఫౌండేషన్ ద్వారా ప్రజలకు సేవలు అందిస్తున్న కుంచె రమణారావు ను అభినందించడమే కాకుండా వారి సేవలుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఆపదలో ఉన్న అభాగ్యులకు, దివ్యాంగులకు, ఆయన సంస్థ ద్వారా మరెన్నో సేవలు అందించాలని పరశురాముడు కోరారు.

### ఒక దేశం- ఒక పన్ను నినాదంతో

# జీఎస్టీ తగ్గింపు సంస్కరణలు

**జీఎస్టీ అవగాహన సమావేశంలో ఆర్డీవో అఖిల, కూటమి పార్టీ నాయకులు వాసంశెట్టి సత్యం**



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** నూతన జీఎస్టీ విధానంతో భవన నిర్మాణ రంగ వినియోగదారులకు, అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేలా ఎన్డీఏ ప్రభుత్వం సూపర్ గిఫ్ట్ ఇచ్చిందని రామచంద్రపురం ఆర్డీవో దేవరకొండ అఖిల, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం,కమర్షియల్ టాక్స్ జేసీ రవికాంత్ లు పాల్గొని మాట్లాడారు.సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎన్ వి ఆర్ ఫంక్షన్ హాల్ లో జీఎస్టీ తగ్గింపు అవగాహన సమావేశం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్డీవో అఖిల మాట్లాడుతూ జిఎస్టి నూతన విధానాన్ని, ప్రభుత్వ ఉద్దేశాన్ని సభలో వివరించారు.ఒక దేశం ఒక పన్ను నినాదంతో ఎన్డీఏ ప్రభుత్వం జిఎస్టి తగ్గింపు సంస్కరణలు తీసుకొచ్చిందన్నారు. ముఖ్యంగా భవన నిర్మాణ రంగంలో ఉన్నవారికి జిఎస్టి తగ్గింపు స్వాంతన కలిగిస్తుందన్నారు.1000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకుంటే సుమారుగా రూ.1.5 లక్షలు ఆదా అవుతుందన్నారు. గతంలో 4 స్లాబులుగా ఉన్న జీఎస్టీ ను 2 స్లాబ్ లుగా సంస్కరించి అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేలా తీసుకొచ్చారన్నారు. కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ సూపర్ జిఎస్టి -సూపర్ సేవింగ్స్ పట్ల అన్ని వర్గాల ప్రజలకు,వ్యాపారస్తులకు అవగాహన కల్పించే నిమిత్తం ప్రభుత్వం అవగాహన సదస్సులు, ఇంటింట ప్రచారం, ర్యాలీలు నిర్వహిస్తుందన్నారు. అంతిమంగా జీఎస్టీ తగ్గింపు వల్ల ప్రజలకు కలిగే లాభాలను,చేకూరే ప్రయోజనాలను తెలియజేయడమే లక్ష్యం అన్నారు.జీఎస్టీ సంస్కరణలు దేశ చరిత్రలో ఒక నూతన అధ్యయమని పేర్కొన్నారు.విద్యా,వైద్యం కు సంబంధించిన వస్తువులపై పూర్తి రాయితీ ఇచ్చిందన్నారు. కమర్షియల్ టాక్స్ జాయింట్ కమిషనర్ సిహెచ్ రవి కాంత్ మాట్లాడుతూ భవన నిర్మాణ రంగం, వ్యవసాయ యంత్రాలు, ఆక్వా కల్చర్ పరికరాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, సామాన్య మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే ప్రతి వస్తువుపై జీఎస్టీ తగ్గించి నూతన జిఎస్టి 2.0 అమలు చేయడం జరుగుతుందన్నారు. జిఎస్టి స్లాబ్ నూతన విధానంతో వ్యాపారాలకు, అమ్మకాలు పెరుగుదల, నిర్మాణ ఖర్చులు తగ్గుదల జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్టేట్ జిఎస్టి అసిస్టెంట్ కమిషనర్ పి సత్యనారాయణ, మున్సిపల్ డిఈ శ్రీకాంత్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కొవ్వూరి తాతారెడ్డి, సెక్రటరీ సత్తిబాబు, ఎస్కెపిపి ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు మాస్టర్, టిడిపి పట్టణ అధ్యక్షులు ఉండవిల్లి శివ, కూటమి పార్టీ నాయకులు చందమామ వాసు, కడియాల రాఘవన్, కవల, నానాజీ, మేడిశెట్టి శేషారావు, మేడిశెట్టి సూర్యనారాయణ, నారపురెడ్డి బలరాం, తాడి శ్రీనివాస్, జాస్తి విజయలక్ష్మి, వయిట్ల గజలక్ష్మి, బళ్ళలక్ష్మి, భవన నిర్మాణ ప్రతినిధులు, చాంబర్ ఆఫ్ కామర్స్ వ్యాపార ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# వాడపల్లి అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తున్నాం : ఎమ్మెల్యే బండారు





**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** తిరుమల తరువాత తిరుమలలా వాడపల్లి అభివృద్ధి బ్రహ్మోత్సవాల్లో కుటుంబసమేతంగా పాల్గొన్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు స్వామి వారికి పట్టు వస్త్రాల సమర్పించిన ఎమ్మెల్యే తిరుమల వెళ్ళి బ్రహ్మోత్సవాలను దర్శించుకోలేని భక్తులందరూ వాడపల్లి వచ్చి బ్రహ్మోత్సవాలను దర్శించుకునేలా, తిరుమలను తలపించే విధంగా వాడపల్లి లో బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. మంగళవారం ఆయన స్వామివారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఎమ్మెల్యే బండారు దంపతులకు, కుటుంబ సభ్యులకు దేవస్థానం అధికారులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం కళ్యాణ మహోత్సవంలో, హోమాల్లో ఎమ్మెల్యే దంపతులు పాల్గొన్నారు. స్వామివారికి పట్టు వస్త్రాలను ఎమ్మెల్యే బండారు దంపతులు సమర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కొత్తపేట నియోజకవర్గ ప్రజలు, రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు, ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషికి స్వామివారి అనుగ్రహం కూడా తోడు అవ్వాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. తిరుమల తర్వాత మరో తిరుమలగా వాడపల్లి క్షేత్రం వెలుగులీననుందని, స్వామి వారి వైభవం ప్రపంచమంతా చాటేలా బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాడపల్లి దివ్యక్షేత్రం రెండున్నర కి.మీల విద్యుత్ దీపాలంకరణతో, దేవస్థానమంతా ఫల, పుష్పాలంకరణతో శోభాయమానంగా తీర్చిదిద్దడంతో భక్తులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారని అన్నారు. స్వామివారిని దర్శించుకునే భక్తులకు దర్శనం, అన్నప్రసాదం, అల్పాహార ఏర్పాట్లతో సౌకర్యవంతంగా దర్శనం జరిగేలా ఉన్నాయని తెలిపారు. శానిటేషన్, టాయిలెట్ సౌకర్యాలతో భక్తులకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. చంటి బిడ్డల తల్లులకు, వృద్ధులకు ప్రత్యేక క్యూలైన్ల ద్వారా దర్శనం ఏర్పాట్లతో గతంలో రెండు,మూడు గంటలు పట్టే దర్శనం ఇప్పుడు ఉచితంగా,అత్యంత శీఘ్రంగా జరుగుతుందన్నారు. శాసనసభ్యునిగా తాను, నూతన చైర్మన్ ముదునూరి వెంకటరాజు, ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్ రావు మాస్టర్ ప్లాన్ అమలుకు తీవ్రంగా కృషిచేస్తున్నామని తెలిపారు. ఒకప్పుడు శనివారం వచ్చిందంటే ఏ విధంగా రద్దీని తట్టుకోవాలా? అనే పరిస్థితి ఉండేదని నేడు మాస్టర్ ప్లాన్ అమలులో భాగంగా రహదారుల అభివృద్ధి,90 టాయిలెట్ల నిర్మాణం, పార్కింగ్ ఏరియా లెవెలింగ్ మొదలైన పనులు పూర్తి చేశామన్నారు. వకుళమాత అన్నదాన కేంద్రం మరి కొన్ని రోజుల్లోనే నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. మరో 8 ఎకరాలు పార్కింగ్ ఏరియా కోసం ఫిల్లింగ్ చేయనున్నట్లు, 54 రూములు, 4 డార్మెటరీలతో మరో పెద్ద భవనం నిర్మించబోతున్నట్లు తెలిపారు. జాతీయ రహదారి నుంచి అటు రాజమహేంద్రవరం నుంచి గాని ఇటు రావులపాలెం నుంచి గాని అన్ని వైపులా వాడపల్లికి వచ్చేలా రహదారుల అభివృద్ధి చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గంలోని 57 గ్రామాల నుంచి వాడపల్లికి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఉచిత బస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అందరూ తరలివచ్చి స్వామివారిని దర్శించుకోవాలని కోరారు.



# ఇక కెఎస్ఈజెడ్ రైతుల భూములు రైతులకే బదిలీ ...!

## రైతులకు భూ బదిలీ ప్రక్రియ ప్రారంభం – స్టాంపులు, రిజిస్ట్రేషన్ ఫీజులు మినహాయింపు

### ప్రకటించిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్



**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ ఎస్ఈజెడ్ భూములు ఇక తిరిగి రైతుల పరం కానున్నాయి. ఈ భూములను ప్రభుత్వానికి ఇచ్చిన రైతులకే తిరిగి అప్పగించేందుకు కూటమి ప్రభుత్వం తాజాగా నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆ కీలక ప్రకటన కూడా చేసారు. రైతుల భూములను తిరిగి రైతులకే బదిలీ చేయాలని ప్రభుత్వం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తగిలిని ప్రభుత్వం ఆదేశించింది. ఈ నాటి నేపథ్యంలో కాకినాడ ఎస్ఈజెడ్ భూములను రైతుల పేరున బదిలీ ప్రక్రియకు సంబంధించి రిజిస్ట్రేషన్లు, స్టాంప్స్ శాఖకు చెల్లించాల్సిన స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులను పూర్తిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మినహాయించిందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాకినాడ కేఎస్ఈజెడ్ రైతులకు అనుకూలంగా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమైన నిర్ణయం తీసుకుందన్నారు. ఇందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసిందని ఆయన తెలిపారు. కాకినాడ ఎస్ఈజెడ్ లిమిటెడ్ ద్వారా రైతులకు బదిలీ చేయాల్సిన 2,180 ఎకరాల భూములకు సంబంధించి రిజిస్ట్రేషన్ పత్రాలపై స్టాంపు డ్యూటీ మరియు రిజిస్ట్రేషన్ ఫీజులు పూర్తిగా మినహాయించారని ఆయన తెలిపారు. ఈ మినహాయింపు 1899 స్టాంపు చట్టం సెక్షన్ 9(1)(ఎ) మరియు 1908 రిజిస్ట్రేషన్ చట్టం సెక్షన్ 78 ప్రకారం అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టంగా తెలిపింది అన్నారు. ఈ మినహాయింపు కేవలం రైతుల పక్షాన జరిగే భూముల బదిలీలకు మాత్రమే వర్తిస్తుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేసారు. డెవలపర్లు, యూనిట్లు లేదా స్పెషల్ ఎకనామిక్ జోన్ (ఎస్ఈజెడ్) అభివృద్ధి కార్యక్రమాల కోసం జరిగే లావాదేవీలకు మాత్రం ఈ మినహాయింపు వర్తించదని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో రైతులకు ఆర్థిక భారం తగ్గించడంతో పాటు ప్రభుత్వంపై నమ్మకం పెంచే సానుకూల చర్యగా నిలుస్తుందని, రైతులు తమ భూముల బదిలీ ప్రక్రియలో ఈ మినహాయింపు నిబంధనలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కోరారు.

# ప్రతి నెల 3వ శుక్రవారం ఉద్యోగుల పీజీఆర్ఎస్ కార్యక్రమం

### జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి

**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సూచనల మేరకు ప్రతీ నెల 3 వ శుక్రవారం ఉద్యోగుల సమస్యలపై ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 17న మూడవ శుక్రవారం కాకినాడ కలెక్టరేట్‌లో ప్రభుత్వ ఉద్యోగుల పీజి.ఆర్.ఎస్ సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు కలెక్టరేట్లోని వివేకానంద హాలులో నిర్వహిస్తామన్నారు. దీనిలో ఉద్యోగుల సమస్యలపై అర్జీలు స్వీకరిస్తా మన్నారు. అధికారులు అందరూ ఈ నెల 17వ తారీకు 3.45 నిమిషాలకు కాకినాడ కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్‌కు హాజరుఅవ్వాలని ఆయన సూచించారు. ఈ అంశాన్ని గమనించి ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# కిడ్నీ బాధితునికి వైసిపి నేత కుంచే రమణారావు ఆర్థిక సాయం




**అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఉప్పలగుప్తం మండలం సరిపల్లికి చెందిన గెడ్డం రాంబాబు కిడ్నీ సమస్యతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ సీనియర్ వైసిపి నేత, గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు కిడ్నీ బాధితుడు రామ్మోహన్‌రావు వైద్యానికి ఆర్థిక సాయం అందించారు. మంగళవారం అమలాపురంలోని గుడ్ సీడ్ ఫౌండేషన్ కార్యాలయంలో గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ రమణారావు రూ.20 వేలు చెక్‌ను రామ్మోహన్‌రావు అతని తల్లి వెంకటలక్ష్మికి అందజేశారు. ఆర్థిక సాయం అందజేసిన గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ రమణారావుకు రాంబాబు అతని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు గెడ్డం సుబ్బారావు,పరమట పండు,కాట్రు మధు, వైసిపి నాయకులు పందిరి సుబ్బరాజు, నేరేడుమిల్లి శ్రీను, నేలపూడి సుగంధ కుమార్, గంటా లక్ష్మీ ప్రసాద్, గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## మనకెందుకులే అనుకుంటే

# మీకే ప్రమాదం

- చిన్నపాటి నిర్లక్ష్యం పెను ప్రమాదాన్ని సృష్టిస్తుంది
- ఇంటి వద్ద దీపావళి సామాగ్రి తయారీ చేసే ఆలోచన వద్దు
- జనావాసాల్లో దీపావళి సామాగ్రి నిల్వ, అమ్మకాలను సహించేది లేదు.
- ఎంతటి వారైనా నిస్సందేహంగా వారిపై కేసులు నమోదు చేస్తాం...
- ప్రమాదం జరిగాక పొందే ఆవేదన కంటే, ముందుగా మేల్కొనే జాగ్రత్త మేలు
- మండపేట రూరల్ సిఐ పి.దొరరాజు



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** దీపావళి పండుగ నిమిత్తం మందుగుండు సామాగ్రిని సొంతంగా తయారుచేసే ఆలోచన పెట్టుకోవద్దని ఈ విషయంలో చిన్న పాటి నిర్లక్ష్యాన్ని కూడా సహించబోమని మండపేట రూరల్ సిఐ పి. దొరరాజు మంగళవారం ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇళ్ళల్లో దీపావళి బాణాసంచా సామాగ్రి నిల్వ చేసినా, తయారు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని, నిస్సందేహంగా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎక్కడైనా మందుగుండు సామాగ్రి అక్రమ నిల్వలను గుర్తిస్తే, చుట్టుపక్కల వారు పోలీస్ వారికి సమాచారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు. జనావాసాల మధ్య ఎవరైనా తమ స్వంతానికి మతాబులు, చిచ్చుబుడ్లు ఇతర దీపావళి సంబంధిత తయారీలు అవి చిన్న వైనా, పెద్దవైనా ఎటువంటి నిల్వలు ఉంచినా ప్రమాదమేనని పేర్కొన్నారు. మనకెందుకులే అనుకుంటే పక్కింట్లో ఉండే మీ ఇళ్లకే పెను ప్రమాదం ఏర్పడుతుందనే విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. జనావాసాల మధ్య చిన్న పాటి నిల్వలు ఉంచినా కేసులు తప్పవని హెచ్చరించారు. ఎవరైనా మీ పరిసర ప్రాంతాల్లో ఏమైనా మందుగుండు సామగ్రి నిల్వలు గుర్తిస్తే వెంటనే సిఐ 9440796537, ఎస్సై 9440904843 లేదా 112 కు డయల్ చేసి సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లను పూర్తి గోప్యంగా ఉంచుతామన్నారు. ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటిస్తూ ప్రభుత్వం నిర్దేశించిన స్థలాల్లో తప్ప, మరెక్కడా రిటైల్ అమ్మకాలు సాగించకూడదని వ్యాపారులను హెచ్చరించారు. ప్రజలంతా తగిన జాగ్రత్తలు పాటిస్తూ, కుటుంబంతో కలిసి దీపావళి పండుగను జరుపుకోవాలని సూచించారు. ప్రమాదం జరిగిన తర్వాత కంటే ముందుగా మేల్కొని జాగ్రత్త పడాలని మండపేట రూరల్ సిఐ పి.దొరరాజు, ఎస్సై సురేష్ బాబులు తెలిపారు.

# జీఎస్టీ 2.0 అమలు పర్యవేక్షించే బాధ్యత అధికారులదే..

## పన్ను శాఖ అధికారులు పర్యవేక్షించాల్సిందే : ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ







**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** గ్రామీణ స్థాయిలో జీఎస్టీ 2.0 అమలు సక్రమంగా జరుగుతుందో లేదో పర్యవేక్షించే బాధ్యత స్థానిక అధికారులు, పన్ను శాఖాధికారులపై ఉందని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ స్పష్టం చేశారు. ప్రజల్లో అవగాహన పెంచడం ద్వారా మాత్రమే ఈ నూతన పన్ను విధానం విజయవంతం అమవుతుందని ఆమె తన నమ్మకాన్ని వ్యక్తం చేశారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రత్తిపాడు బీ.వి.ఆర్ ఫంక్షన్ హాల్లో జీఎస్టీ 2.0 పై విస్తృత అవగాహన వర్క్‌షాప్‌ను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలనం చేసి ప్రారంభించారు. ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, వ్యాపారవేత్తలు, మేధావులు పాల్గొని, జీఎస్టీ 2.0 కొత్త విధానం గురించి సవివరంగా చర్చించారు. వర్క్‌షాప్‌లో పాల్గొన్న మేధావులు తమ అభిప్రాయాలను వ్యక్తపరుస్తూ, జీఎస్టీ 2.0 ద్వారా వస్తు సేవల పన్ను తగ్గడం వల్ల మార్కెట్లో వస్తువుల ధరలు గణనీయంగా తగ్గుతాయని తెలిపారు. దీని ఫలితంగా ప్రజల కొనుగోలు శక్తి పెరిగి ఆర్థిక చలనం మెరుగు అవుతుందని అన్నారు. వర్క్ షాప్ సభకు అధ్యక్షత వహించి, సభికులను ఉద్దేశించి ఎమ్మెల్యే ప్రసంగించారు. జీఎస్టీ 2.0 అమలుతో నిత్యావసర వస్తువులు, ఎలక్ట్రానిక్ ఉత్పత్తులు, ఔషధాలు, ఎరువులు, వ్యవసాయ యంత్రాలు, ట్రాక్టర్లు, కార్లు, ద్విచక్ర వాహనాల ధరలు తగ్గుతాయని, ఇది సామాన్య ప్రజలకు భారీగా లాభం చేకూర్చే నూతన సంస్కరణగా నిలుస్తుందని అన్నారు. గత 15 రోజులుగా నియోజకవర్గ వ్యాప్తంగా జీఎస్టీ 2.0 పై విస్తృత ప్రచారం చేస్తున్నామని, ప్రజలు కొత్త పన్ను విధానంపై సానుకూలంగా స్పందిస్తూ ఉన్నారని అన్నారు... ప్రజలకు మరింత బాగా అవగాహన కల్పించేందుకు ప్రతి గ్రామంలోని దుకాణాల్లో జీఎస్టీ 2.0 నూతన స్లాబ్ విధాన వివరాలతో బోర్డులు ఏర్పాటు చేయాలని వ్యాపారవేత్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమికి చెందిన నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యాపార సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 17న శ్రీసత్యదేవుని వ్రత దీక్షలు ప్రారంభం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఈ నెల 17వ తేదీ నుండి శ్రీ సత్యదేవుని వ్రత దీక్షలు ప్రారంభం కానున్నాయి. పవిత్ర కార్తీక మాసంలో సత్యదేవుని మాల ధారణ ఎంతో విశిష్టమైనది. వేలాది మంది భక్తులు సత్యదీక్షలు చేపట్టి స్వామి వారి కృపాకటాక్షాలు పొందుతారు. ఈ నెల 17వ తేదీ నుండి వచ్చే నెల 13వ తేదీ వరకూ 27 రోజుల పాటు అత్యంత భక్తి, శ్రద్ధలతో సత్యధీక్షలు చేపట్టాలని దేవస్థానం అధికారులు ఇప్పటికే విస్తృత ప్రచారం నిర్వహించారు. అనివార్యకారణాల వలన 27 రోజులు దీక్షా వ్రతం చేపట్టడం కుదరని వారికి 18 రోజులు, 9 రోజుల దీక్షలు కూడా చేపట్టే అవకాశం ఉందని దేవస్థానం వైదిక కమిటీ సభ్యులు తెలుపుతున్నారు. ఆసక్తి గల వారికి సమయ నిర్దేశ సూచనలు ఇప్పటికే జారీ చేసారు. 18 రోజులు దీక్ష చేపట్టేవారు ఈనెల 26 న, 9 రోజులు దీక్షాపరులు వచ్చే నెల 4 వ తేదీన దీక్షలను చేపట్టాలి. దీక్షా విరమణ మాత్రం అందరూ వచ్చే నెల 13 వ తేదీనే చెయ్యాలి. సోమవారం గిరిజన ప్రాంతాల్లోని 11 మండలాలకు చెందిన గిరిజనులకు సుమారు 600 వందల మందికి సత్య దీక్ష మాలలు, వస్త్రములు, పూజా విధి విధాన పుస్తకాలను అడ్డతీగల పవనగిరి స్వామిజీ సమక్షంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి వీర్ల సుబ్బారావు దంపతులు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం కార్యనిర్వహణాధికారి వీర్ల సుబ్బారావు స్థానిక మీడియాతో మాట్లాడుతూ గిరిజన ప్రాంత వాసులు ఈ మహాదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం సంతోష పరిణామమన్నారు. సత్య దీక్షా పరులకు ప్రతీ ఏటా సత్యదేవుని ప్రత్యేక దర్శనం, భోజన సదుపాయం, స్వామివారి ప్రసాదాలను అందజేయడం సంప్రదాయం కొనసాగిస్తున్నామన్నారు. గిరిజన ప్రాంతాల్లో దేవస్థానం తరపున అవసరమైన ఏర్పాట్లు చేస్తామన్నారు. ఆయా ప్రాంతాల్లో ప్రచారం నిమిత్తం భక్తులకు పంపిణీకి గాను కరపత్రాలను విడుదల చేసారు. కార్యక్రమంలో పవనగిరి స్వామీజీ, గిరిజనప్రాంత నాయకులు, దేవస్థానం సిబ్బంది తాటిపాక రాంజీ, పసుపులేటి మహేష్, దాసరి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# గూగుల్‌తో విశాఖలో టెక్ విప్లవం సంభవించడం ఖాయం

## గూగుల్ రాక రాష్ట్ర చరిత్రలో మైలురాయి



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** కూటమి అధికారంలోకి వచ్చాక రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుంది కూటమి అధికారంలోకి వచ్చాక రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుందని వాడపాలెం ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. విశాఖకు గూగుల్ రాక రాష్ట్ర చరిత్రలో మైలురాయిగా నిలుస్తుందన్నారు. ఇప్పటివరకు సిటీ ఆఫ్ డెస్టినీగా ఉన్న విశాఖ నగరం నేడు ఏఐ, డిజిటల్ సిటీకి రాజధానిగా మారనుందన్నారు. గత ప్రభుత్వ హయంలో విశాఖ పట్టణంలో భూదందాలు, అక్రమాలతో నిండిపోతే నేడు కూటమి పాలనలో విశాఖ ఏఐ సిటీగా మారుతుందని ఆంధ్రప్రదేశ్ దేశానికి డిజిటల్ ఇండియాలో మార్గదర్శకంగా నిలుస్తుందని ఆయన అన్నారు. సాంకేతిక రంగం రాష్ట్ర భవిష్యత్తును ఎలా మార్చగలదో హైదరాబాద్ ముఖ్య ఉదాహరణ అని,చంద్రబాబు గారి దూరదృష్టితో, మైక్రోసాఫ్ట్ సంస్థను హైదరాబాద్కు తీసుకురావడంతో హైదరాబాద్ అభివృద్ధికి ఒక గేమ్ చేంజర్ మారిందన్నారు. మైక్రోసాఫ్ట్ వచ్చిన తర్వాత అక్కడి యువతకు ఉద్యోగాలు వచ్చాయని, ఐటీ కంపెనీలు రావడంతో టెక్ రంగానికి మార్గదర్శిగా హైదరాబాద్ నిలిచిందని, దీంతో హైదరాబాద్ "సైబరాబాద్"గా మారిందన్నారు. గూగుల్ సంస్థ విశాఖలో రూ.87,500 కోట్ల పెట్టుబడి పెట్టి సౌత్ ఏషియాలోనే అతిపెద్ద డేటా సెంటర్ క్లస్టర్ను నిర్మించడమే రాష్ట్రాభివృద్ధిలో ఒక మైలురాయిగా మారుతుందన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఆర్థిక దూరదృష్టితో, పారదర్శక విధానాలతో వివిధ రాష్ట్రాలు, సింగపూర్, అమెరికా వంటి వివిధ దేశాల్లో పర్యటించి పెట్టుబడిదారులకు నమ్మకం కల్పిస్తున్నారని తెలిపారు. భూముల కేటాయింపు నుంచి పవర్ సప్లై వరకు ఒక్క అడ్డంకి లేకుండా సింగిల్ విండో క్లియరెన్స్ అందిస్తుందన్నారు. గూగుల్ రాకతో మరెన్నో ఐటీ, టెక్, ఏఐ కంపెనీలు కూడా మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. విశాఖలో డేటా సెంటర్లు, ఐటీ పార్కులు, ఏఐ స్టార్టప్ల పెద్ద ఎత్తున వస్తాయని, ఉద్యోగాలు పెరుగుతాయని, స్థానిక వ్యాపారాలు వృద్ధి చెందుతాయని, రవాణా, విద్యుత్ వంటి రంగాలు అంతా ఊపందుకుంటాయన్నారు. హైదరాబాద్లో మైక్రోసాఫ్ట్ రావడంతో టెక్ అభివృద్ధికి ఎలా గేమ్ చేంజర్ అయిందో, అలా ఇప్పుడు గూగుల్ విశాఖకు రావడం ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ అభివృద్ధికి గేమ్ చేంజర్ గా మారుతుందన్నారు. నాడు ఐటీ రంగానికి హైదరాబాద్ మార్గదర్శిగా ఎలా నిలిపారో.. నేడు ఏఐ, డిజిటల్ టెక్ రంగానికి మార్గదర్శిగా ఏపీని మరోసారి ప్రపంచానికి చంద్రబాబు నిలపనున్నారని తెలిపారు.గత ఐదేళ్లు ఎటువంటి ఐటీ కంపెనీని ఏపీలో ఏర్పాటు చేయలేదని, నేడు ఐటీ రంగం విస్తరణకు విశాఖ సాగర తీరంలో డేటా సెంటర్, ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్‌కు మంత్రి నారా లోకేష్ శంకుస్థాపనతో అంకురార్పణ జరిగిందన్నారు.ఏపీ యువతకు ఐటీ రంగంలో 5 లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం, మంత్రి నారా లోకేష్ పని చేస్తున్నారన్నారు. ఐటీ పాలసీ ద్వారా కీలక నిర్ణయాలు ప్రభుత్వం తీసుకోవడం ద్వారానే విశాఖకు నేడు గూగుల్, యాక్సెంచర్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు పెట్టుబడులు పెడుతున్నాయన్నారు.

# రామాలయం నిర్మాణానికి రూ.6.66 లక్షల చెక్కు అందజేసిన సత్యం



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** కె గంగవరం హిందూ దేవాలయాల పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కూటమి పార్టీ నాయకులు వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కె.గంగవరం మండలం బాలాంత్రం గ్రామంలో నిర్మిస్తున్న కోదండ రామాలయం నిర్మాణానికి దేవాదాయ శాఖ టిటిడి శ్రీవాణి ట్రస్ట్ స్కీం ద్వారా మంజూరు చేసిన రూ.6 లక్షల 66 వేల చెక్కును ఆ గ్రామ పెద్దలకు వాసంశెట్టి సత్యం చేతుల మీదుగా మంగళవారం అందజేశారు.ప్రభుత్వం మంజూరు చేసిన ఈ నిధులతో రామాలయ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ దేవాలయాల పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రతి మనిషికి ఆధ్యాత్మిక జీవితం ముఖ్యమన్నారు. దేవాలయాల నిర్మాణానికి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ కమిటీ వైస్ చైర్మన్ దడాల నాగార్జున,బుజ్జి బాలాంత్రం గ్రామ పెద్దలు, కోదండ రామాలయం నిర్మాణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విశ్వం వాయిస్
అవినీతిపై - అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

తూర్పు గోదావరి జిల్లా ఎడిషన్

బుధవారం, 15 అక్టోబర్ 2025
www.viswamvoice.com





### గ్రామాల్లో తాగునీరు లేకున్నా

# చీప్ లిక్కర్ ఏరులై పారుతుంది : జక్కంపూడి

**టిసిఎస్ అంటే సాఫ్ట్‌వేర్ కంపెనీ కాదు**

**సచివాలయాన్ని ఐసిడిఎస్ కార్యాలయంగా మార్చేస్తారా?**

**కల్తీ మద్యంపై ఎక్సైజ్ శాఖకు వినతిపత్రం**





**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజానగరం నియోజకవర్గనికి గోదావరి జలాలు అందుబాటులో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వంలో ప్రజలకు త్రాగడానికి నీరు లేకున్నా నారావారి కల్తీ మద్యం ఏరులై పారుతూ ప్రజల జీవితాన్ని బలికుంటుందని వైఎస్ఆర్సిపి కేంద్రకమిటీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం జక్కంపూడి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో వైకాపా శ్రేణులు, మహిళలు కాపవరం రామాలయం నుండి ఎక్సైజ్ స్టేషన్ వరకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ నారావారి కల్తీ మద్యం వల్ల ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని, ధరలు తగ్గించి నాణ్యమైన మద్యం ఇస్తామని చెప్పి, నాసిరకం మద్యంతో రేట్లను పెంచుతూ ప్రజల ప్రాణాలను బలికుంటున్నారన్నారు. మండలంలో సచివాలయాన్ని ఐసిడిఎస్ కేంద్రంగానూ, రైతు భరోసాకేంద్రం పోలీస్ స్టేషన్ గాని మార్చేస్తారంటూ ఆమె ఆగ్రహం వ్యక్తం చేసి, ప్రజలకు ఆ సేవలు ఎక్కడి నుంచి అందుతాయన్నారు. కల్తీ మద్యంపై త్వరలో మహిళలలో అవగాహన కల్పించి, చంద్రబాబును గద్దె దించడం తథ్యమన్నారు. రైతు పండించిన ధాన్యానికి రేటు లేకున్నా కల్తీ మద్యానికి మాత్రం రేట్లు పెంచుతూ ఎన్డీఏ నాయకుల ఆర్థికంగా బలపడుతున్నారన్నారు. నక్కా రాంబాబు మాట్లాడుతూ గుమ్ములూరులో నాటుసారా తయారీ కేంద్రాలు, ఇతర రాష్ట్రాల మద్యంపై ఎక్సైజ్ శాఖ ఏ చర్యలు తీసుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కంటే వినయ్ తేజ మాట్లాడుతూ నారా లోకేష్ విశాఖపట్నంలో టిసిఎస్ తీసుకొస్తున్నాం, యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు వస్తాయంటే, ప్రజలు సాఫ్ట్వేర్ కంపెనీ అనుకుంటున్నారని, టిసిఎస్ అంటే తంబళ్లపల్లి చీప్ లిక్కర్ ఫ్యాక్టరీ అని ప్రజలకు తెలియడం లేదని, ప్రజలకు అర్థమైన తర్వాత ఎన్డీఏ ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదన్నారు. అనంతరం ఎక్సైజ్ సిఐకు కల్తీ మద్యంపై వైసీపీ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఎటువంటి అసంఘటన చర్యలు జరక్కుండా సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్య కిషోర్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి క్రరి నాగేశ్వరరావు, వాసంశెట్టి పెద్ద వెంకన్న, ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న, అడపా కనకరాజు, కొండపల్లి దుర్గారావు, తాడి హరిచంద్రప్రసాద్ రెడ్డి, బొరుసు బద్రి, సర్పంచులు జాజుల రాము, వెంటపాటి దుర్గారావు, కడియాల పాపారావు, పసుపులేటి బుల్లియ్య నాయుడు, బొండాడ చందు, నేతుల చిన్ని, కళ్యాణం చిట్టిబాబు,శీర్ల ఉమామహేశ్వరి, రమాదేవి, పలువురు వైకాపా నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### కోరుకొండలో కోర్టు ఫీజు, రెవెన్యూ స్టాంప్‌లు

# అందుబాటులో ఉంచాలి

**సామాజిక సేవను దృష్టిలో ఉంచుకోవాలి**



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** కోరుకొండ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ప్రజలకు వివిధ అవసరాల నిమిత్తం కోర్టు ఫీజు స్టాంపులు, రెవిన్యూ స్టాంప్ లు అందుబాటులో ఉంచాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. కోరుకొండ సబ్ రిజిస్టర్ కార్యాలయం సిబ్బంది గతంలో అన్ని వర్గాల ప్రజలకు కోర్టు ఫీజు స్టాంపులు, రెవెన్యూ స్టాంపులు ఎటువంటి ఇబ్బంది కలగకుండా విక్రయించేవారని, ఇటీవల సిబ్బంది అటువంటి ప్రజోపకార సేవలకు పూర్తిగా స్వస్తి పలికి, వారికి లబ్ధి చేకూరే సేవలను అందిస్తున్నారని పలువురు బహిరంగంగా వాపోతున్నారు. సబ్ రిజిస్టర్ అధికారి ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రజోపకార సేవలో భాగంగా ప్రజలకు కోర్టు ఫీజు స్టాంపులు, రెవెన్యూ స్టాంపులు, స్టాంపింగ్ తో పాటు ఈసీ రుసుములలోను కాస్త జాగ్రత్త వహించాలని పలువురు హితవు పలుకుతున్నారు. ఉద్యోగ బాధ్యతలు భాగంగా ప్రజాసేవలు అందించాలని పలువురు కోరుతున్నారు. ఈ సమస్యలు జటిలం కాకముందే సిబ్బంది తీరు మార్చుకోవాలని, లేకుంటే తగిన పరిణామాలు తప్పవని పలువురు హెచ్చరిస్తున్నారు.

### రాష్ట్ర ప్రభుత్వ కల్తీ మద్యంపై

# కోటి సంతకాల సేకరణ

**కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలతో కూటమి ప్రభుత్వం చెలగాటమాడుతుంది**

**మాజీ మంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెల్లుబోయిన వేణు**

**రాజవోలులో రచ్చబండ కల్తీ మద్యంపై ఉద్యమం**



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** నోటికొచ్చిన హామీలు ఇచ్చి ప్రజలను వంచనకు గురిచేసిన కూటమి ప్రభుత్వ పాలకులను తూర్పుర పట్టాలని, ప్రజలకు జరిగిన మోసాన్ని వైసీపీ శ్రేణులు ఇంటింటికి వెళ్లి వివరించాలని మాజీమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాలకృష్ణ పిలుపు ఇచ్చారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నక్కా రాజబాబు ఆధ్వర్యంలో మంగళవారం రాజవోలు గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన రచ్చబండ కార్యక్రమం, రాష్ట్ర ప్రభుత్వ కల్తీ మద్యంపై కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీమంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గం ఇన్ఛార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ హాజరయ్యారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ ప్రజలను ఇంకా మభ్యపెడుతూనే పాలన సాగిస్తోందని ముఖ్యఅతిథిగా హాజరైన చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాలకృష్ణ అన్నారు. వైఎస్ఆర్సిపి కార్యకర్తలు అంతా పాలకుల దుర్నీతిని, అక్రమాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు తెలియజేయాలి అన్నారు. రాష్ట్రంలో కల్తీ మద్యం దందాను నిర్వహిస్తూ.. ప్రజల ప్రాణాలతో కూటమి ప్రభుత్వం చెలగాటమాడు తోందని డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ఆరోపించారు. సమావేశంలో నాయకులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గూగుల్ రాకతో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి

## సీతంపేటలో సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** గూగుల్ రాకతో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు)అన్నారు. స్థానిక సీతంపేట ప్రాంతంలో సూపర్ జిఎస్టీ...సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని పార్టీ నాయకులతో కలిసి చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యంగెస్ట్ స్టేట్‌గా ఉన్న నవ్యాంధ్ర ప్రదేశ్ హైయస్ట్ ఇన్వెస్ట్ మెంట్స్ స్టేట్‌గా నిలుస్తుందన్నారు. యువతకు ఉపాధి కల్పించాలనే సంకల్పంతో ఒకవైపు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మరోవైపు మంత్రి నారా లోకేష్ అహర్నిశలు శ్రమించి ప్రపంచ ప్రసిద్ధిగాంచిన కంపెనీలను రాష్ట్రానికి తీసుకువస్తున్నారని వివరించారు. 12 నెలలు పాటు శ్రమించి నేషనల్ పాలసీల్లో కూడా మార్పులు చేయించి 2 లక్షల మందికి ఉపాధి కల్పించి రూ.1.33 పెట్టుబడులు పెట్టే గూగుల్ క్లౌడ్ సంస్థను రాష్ట్రానికి తీసుకురావడంలో మంత్రి నారా లోకేష్ వారి కృషి అభినందనీయమని కితాబిచ్చారు. దేశంలోనే 15 బిలియన్ డాలర్ల ఎఫ్డిఐను సాధించడం ఇదే తొలిసారన్నారు. హైదరాబాద్లో మైక్రోసాఫ్ట్ రావడంతో టెక్ అభివృద్ధికి ఎలా గేమ్ చేంజర్ అయిందో, అలా ఇప్పుడు గూగుల్ విశాఖకు రావడం ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ అభివృద్ధికి గేమ్ చేంజర్‌గా మారనుందన్నారు. ప్రపంచం మొత్తం నేడు సిటీ ఆఫ్ డెస్టినీ వైపే చూస్తుంది. గూగుల్ క్లౌడ్ సంస్థ నేడు మన ప్రభుత్వం ఒప్పందం శుభపరిణామమన్నారు. ప్రపంచంలోనే అమెరికా తర్వాత అతిపెద్ద, దేశంలోనే తొలి ఏఐ హబ్ను గూగుల్ క్లౌడ్ సంస్థ విశాఖలో ఏర్పాటు చేయబోతుందన్నారు. ఈ డేటా సెంటర్ ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడంతో పాటు వ్యవసాయం, వైద్యం, విద్య రంగాలు మెరుగుపడతాయన్నారు. వివిధ దేశాలకు నేరుగా కంప్యూటర్ డేటా పంపేందుకు, బ్రాడ్బ్యాండ్ వేగాన్ని పెంచేందుకు సముద్రగర్భ కేబుల్ వ్యవస్థను ఏర్పాటు గూగుల్ విశాఖలో ఏర్పాటు చేయనుందన్నారు.ఈ సబ్ సీ కేబుల్ నెట్వర్క్ న్ను అంతర్జాతీయ నెట్వర్కు కనెక్ట్ చేసి, దేశంలోని వివిధ ప్రాంతాల్లోని డిజిటల్ ఆధారిత వ్యవస్థలకు గూగుల్ అనుసంధానం చేయనుందని, దీంతో అంతర్జాతీయ స్థాయిలో విశాఖపట్నం కనెక్టివిటీ కేంద్రంగా మారనుందన్నారు. ఈ హబ్లోని ఏఐ టెక్నాలజీ ద్వారా గూగుల్ సెర్చ్, యూట్యూబ్, జీ మెయిల్, యాడ్స్, క్లౌడ్ వంటి ఇతర గూగుల్ సేవలు విశాఖ నుంచే ప్రపంచానికి అందించబడనున్నాయన్నారు. దేశం మొత్తం గర్వించే సంస్థ రాష్ట్రానికి వస్తే దేశవ్యాప్తంగా అందరూ ప్రశంసిస్తుంటే వైసీపీ నేతలు స్వాగతించకుండా కడుపుమంటతో గూగుల్ క్లౌడ్ సంస్థకు భూములు ఇవ్వకుండా అడ్డుపడి ఆ సంస్థపై కూడా తప్పుడు ప్రచారం చేసేందుకు కుట్రలు చేయడం దుర్మార్గని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మండిపడ్డారు.

# హుక్కుంపేట పంచాయతీ కార్మికుడు ప్రసాద్ మృతదేహంతో ఆందోళన..

**కార్మికుడు మృతికి పంచాయతీ అధికారుల నిర్లక్ష్యమే కారణం - కుటుంబ సభ్యులు ఆరోపణ**





**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** హుకుంపేట పంచాయతీలో ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తున్న పసలపూడి ప్రసాద్ (55) కుటుంబాన్ని ఆదుకోవాలని అతని కుటుంబ సభ్యులు, పంచాయతీ కార్మికులు డిమాండ్ చేశారు. మంగళవారం హుక్కుం పేట పంచాయతీ కార్యాలయం వద్ద మృతుడు పసలపూడి ప్రసాద్ మృతదేహంతో ఆందోళన నిర్వహించారు. ప్రసాద్ కుటుంబానికి న్యాయం జరిగే వరకూ ఆందోళన విరమించమని హెచ్చరించారు. పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం వల్లే పంచాయతీ కార్మికుడు పసలపూడి ప్రసాద్ మృతి చెందాడని ఆరోపించారు. మృతుడి కుటుంబ సభ్యులు పసలపూడి దివాకర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉండగా గుండె పోటుతో ట్రాక్టర్ స్టీరింగ్ పై పడి అస్వస్థతకు గురి అయిన పసలపూడి ప్రసాద్‌ను హుకుంపేట పంచాయతీ సిబ్బంది సకాలంలో ఆసుపత్రికి తీసుకు వెళ్లలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అతనిని ఇంటి వద్ద దిగబెట్టి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. సకాలంలో వైద్యం అందక మృతి చెందాడని పేర్కొన్నారు. మృతుడికి తల్లి, చెల్లి,తో పాటు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారని అధికారులు నిర్లక్ష్యం వల్ల ఆ కుటుంబం రోడ్డున పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుడికి పంచాయతీ ఉద్యోగంతో పాటు టిడిపి పార్టీ సభ్యత్వం కూడా ఉందని వివరించారు. సంఘటన స్థలంలో పంచాయతీ సూపర్వైజర్ ఉన్నప్పటికీ హాస్పిటల్ కి తరలించలేదని తెలిపారు. ప్రసాదును సకాలంలో హాస్పిటల్‌కి తరలించి ఉంటే ప్రాణాలతో బయటపడే వాడని అన్నారు. పంచాయతీ కార్మికులకు గత పంచాయితీ ఈవో వెంకట్రావు ఈఎస్ఐ, పిఎఫ్ చెల్లించకపోవడం వల్ల పంచాయతీ కార్మికులు ప్రభుత్వం నుంచి అందవలసిన సౌకర్యాలు కోల్పోతున్నారని తెలిపారు. పంచాయతీ అధికారులు ఈఎస్ఐ, పిఎఫ్ చెల్లించి ఉంటే ఐదు లక్షల రూపాయలు కార్మికుడి కుటుంబానికి ప్రభుత్వం నుంచి అందేవని అన్నారు. మృతుడు కుటుంబానికి ఎక్స్ గ్రేషియా ప్రకటించి ప్రభుత్వం నుంచి అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటనపై పంచాయతీ ఈఓ కాశీ విశ్వనాథ్‌ను వివరణ కోరగా తాను సోమవారం కోర్టు పనిమీద అమరావతిలో ఉన్నానని తెలిపారు. తనకు పంచాయతీ సూపర్వైజర్ ఫోన్ చేసి పసలపూడి ప్రసాద్‌కు అనారోగ్యం వలన కళ్ళు తిరిగి పడిపోయాడని తెలిపారని వివరించారు. మృతుడు పసలపూడి ప్రసాద్ కాంట్రాక్ట్ కార్మికుడని ప్రభుత్వం నుంచి అందవలసిన అన్ని రకాల పథకాలు అందించేందుకు కృషి చేస్తానని, అలాగే ఎంపీడీవో, డిపిఓ, అధికారులకు ,రూరల్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని తగిన న్యాయం చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.నిరసనలో పసలపూడి శ్రీనివాస్, మారంపూడి వెంకన్న, పంచాయతీ కార్మికురాలు ధనలక్ష్మి, పంచాయతీ కార్మికులు, కుటుంబ సభ్యులు, పెద్ద ఎత్తున పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.

### బిల్డర్ బాబి ఆధ్వర్యంలో

# ఓట్ చోర్‌కు నిరసనగా సంతకాల సేకరణ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఓటర్ల జాబితా అవకతవకలపై కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్త నిరసనలో భాగంగా రాజమండ్రి సిటీ నియోజకవర్గంలో తూర్పు గోదావరిజిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బిల్డర్ బాబి ఆధ్వర్యంలో మంగళవారం సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా బిల్డర్ బాబి ఇంటింటికి వెళ్ళి సంతకాలు సేకరించారు.ఓట్ చోరీకి వ్యతిరేకంగా ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సంతకాలు పెట్టి ఈ కార్యక్రమానికి మద్దతు తెలుపుతున్నారు.ఈ సందర్భంగా బిల్డర్ బాబి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తరపున ఇలాంటి కార్యక్రమాలు చేసి ఓటు చోరీకి పాల్పడిన బీజేపీ తీరుపై నిరసన వ్యక్తం చేస్తూ ప్రజల తరపున పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### నైపుణ్య శిక్షణ కేంద్రంలో

# మెటీరియల్ పంపిణీ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక లాలాచెరువులో గల స్వర్ణాంధ్ర సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న బ్యూటిషన్, కుట్టు మరియు మగ్గం వర్క్ లలో శిక్షణ పొందుతున్న 72 మంది విద్యార్థినులకు ఉచితంగా మెటీరియల్ బహుకరించారు. సోమవారం మధ్యాహ్నం స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమ ప్రాంగణంలో గల నైపుణ్య శిక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమం లో సుమారు 36వేల రూపాయల విలువైన మెటీరియల్ ను విద్యార్థినులకు రాంబాబు అందించారు.ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ 80వ బ్యాచ్ ఉచిత శిక్షణా కార్యక్రమం ప్రారంభమైందని 45 రోజులు పాటు జరిగే ఈ శిక్షణలో బ్యూటిషన్ కోర్స్ తో పాటు కుట్టు మరియు మగ్గం వర్కులలో మహిళలకు ఉచిత శిక్షణ అందిస్తామన్నారు.ఆసక్తి గల మహిళలు స్వర్ణాంధ్ర ప్రాంగణానికి స్వయంగా వచ్చి చేరవచ్చు అన్నారు. శిక్షణా కాలంలో ఉచిత మెటీరియల్ తో పాటు మధ్యాహ్నం భోజనం శిక్షణానంతరం సర్టిఫికెట్ ఉచితంగా అందిస్తామ న్నారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాంబాబు కోరారు.ఇప్పటివరకు స్వర్ణాంధ్ర నైపుణ్య శిక్షణా కేంద్రం ద్వారా సుమారు 20వేలకు పైబడి మహిళలు ఉచితంగా శిక్షణ పొందారన్నారు.స్వర్ణాంధ్ర ద్వారా శిక్షణ పొందిన అనేకమంది ప్రభుత్వ పాఠశాలలలో కుట్టు టీచర్లు గాను అలాగే అనేకమంది స్వయం ఉపాధి అవకాశాల ద్వారా కుటుంబాలను పోషించుకుంటున్నారన్నారు.శిక్షణ సమయంలో వ్యక్తిత్వ వికాసం, పరిసరాల పరిశుభ్రత, కుటుంబ నిర్వహణ, ఆర్థిక భద్రతతో పాటు పలు సామాజిక అంశాలపై అవగాహన కల్పిస్తామన్నారు. వివిధ రంగాలలో నిష్ణాతులైన మహిళలను ఆహ్వానించి వారికి ప్రత్యేక పాఠాలు బోధిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో టీచర్ దివ్య, సింధు, మీరాకుమారి స్వర్ణాంధ్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ 2.0 సక్రమంగా అమలయ్యేలా చూడాలి : ఎమ్మెల్యే బండారు




**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌తో సామాన్యులకు మేలు తగ్గిన జీఎస్టీ సామాన్యులకు అందేలా చూడాలనే అవగాహన కార్యక్రమాలు తగ్గిన జిఎస్టి అమలు కాక, వినియోగదారులకు చేరకపోతే కఠిన చర్యలు కొత్తపేటలో జరిగిన జీఎస్టీ 2.0 అవగాహన సభలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌తో సామాన్యులకు మేలు జరుగుతుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. కొత్తపేట మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జీఎస్టీ2.0 అవగాహన సదస్సులో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు. సదస్సులో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ 2.0 పేద, మధ్యతరగతి వర్గాల పాలిట వరమన్నారు. రాష్ట్రానికి 8వేల కోట్ల ఆదాయం జిఎస్టి 2.0 వల్ల తగ్గుతుందని, అయితే ప్రజలు ఆ మేరకు లబ్ధి పొందుతారన్నారు. జీఎస్టీ 2.0 ప్రయోజనాలు ప్రజలకు చేరాలనే సదుద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా వేలాది సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.గతంలో అమల్లో ఉండే జీఎస్టిలో 5%, 8%, 12%, 18%, 28% వంటి ఐదు రకాల స్లాబులు ఉండేవని, ఇప్పుడు కేవలం 5%, 18% స్లాబులు మాత్రమే ఉన్నాయని తెలియజేశారు. అత్యధిక శాతంగా ఉన్న 28% పన్ను శ్లాబు పూర్తిగా ఎత్తివేయడం జరిగిందన్నారు. వ్యవసాయానికి సంబంధించి పాలు, పన్నీరు, డ్రిప్, బయో పెస్టిసైడ్స్, యంత్ర పరికరాలు వంటి వాటిపై పన్ను గణనీయంగా తగ్గిందని దానితో వాటి ధరలు భారీగా తగ్గాయని పేర్కొన్నారు. కృషి ట్రాక్టర్ మీద రూ.16,500 ధర తగ్గుతుందని తెలిపారు. టెలివిజన్ మీద రూ.3,500 నుంచి ఆ పైన ధరలు తగ్గుతున్నాయని తెలిపారు. చిన్నకార్ల మీద రూ.70వేల వరకూ ధరలు తగ్గుతున్నా యన్నారు. సెలూన్, బ్యూటీ ఇండస్ట్రీపై పన్నులు సైతం 5శాతానికి దిగివచ్చాయని తెలిపారు. సెలూన్లు, బ్యూటీపార్లర్లు, స్పాలు మొదలైనవాటిపై తగ్గిన పన్నుల వల్ల ఏడాదికి ఒక కుటుంబానికి రూ.8,500లు ఆదా అవుతుందన్నారు. మధ్యతరగతి కుటుంబీకుడు ఒక మోటారు సైకిల్ కొనుగోలు చేస్తే రూ.8వేల వరకూ ధర తగ్గుతుందన్నారు. ఇలా ప్రతీ వస్తువు మీద ధరలు తగ్గి వినియోగదారులు లాభపడుతున్నారని తెలిపారు. ప్రతీ ఒక్కరూ జీఎస్టీ2.0పై అవగాహన పెంచుకోవాలనేదే ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్దేశ్యమని ఆయన వ్యాఖ్యానించారు. సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ ఫలితాలు సామాన్యులకు చేరాలన్నారు. వినియోగదారులకు జీఎస్టీ 2.0 ఫలితాలు అందకుండా చేసినా,జిఎస్టి తగ్గింపు ధరలను ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. అధికారులు ఈ అంశాలపై నిఘా పెట్టి జిఎస్టి 2.0 సక్రమంగా అమలయ్యేలా చూడాలన్నారు ఈ కార్యక్రమంలో అధికారులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మండపేటలో కల్తీ మద్యం ఎక్కడ ఉంది...??

## కల్తీ మద్యం పాపం జగన్మోహన్ రెడ్డిదే కదా.. – అభివృద్ధి మీ కంటికి కానరావడం లేదా.. : ఎమ్మెల్యే వేగుళ్ళ సవాల్




**మండపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** కల్తీ మద్యం వ్యతిరేకంగా వైసీపీ నిరసనలు చేస్తున్న నేపథ్యంలో ఇక్కడి ప్రతిపక్ష నేత గా ఉన్న తోట త్రిమూర్తులు ఈ కల్తీ మద్యాన్ని ఎక్కడికక్కడ ఎందుకు అడ్డుకోవడం లేదని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ప్రశ్నించారు. మండపేట టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రం లో జరుగుతున్న అభివృద్ధి చూసి ఓర్వలేని తనంతో జగన్ పార్టీ గగ్గోలు పెడుతున్నారని దుయ్యబట్టారు. గూగుల్, ఏ ఐ లలో ఎక్కడ వెతికినా రాష్ట్రం అభివృద్ధిలో నెంబర్ వన్‌గా వస్తుందన్నారు. ఇది చూసి ఏం చేయాలో పాలు పోని ప్రతిపక్షం లేనిపోని ఆరోపణలు ప్రభుత్వం పై చేస్తుందన్నారు. ఈ మద్యం కేసు వెలికి తీసిందే తమ ప్రభుత్వం అని గుర్తు చేశారు.వైసిపి పార్టీ వారే కీలక సూత్రధారులనీ అంటున్నారని వాస్తవాలు సిట్ విచారణ లో వెల్లడి అవుతాయని పేర్కొన్నారు. ఏ పార్టీ వారు ఉన్నా వారిని ఉపేక్షించేది లేదన్నారు.కూటమి ప్రభుత్వం నిందితులను కఠినంగా శిక్షిస్తుందని పేర్కొన్నారు. మండపేట నియోజకవర్గంలో ఎక్కడైనా మద్యం కల్తీ ఉంటే రుజువు చేయాలని ఆయన సవాల్ చేశారు. కల్తీ పై వైసిపి అధిష్టానం చెప్పామన్నట్లు చెప్పడం ఎందుకని పేర్కొన్నారు. అసలు ఇక్కడ కల్తీ మద్యం ఉంటే అధికారులు, కలక్టర్లకు ఫిర్యాదు చేయవచ్చునని, లేకుంటే నిరసన చేయవచ్చు కదా అలాంటివి ఏమి లేకుండా పార్టీ చెప్పినట్లు తోలు బొమ్మలాటలా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. ఆయన ఒక సీనియర్ నాయకుడని ఇలా వ్యవహరించడం సరికాదని హితవు పలికారు. జగన్ మోహన్ రెడ్డి గతంలోనే కల్తీ మద్యం పాపం ఆ పార్టీ నాయకులు చేసిందేనని విమర్శించారు. జగన్ హయంలో ఈ బ్రాందీ తో వేలాది మంది మృతి చెందగా ఎందరో ఆసుపత్రులు పాలయ్యారనే విషయాన్ని గుర్తు చేశారు. అప్పట్లో దేశమంతా డిజిటల్ కరెన్సీ వైపు వెళితే జగన్ మద్యం షాపుల వద్ద ఆన్ లైన్ వద్దు నగదు ఇవ్వాలని చెప్పారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వమే మద్యం వ్యాపారం చేసి నకిలీ నీ అమ్మి జనం ధన, మాన ప్రాణాలు దోపిడీ చేసిన విషయం ప్రజలు మర్చిపోలేదని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చుంద్రు శ్రీ వర ప్రకాష్, నల్లమిల్లి వీర్రెడ్డి, పిల్లా తాతిలు, మచ్చా నాగు, వాదా ప్రసాద్ రావు లు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ సభను విజయవంతం చేయండి

## ఆహ్వాన కమిటీ కన్వీనర్, మంత్రి సబిత,రాష్ట్ర చైర్మన్ కుడుపూడి సత్తిబాబు పిలుపు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఈనెల 16వ తేదీన కర్నూలులో జరిగే జీఎస్టీ సమావేశంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పాల్గొననున్న నేపథ్యంలో సభను విజయవంతం చేయాలని ఆహ్వాన కమిటీ కన్వీనర్,ఏపీ బీసీ సంక్షేమ మంత్రి సబిత, కోకన్వీనర్, ఏపీ శెట్టి బలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు పిలుపునిచ్చారు. మోడీ పర్యటన ఏర్పాట్ల కోసం ఆలూరు నియోజకవర్గంలో ఆర్ అండ్ బి అతిథి గృహంలో మంగళవారం జరిగిన సన్నాహక సమావేశంలో తెలుగుదేశం,బిజెపి, జనసేన నాయకులతో కలిసి వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న దేశ ప్రధాని నరేంద్రమోడీ పర్యటన విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. జిఎస్టి ఫలాలు ప్రజలకు చేరువ కావాలని కోరారు.పండుగ వాతావరణం లో జీఎస్టీ సభ జరిగేందుకు వీలుగా అందరూ తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలూరు నియోజవర్గం ఇన్ చార్జ్ వైకుంఠ జ్యోతి,గంజి నాగరాజు,రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బుజ్జమ్మ , డైరెక్టర్లు తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఇరిగేషన్ చీఫ్ సెక్రెటరీని కలిసిన వేగుళ్ళ లీలాకృష్ణ



**మండపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్ర జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ వేగుళ్ళ లీలాకృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం విజయవాడలోని జలవనరుల శాఖ ప్రధాన కార్యాలయంలో ఆయనతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), జగ్గయ్యపేట నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), నందిగామ నియోజకవర్గ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఎన్.టి.ఆర్. జిల్లాలో నీటిపారుదల శాఖకు సంబంధించిన పలు పథకాలపై ఆయనతో చర్చించారు. వాటి సమస్యలను ఆయనకు వివరిస్తూ వినతిపత్రాన్ని అందజేశారు.

# విభజన హామీలు ఏమయ్యాయి...

## ప్రత్యేక హోదా ఎప్పుడు నుంచి అమలు చేస్తున్నారు కామన ప్రభాకరరావు



**మండపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం విభజన హామీలను మర్చిపోయిందని రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ కామన ప్రభాకరరావు అన్నారు. మండపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ కామన ప్రభాకరరావు మాట్లాడుతూ గత 12 సంవత్సరాల కిందట రాష్ట్రం విడిపోయినప్పుడు విభజన హామీ చట్టాల్లో పెట్టిన హామీలలో ప్రధానమైనది స్పెషల్ స్టేటస్ అన్నారు. కేంద్రం బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇవ్వలేదన్నారు. దానితోపాటు రాయలసీమ ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని చట్టంలో పెట్టినప్పటికీ నేటి కూడా మోడీ ప్రభుత్వం రాయలసీమ ఉత్తరాంధ్రప్రదేశ్‌కు ఇవ్వలేదనీ విమర్శించారు. ఈ నెల 16 న భారత ప్రధాని మోడీ కర్నూలు జిల్లాలో పర్యటిస్తున్న సందర్భంగా రాయలసీమ ప్యాకేజీని తక్షణం అమలు చేయమని కాంగ్రెస్ పార్టీ పరంగా డిమాండ్ చేశారు. మోడీ ఇప్పటివరకు ఎన్ని అబద్ధాలు ఆడినా ఆంధ్ర ప్రజలు కాబట్టి మోసం చేసిన పట్టించుకోలేదన్నారు. నేడు మోడి కర్నూలు వెళుతున్న సందర్భంగా తక్షణం రాయలసీమ ప్యాకేజీని అమలు చేయాలన్నారు. రాయలసీమ ప్రజలు దీనిపై స్పందించి ప్రధానమంత్రిని డిమాండ్ చేయలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం,జగన్ పార్టీ మోడీకి పూర్తి మద్దతు గా ఉన్నప్పటికీ రాష్ట్రానికి తీరని అన్యాయం చేస్తున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు.మోడీ ఇప్పటికైనా కళ్ళు తెరిచి రాష్ట్రానికి రాయలసీమ ప్యాకేజీని తక్షణ అమలు చేసే విధంగా మోడీ పై ఒత్తిడి తీసుకురావాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని, భాగస్వామి పార్టీల్ని డిమాండ్ చేశారు. తక్షణం రాష్ట్రానికి రావలసిన విభజన హామీలను అమలు చేయాలని నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు.

# కలెక్టరేట్లో ఎంఎస్ఎంఈ వర్క్ షాప్ ప్రారంభించిన కలెక్టర్




**అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** వెండర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ద్వారా చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఉత్పత్తులకు భద్రతగా సమర్థంగా ఉత్తమ మార్కెట్ లింకేజ్, సప్లయ్ చైన్ భాగస్వామ్యం, పబ్లిక్ ప్రోక్యూర్మెంట్ చట్రంలో పాలుపంచుకునే అవకాశాలను పెంపొందించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ పేర్కొన్నారు మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా పరిశ్రమల కేంద్రం సెంటర్ ఫర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ విభాగం సంయుక్తంగా ఎంఎస్ఎంఈ ఉత్పత్తుల కొనుగోలు దారులు ఉత్పత్తి దారులతో రెండు రోజులు పాటు నిర్వ హించనున్న వర్క్ షాప్ ను ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పెద్ద సంస్థలు, కేంద్ర రాష్ట్ర పబ్లిక్ సెక్టార్ యూనిట్లతో ప్రత్యక్ష సంబంధాలు కల్పించడం సరఫరాదార్ల నైపుణ్యాలను, సామర్థ్యాన్ని పెంపొందించడం ద్వారా సరఫరా గొలుసులో వినూత్నత, నాణ్యత, ఆదా యాన్ని మెరుగుపరిచేందుకు ఈ వర్క్ షాప్ ఉపకరిస్తుంద న్నారు.మార్కెట్ యాక్సెస్ వ్యాపార అవకాశాలపై అవ గాహన కల్పించడం, సంప్ర దాయ ప్రదర్శనలు, ఈ ఎగ్జి బిషన్లు నిర్వహించడం ద్వారా చిన్న వ్యాపారం ఉత్పత్తుల ప్రదర్శన అమలు విధానం జిల్లా స్థాయిలో వెండర్స్ డెవలప్మెంట్ ప్రోగ్రాం లు జాతీయ స్థాయిలో పెద్ద సంస్థలు, ప్రభుత్వ విభా గాలు గణనీయంగా పాల్గొని ఉత్పత్తి కొనుగోలుదారుల కు మరింత ఊతాన్ని అంది స్తా యన్నారు. సాంకేతిక శాఖ డిప్యూటీ డైరెక్టర్ వెంకటకృష్ణ మాట్లాడుతూ ఉత్పత్తి కొను గోలు సంస్థల మధ్య ప్రత్యక్ష భేటీల నిర్వహణ ద్వారా సత్సంబంధాలు బలపడి వ్యాపార అభివృద్ధికి మార్గం సుగమ%శీ% అవుతుందన్నారు బలహీన వర్గాల మహిళా వ్యాపారులకు ప్రత్యేక ప్రోత్సాహాల కార్యక్రమాలు ఉన్నాయ న్నారు పబ్లిక్ ప్రోక్యూర్మెంట్‌లో భాగ స్వామ్యం పెరుగుతుందన్నారు ఇన్నోవేషన్, ట్రైనింగ్, కొత్త టెక్నాలజీ పరిచయం ద్వారా ఎంటర్‌ప్రైజ్ అభివృద్ధి పోటీ సామర్థ్యం పెరుగుతుంద న్నారు .ర్యాంపు వంటి ప్రోగ్రాముల ద్వారా గణనీ యంగా నిధులు మంజూరు మంజూరు అవు తాయని, మార్కెట్ లింకేజ్, స్కిల్ డెవలప్ మెంట్, అదనపు శిక్షణలు వె%శీ%డర్స్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో భాగంగా ఉంటా యన్నారు ఎంఎస్ ఎంఈ లకు ప్రజా, ప్రైవేట్ రంగాల్లో ఆవిష్కరణలు, బిజినెస్ చాన్స్‌లు. మహిళలు, ఎస్సీ ఎస్టీ ఔత్సాహిక పారిశ్రా మిక వేత్తలకు ప్రోత్సాహక కార్యక్రమాలు ఉన్నాయ న్నారు.నూతనంగా వస్తున్న వ్యాపార అవకాశాలు తీసుకురావడంలో, ఎమ్మెస్ ఎం ఇ లు వివరణాత్మక భాగ స్వామ్యంతో సపోర్ట్ చేసే విధానం ఉందన్నారు ఈ విధంగా, వెండర్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ప్రధానంగా ఎమ్మెస్ ఎం ఈ లను మరింత సమర్థ వంతంగా, పోటీగా మార్చ డం, మార్కెట్ యాక్సెస్ పెంచడం కోసం రూపొందిం చబడింద న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్ర మల కేంద్రం జనరల్ మేనేజర్ అరుణ సహాయ సంచాలకులు శివరాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల వ్యసనంతో, జీవితం సర్వనాశనం

## జీవన విధానాన్ని చెరచడమే కాక, కుటుంబానికి, సమాజానికి ప్రమాదకరంగా మారతుంది

## రాయవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమం

## విద్యార్థులకు పలు సూచనలు చేసిన ఈస్ట్ వైల్ ఈగల్ ఇన్స్పెక్టర్ పి.వి సూర్యమోహన్‌రావు




**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** మాదక ద్రవ్యాల మత్తు మానవ జీవన విధానాన్ని చెరచడమే కాక, కుటుంబానికి, సమాజానికి ప్రమాదకరంగా మారతుందని తూర్పుగోదావరి జిల్లా, ఈస్ట్ వైల్ ఈగల్ ఇన్స్పెక్టర్ పి.వి సూర్య మోహన్ రావు పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండల కేంద్రమైన రాయవరంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎం.రామారావు అధ్యక్షతన డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొలుత ప్రారంభం పలుకులు గా కళాశాల ప్రిన్సిపల్ రామారావు మాట్లాడుతూ విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంపొందించడంలో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని, విద్యార్థులు డ్రగ్స్ పట్ల అవగాహన కలిగి దూరంగా ఉండాలని వివరించారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన ఈస్ట్ వైల్ ఈగల్ ఇన్స్పెక్టర్ పి.వి సూర్య మోహన్ రావు మాట్లాడుతూ మాదకద్రవ్యాల మత్తు మానవ ఆరోగ్యానికే కాకుండా కుటుంబానికి, సమాజానికి కూడా ప్రమాదకరమని, ఒక్కసారి మత్తు పదార్థాలకు అలవాటు పడితే, జీవితం మరింత భయంకరంగా మారి,చీకటిలో మునిగి పోతుందన్నారు. నేటి యువతే, రేపటి సమాజ భవిష్యత్తు కనుక విద్యార్థులు డ్రగ్స్ వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండి, క్రమశిక్షణతో, సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆయన సూచించారు. మాదక ద్రవ్యాల వాడకంతో శారీరక, మానసిక ఆరోగ్యం పాడవుతుందని, జీవితమే సర్వ నాశనం అవుతుందని, పలు ఉదాహరణలను,సామాజిక దుష్ప్రభావాలను వివరిస్తూ, ఉత్తమ పౌరులుగా ఎదగాలని వివరించారు. విద్యార్థులతో మాట్లాడుతూ వారి సందేహాలకు సమాధానాలను చెప్పి ప్రోత్సహించారు.అనంతరం సందర్భంలో ఆయన, విద్యార్థుల నుండి డ్రగ్స్ వాడకానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించి, మాదకద్రవ్యాల గూర్చిన సమాచారం ఏదైనా ఉంటే 1972 నంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి ఈగల్ టీం అధికారులు,కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# మూడు జిల్లాల పరిధిలోని స్కౌట్, టీచర్స్‌కు శిక్షణా కార్యక్రమం

## తూర్పుగోదావరి, కాకినాడ, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాల స్కౌట్స్, టీచర్స్‌కు శిక్షణ

## రావులపాలెంలో అక్టోబర్ 23 నుండి 29వ తేది వరకూ శిక్షణా కార్యక్రమం

## పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసి, శిక్షణా వివరాలు వెల్లడించిన ఏఎంవో రాంబాబు



**రావులపాలెం, విశ్వంవాయిస్ న్యూస్ :** భారత్ స్కౌట్స్,టీచర్స్‌కు రావులపాలెం బాలుర ఉన్నత పాఠశాలలో అక్టోబర్ 23 నుండి 29వ తేది వరకు శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సమగ్ర శిక్షా ఏఎంవో, స్కౌట్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి పి.రాంబాబు తెలిపారు. రావులపాలెం బాలుర ఉన్నత పాఠశాలను ఆయన మంగళవారం సందర్శించి, అక్కడ జరుగుతున్న సెల్ఫ్ అసెస్మెంట్%-%2 పరీక్షల నిర్వహణ తీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఎంవో రాంబాబు మాట్లాడుతూ తూర్పుగోదావరి, కాకినాడ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాల పరిధిలోని పీఎంశ్రీ పాఠశాలల స్కౌట్ టీచర్స్‌కు బేసిక్, అడ్వాన్స్ కోర్సులకు సంబంధించిన శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.ఈ మేరకు భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ రాష్ట్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడినట్లు ఆయన తెలిపారు. మూడు జిల్లాలకు చెందిన 88 పీఎంశ్రీ పాఠశాలలకు సంబంధించిన స్కౌట్ టీచర్లు ట్రైనింగ్‌కు హాజరవుతారన్నారు. రెసిడెన్షియల్ విధానంలో ట్రైనింగ్ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ట్రైనింగ్ కు అవసరమైన ఏర్పాట్లను పాఠశాల హెచ్‌ఎం జానకీ దేవి తో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన సెల్ఫ్ అసెస్మెంట్ పరీక్షల నిర్వహణను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

### పశువుల దాన సరసరాకై సంబంధిత అధికారులతో
# సమీక్షించిన కలెక్టర్ మహేష్



అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్ : పాడి పరిశ్రమ అభివృద్ధికి పోషక విలువలు కలిగిన ప్రోటీన్ టోటల్ మిక్సర్ రేషన్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ద్వారా అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ వెల్లడించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారులు జిల్లా సహకార శాఖ సిబ్బందితో సంయుక్తంగా సమావేశం నిర్వహించి పాల దిగుబడిని పెంచే దిశగా మిక్స్ దానా సరఫ రాకై కార్యాచరణపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోనసీమ జి ల్లాలో పాడి పరిశ్రమ అభి వృద్ధికై ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ద్వారా మిశ్రమ దానాను లాభాపేక్ష లేకుండా రైతులకు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు ముందుగా సంఘాల పరిధిలో గేదెల యూనిట్లను గుర్తించి ఆ ప్రకారం ముందుగా కంపెనీల ద్వారా ఎంపిక చేసిన టెండర్లకు అనుగుణంగా దానాలు ఆయా సహకార సంఘాలకు సరఫరా చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు అక్కడినుంచి పాడి రైతులు కొనుగోలు చేసుకుని తమ పశువులకు పోషక విలు వలు కలిగిన దానాను అందించి అధిక పాల దిగుబడిని పొందేలా కృషి చేస్తున్నట్లు వెల్లడించారు వ్యవసాయ యాంత్రీకరణ వచ్చిన తర్వాత పాడిప రిశ్రమ అభివృద్ధి కుంటుప డిందన్నారు. ఈ యంత్రాల కోత వల్ల ఎండు గడ్డి దొరకని పరిస్థితి ఏర్పడి పాడి రైతు లు పశు గ్రాసం కోసం ఇబ్బం దులు పడుతున్నారన్నారు. అధిక ధరను హెచ్చించి కొనుగోలు చేయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఈ నేప థ్యంలో పాడి పరిశ్రమ అభివృద్ధికి జిల్లా యం త్రాంగం ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు జిల్లాలో పాడి రైతులకు తక్కువ ధరలకు పాడి రైతులకు దాణాను అందిం చే దిశగా వ్యవసాయ సహ కార సహకార పరపతి సంఘాలు (ఫ్యాక్స్) ద్వారా లాభాపేక్ష లేకుండా సరస మైన ధరకు సరఫరా చేసేం దుకు కృషి చేస్తున్నామన్నా రు. గోదావరి వరదలు, తుఫాన్ల సమయంలో పాడి రైతులు ఇబ్బందుల సమ స్యలను పశు సంవర్ధకశాఖ అధికారులతో పలు మార్లు జిల్లా యంత్రాంగం దృష్టికి తేవడం జరిగింద న్నారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ వారు తక్కువ ధరకు నాణ్యమైన పశు దాణాను ఏ విధంగా అందించగలమ నే దానిపై పలు మార్లు చర్చ లు జరిపారన్నారు. తాజా గా పశుదాణాను తయారు చేసే సంస్థలతో మాట్లాడి తక్కువ ధరకు నాణ్యమైన పశు దాణాను పాడి రైతుల కు అందించేలా ఒప్పందం చేసుకుని తగిన ఏర్పాట్లు చేస్తున్నారన్నారు ఇప్పటికే రైతాంగానికి ఆర్థిక పరమైన సేవలందించే సొసైటీల ద్వా రా ఎరువుల విక్రయాలు జరుగుతున్నా యని ఆ సొసైటీల ద్వారానే పశు దాణాను కూడా పాడి రైతులకు అందుబాటులోకి తేవాలన్నదే తమ ఉద్దేశ్యం అన్నారు దీనిపై సహకార సంఘ ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించా మన్నారు. జిల్లా లో పైలట్ ప్రాజెక్టుగా ఏడు నియోజక వర్గాల పరిధిలో తొమ్మిది ప్రాథమిక వ్యవ సాయ సహకార పరపతి సంఘా లలో సంబంధిత దాణా తయారీ పరి శ్రమలతో ఇప్పటికే సంప్రదింపులు పెరిగాయన్నారు జిల్లావ్యా ప్తంగా ఎరువులు అధికంగా విక్రయించే 9 సొసైటీల ద్వారా దాణాను కూడా విక్రయించాలని నిర్ణయిం చారన్నారు. ఈమేరకు మొదటి దశలో ఏడు నియోజకవర్గాల్లోని 9 సొసైటీల్లో పశుదాణాను ఏర్పాటుచేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసా మన్నారు. సమీకృత దాణాతో పాల ఉత్పత్తి గణనీయంగా పెరుగుతుం దని పాడి పరిశ్రమ అభివృద్ధికి జిల్లా కలెక్టర్ కొత్త ఆలోచన ఫలించే విధంగా చర్చలు జరిగా యన్నారు. సమీకృత దాణాలో అన్ని రకాల మిటమిన్లతో కూడిన పదార్థాలు ఉంటాయన్నా రు. 8 లీటర్లు నుంచి 10 లీటర్ల పాలిచ్చే పశువులు సమీ కృత దాణా రోజుకు 2 కిలోలు చొప్పున పెడితే సుమారు లీటరు నుంచి అరలీటరు వరకు పాలు. పెరిగే అవకాశం ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అధికారి వెంకట్రావు డిడి కే మూర్తి, ఏడి ఉమా మహేశ్వర్ రెడ్డి సహకార సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద ఘటనపై రాజకీయాలు తగవు : ఎమ్మెల్యే వేగుళ్ళ




మండపేట, విశ్వం వాయిస్ న్యూస్ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండల కేంద్రమైన రాయవరం గ్రామ శివారులో గణపతి ఫైర్ వర్క్స్ బాణాసంచా తయారీ కర్మాగారం లో జరిగిన భారీ విస్ఫోటనం ఘటన దురదృష్టమని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు. మండపేట లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఘటన జరిగిన వెంటనే రాష్ట్ర హెూం మంత్రి అనిత గంటల వ్యవధిలో ఘటన స్థలానికి విచ్చేసి, ఉన్నత స్థాయి విచారణకు ఆదేశాలు జారీ చేశారన్నారు. త్వరలోనే బాధిత కుటుంబాలకు పరిహారం అందుతుందని, బాధిత కుటుంబ సభ్యులను కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని స్పష్టం చేశారు. ఈ ఘటనను రాజకీయాలు చేయొద్దని హితవు పలికారు. ఈ సమావేశంలో మాజీ మునిసిపల్ చైర్మన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్, నల్లమిల్లి వీర్రెడ్డి, పిల్లా తాతిలు, మచ్చా నాగు, వాదా ప్రసాద్ రావు లు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలపై ఉంటే నోడల్ అధికారికి తెలియచేయండి

### సెంట్రలైజ్డ్ టోల్ ఫ్రీ నెంబర్ - 1912 కాల్ చేయండి

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ : విద్యుత్ సంస్థ నందు జరుగుతున్న సమ్మె కారణంగా తూర్పు ప్రాంత విద్యుత్ సంస్థ,జిల్లానందు విద్యుత్ సరఫరా నిరంతరాయంగా 24/7 ప్రత్యేకమయిన ఏర్పాట్లు చేయబడినవని సూపరింటెండింగ్ ఇంజనీర్ కే.తిలక్ కుమార్ ఓ ప్రకటనలో తెలియ పరిచారు.

APEPDCL Eastern Power Distribution Company of A.P. Ltd
ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ

ఎటువంటి ఇబ్బందులు ఎదురయినను విద్యుత్ శాఖ వారికీ తెలియపరచవలెను. విద్యుత్ శాఖ ప్రత్యేకమైన నోడల్ ఆఫీసర్లను నియమించడమయినది. సెంట్రలైజ్డ్ టోల్ ఫ్రీ నెంబర్ -1912, జిల్లా స్థాయి కంట్రోల్ రూము నంబర్స్ రాజమహేంద్రవరం - 0883 -2463354,7382299960. డివిజన్ స్థాయి కంట్రోల్ రూము నంబర్స్ రాజమహేంద్రవరం టౌన్ 9490610093,రాజమహేంద్రవరం రూరల్ 9493178862, నిడదవోలు 8332973595, సూపరింటెండింగ్ ఇంజనీర్,ఆపరేషన్ సర్కిల్, రాజమహేంద్రవరం, 9440812583. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, టెక్నికల్,సర్కిల్ ఆఫీస్, రాజమహేంద్రవరం, 9440812584. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ , ఆపరేషన్ డివిజన్, రాజమహేంద్రవరం టౌన్, 9440812585. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ , ఆపరేషన్ డివిజన్, రాజమహేంద్రవరం రూరల్, 7382585487. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ , ఆపరేషన్ డివిజన్, నిడదవోలు, 9440812706. ఆపరేషన్ రాజమహేంద్రవరం ఏపిఈపిడీసీఎల్ పర్యవేక్షక ఇంజనీర్ వారు ఒక ప్రకటనలో తెలిపారు.

## పినిపే శ్రీకాంత్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన వింగ్ సెక్రటరీలు



అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్ : రాష్ట్ర సోషల్ మీడియా వింగ్ సెక్రటరీగా రాష్ట్ర బూత్ కమిటీ వింగ్ సెక్రటరీగా నియమితులైన సందర్భంగా మంగళవారం భట్నవిల్లి, పార్లి మెంట్ కో-ఆర్డినేటర్ పినిపే విశ్వరూప్, నివాసం వద్ద అమలాపురం నియోజకవర్గ కో-ఆర్డినేటర్ డా:పినిపే శ్రీకాంత్‌ని మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన ఉండ్రు బాబ్జీ, ఉండ్రు వెంకటేష్, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, మండల-గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త నేతలు వద్దు బాబూ.. ఎమ్మెల్యేల గగ్గోలు.. !



ఉన్నవారితోనే వేగలేక పోతున్నామని కొత్తవారిని పార్టీలోకి చేర్చుకోవద్దని టిడిపిలో కొందరు ఎమ్మెల్యేలు చెబుతున్న విషయం ఆసక్తిగా మారింది. ఇటీవల సీఎం చంద్రబాబు వైసీపీలో ఉంటే ఎలాంటి ప్రయోజనం ఉండదని అది అంతరించిపోయే పార్టీ అని చెప్పుకొచ్చారు. ఆ పార్టీలో ఉన్న నాయకులు ముందుగానే విధానాలను మార్చుకుని, మెరుగైన మార్గంలో ప్రయాణం చేయాలని కూడా ఓ సభలో సూచించారు. ముఖ్యంగా విజయవాడలో జరిగిన ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమంలో మాట్లాడిన సీఎం చంద్రబాబు వైసీపీ నాయకులను ఉద్దేశించి పరోక్షంగా వ్యాఖ్యలు చేశారు. అంతరించిపోయే పార్టీలో ఉన్నవారు ఇప్పుడే కళ్ళు తెరవాలని, రాక్షసుడు దగ్గర ఉంటే మంచి వాళ్ళు కూడా అలాగే మారిపోయే ప్రమాదం ఉందని.. వారిపై రాక్షసులు అనే ముద్ర పడుతుందని కూడా ఆయన వ్యాఖ్యానించారు. దీంతో వైసీపీ నుంచి వచ్చే వారికి టిడిపి రెడ్ కార్పెట్ పరుస్తుందన్న వాదన వినిపించింది. నిజానికి గత ఎన్నికల అనంతరం చాలామంది నాయకులను టిడిపి అలాగే జనసేనలో చేర్చుకున్నారు. కానీ ఆ తర్వాత కొన్నిచోట్ల వివాదాలు తలెత్తయి. వీటిలో వైసిపి నుంచి వచ్చి టిడిపిలో చేరిన వారి పాత్ర ఉందని గ్రహించారు. దీంతో చంద్రబాబు ఇక పార్టీలోకి ఎవరిని తీసుకునేది లేదని స్పష్టం చేశారు. కానీ మారుతున్న పరిణామాలు, వైసీపీ బలం పుంజుకుంటుందన్న వాదన వస్తున్న క్రమంలో తిరిగి వైసిపి నుంచి నాయకులు చేర్చుకోవాలని ఆయన భావిస్తున్నట్టుగా సంకేతాలు అయితే ఇచ్చారు. ఈ క్రమంలో కొన్నిచోట్ల స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను పార్టీలోకి చేర్చుకుంటున్నారు. ఇదిలా ఉంటే ఎమ్మెల్యేల స్థాయిలో మాత్రం నాయకులు గగ్గోలు పెడుతున్నారు. ఇప్పటికే వైసిపి నుంచి వచ్చిన వారితో తాము వేగలేకపోతున్నామని, వారు తమతో కలిసి పని చేయకపోగా తమ ప్రతిష్ట దెబ్బతినేలాగా, తమ పేరు దెబ్బతినేలాగా వ్యవహరిస్తున్నారని చెబుతున్నారు. ఇటీవల బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ.. ఇతర పార్టీల నుంచి వచ్చిన వారు పార్టీకి నష్టం చేకూరుస్తున్నారని అన్నారు. సుదీర్ఘకాలంగా పార్టీలో ఉన్న తమకు ప్రాధాన్యం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిణామాల క్రమంలో అటు రాయలసీమ జిల్లాల్లోనూ ఇదే మాట వినిపిస్తోంది. ఇతర పార్టీల నుంచి తీసుకొచ్చి పార్టీలో చేర్చుకున్న వారే పార్టీకి భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తున్నారని చెబుతున్నారు. దీంతో ఇప్పుడు కొత్తవారిని చేర్చుకోవాలా వద్దా అనే విషయంపై సీఎం చంద్రబాబు ఆలోచనలో పడుతున్నట్టు తెలుస్తోంది. మరోవైపు స్థానిక సంస్థల ఎన్నికలకు రంగం సిద్ధమైంది. దీంతో పలువురు నాయకులను పార్టీలోకి చేర్చుకోవడం ద్వారా వైసీపీకి షాక్ ఇవ్వాలనేది టిడిపి నాయకుల వాదన. కానీ ఎమ్మెల్యేలు ఈ విషయంలో వద్దనే సమాధానం చెబుతున్నారు. దీనివల్ల పార్టీ ప్రతిష్టకు భంగం కలుగుతుందని అంటున్నారు. ఈ నేపథ్యంలో చంద్రబాబు ఏం చేస్తారు అసలు వైసీపీ నుంచి తీసుకోవాల్సిన అవసరం ఉందా లేదా అనేది వేచి చూడాలి.

# అమెరికా తర్వాత విశాఖనే..

### గూగుల్ రాకతో ఏపీ రాత మారనుందా..?




ఆంధ్రప్రదేశ్ ఐటీ రంగ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన చారిత్రక ఘట్టం నమోదైంది. ప్రపంచ దిగ్గజ సంస్థ గూగుల్ , భారతదేశంలోనే అత్యంత భారీ పెట్టుబడిని ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో పెట్టనుంది. విశాఖలో 1 గిగావాట్ సామర్థ్యం గల హైపర్‌స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటు కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గూగుల్‌తో చారిత్రక ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే, వైజాగ్ 'ఏఐ సిటీ' గా రూపుదిద్దుకునే దిశగా ఇది కీలక అడుగుగా నిలవనుంది. గూగుల్ అతిపెద్ద పెట్టుబడి: ఏపీకి చారిత్రక రోజు న్యూ ఢిల్లీలోని తాజ్‌మాన్‌సింగ్ హెూటల్‌లో జరిగిన ఈ ఒప్పంద కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర ఐటీ మంత్రి అశ్వినీ వైష్ణవ్, రాష్ట్ర ఐటీ మంత్రి నారా లోకేశ్ సహా గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్ వంటి ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్ మాట్లాడుతూ "అమెరికా వెలుపల గూగుల్ చేస్తున్న అతి పెద్ద పెట్టుబడి ఇదే. విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటు ద్వారా భారత్‌లో టెక్నాలజీ మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తున్నాం. జెమినీ-ఏఐతోపాటు గూగుల్ క్లౌడ్ అందించే ప్రపంచ స్థాయి సేవలు ఈ కేంద్రం ద్వారా అందుబాటులోకి వస్తాయి. దీని ద్వారా భారతదేశం నుంచి ప్రపంచ స్థాయి ఏఐ నిపుణులు వెలువడే అవకాశం ఉంది," అని పేర్కొన్నారు. ఇది విశాఖ నుంచి గ్లోబల్ కనెక్టివిటీని మరింత పెంచుతుందని తెలిపారు. రూ. 1.25 లక్షల కోట్ల పెట్టుబడి, భారీ ఉద్యోగాలు గూగుల్ ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు కోసం ఏకంగా 15 బిలియన్ అమెరికన్ డాలర్లు (సుమారు రూ.1.25 లక్షల కోట్లు) పెట్టుబడి పెట్టనుంది. ఇది ఆసియా ఖండంలో ఆ సంస్థ ఏర్పాటు చేస్తున్న అతి పెద్ద ప్రాజెక్టుగా నిలవనుంది. ఈ డేటా సెంటర్ 2028-32 మధ్య పూర్తిస్థాయిలో కార్యకలాపాలు ప్రారంభించనుంది. రాష్ట్ర ప్రభుత్వం అంచనాల ప్రకారం, ఈ భారీ ప్రాజెక్టు ద్వారా ఏటా రూ.10,518 కోట్లు రాష్ట్ర స్థూల ఉత్పత్తికి తోడ్పాటు లభిస్తుంది. సుమారు 1.88 లక్షల ఉద్యోగాలు (నేరుగా, పరోక్షంగా) సృష్టికావచ్చని అంచనా. గూగుల్ క్లౌడ్ ఆధారిత సేవల ద్వారా ఐదేళ్లలో రూ.47,720 కోట్ల ఉత్పాదకత పెరుగుతుందని భావిస్తున్నారు. గ్లోబల్ టెక్ మ్యాప్‌లో బలమైన స్థానం రాష్ట్ర ఐటీ మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ "టెక్నాలజీ ప్రపంచంలో ఇది ఏపీకి చరిత్రాత్మక రోజు. విశాఖలో గూగుల్ అడుగుపెట్టడం, డిజిటల్ ఇన్నోవేషన్ రంగానికి కొత్త శకం. ఏపీని గ్లోబల్ టెక్ మ్యాప్‌లో బలంగా నిలబెట్టే మైలురాయి ఇది" అన్నారు. విజనరీ నాయకుడు చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం మరిన్ని ప్రాజెక్టులు ఆకర్షిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో మరిన్ని టెక్, డిజిటల్ ప్రాజెక్టులు త్వరలో రాష్ట్రానికి రానున్నాయని తెలిపారు. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుతో ఆంధ్రప్రదేశ్, ముఖ్యంగా విశాఖపట్నం, భారతదేశ టెక్నాలజీ కేంద్రంగా మారేందుకు బలమైన పునాది పడింది. అమెరికా వెలుపల అతిపెద్ద పెట్టుబడిని ఆకర్షించడంతో, ఏపీ ఇకపై ప్రపంచ టెక్నాలజీ దిగ్గజాల దృష్టిని మరింతగా ఆకర్షించనుంది. గూగుల్ విశాఖ డేటా సెంటర్ ముఖ్య సాంకేతిక, ఆర్థిక వివరాలు విశాఖపట్నంలో ఏర్పాటు కానున్న గూగుల్ డేటా సెంటర్ ప్రాజెక్ట్ ఆసియాలోనే అతిపెద్ద హైపర్‌స్కేల్ డేటా సెంటర్ క్లస్టర్‌గా రూపొందనుంది. పెట్టుబడి అంచనాలలో US$6 బిలియన్ల నుండి US$15 బిలియన్ల వరకు వివిధ నివేదికలు ఉన్నాయి. US$15 బిలియన్ల అనేది ఎయిర్‌టెల్‌తో భాగస్వామ్యం సహా 5 సంవత్సరాల మల్టీ-ఫేజ్ ఇన్వెస్ట్‌మెంట్‌గా తెలుస్తోంది. లి సాంకేతిక - మౌలిక సదుపాయాలు ఈ క్లస్టర్‌కు ఉమ్మడిగా సుమారు 2100 మెగావాట్ల విద్యుత్ అవసరం ఉంటుందని అంచనా. గూగుల్ ఈ డేటా సెంటర్ కోసం పునరుత్పాదక విద్యుత్‌ను వినియోగించాలని నిర్ణయించింది. దీనికోసం ప్రత్యేక విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణానికి సుమారు 20,000 కోట్లు ఖర్చు చేయనుంది. సముద్రపు అలల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసే చిన్న హైడ్రో ప్రాజెక్టుల ఏర్పాటుకు కూడా అవకాశం ఉంది. డేటా సెంటర్ కూలింగ్ కోసం భారీగా నీరు అవసరం. సాగరతీరం కావడం వలన, కూలింగ్‌కు విశాఖ అనుకూలమైన ప్రదేశంగా గూగుల్ ఎంపిక చేసుకుంది. అంతర్జాతీయ బ్యాండ్‌విడ్త్‌ను పెంచేందుకు 3 సబ్‌మెరైన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసి డేటా సెంటర్‌ను అనుసంధానించనుంది. ముంబైలోని పియరింగ్, క్యాచీ సర్వర్ల నుంచి డార్క్ ఫైబర్ ద్వారా కేబుల్ తీసుకోవడం సులువు అవుతుంది. గూగుల్ క్లౌడ్, సెర్చ్, యూట్యూబ్, జెమినీ-ఏఐ వంటి అత్యంత డిమాండ్ ఉన్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వర్క్‌లోడ్‌లను నిర్వహించడానికి ఈ కేంద్రం ఉపయోగపడుతుంది. ప్రాజెక్ట్ కాలక్రమం (అంచనా) గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్ ఇన్ఫోటెక్ ఇండియా లిమిటెడ్ సమర్పించిన ప్రతిపాదన ప్రకారం అంచనా వేసిన పనుల కాలక్రమం మార్చి 2026 నాటికి అనుమతులు లభిస్తే మొదటి దశ పూర్తి చేయడానికి నిర్మాణ ప్రారంభం అయిన 2.5 సంవత్సరాలలో చేస్తారు.. జూలై 2028 నాటికి లేదా 2028-2032 మధ్య పూర్తిస్థాయిలో కార్యకలాపాల ప్రారంభిస్తారు. ఈ ప్రాజెక్టు పురోగతిని, ముఖ్యంగా భూసేకరణ పనుల పురోగతిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు.

# నకిలీ మద్యం కలకలం వేళ... మిథున్ రెడ్డి నివాసాల్లో సిట్ సోదాలు



వైఎస్సార్సీపీ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని ఏపీ ప్రత్యేక దర్యాప్తు టీమ్ (సిట్) వదలడం లేదు. ఆ పార్టీ అధికారంలో ఉన్న ప్పుడు మద్యం విధానంలో కీలక పాత్ర పోషించారనే ఆరోపణలతో మిథున్ రెడ్డిని అరెస్టు చేసి 70 రోజులకు పైగా జైల్లో ఉంచారు. మధ్యలో ఉప రాష్ట్రపతి ఎన్నికకు, ఆ తర్వాత రెగ్యులర్ బెయిల్ రావడంతో కొద్ది రోజుల కిందట మిథున్ బయటకు వచ్చారు. ఈ క్రమంలో బెయిల్ మంజూరు సందర్భంగా ఏపీ హైకోర్టు చేసిన తీవ్ర వ్యాఖ్యలను వైఎస్సార్సీపీకి పెద్ద బలం ఇచ్చాయి. కొన్ని రోజులుగా స్తబ్ధుగా ఉన్న ఏపీ సిట్... ఉరుము లేని పిడుగులా.. నిను వీడని నీడను నేను అన్నట్లుగా మంగళ వారం మిథున్ రెడ్డికి చెందిన హైదరాబాద్ కొండాపూర్ కార్యాలయం, ఫిలింనగర్ ప్రశాసన్ నగర్, యూసుఫ్ గూడ గాయత్రీహిల్స్ నివాసాల్లో తనిఖీలు చేపట్టింది. నాలుగు టీమ్ లు.. రెండుచోట్ల మిథున్ రెడ్డికి చెందిన హైదరాబాద్, బెంగళూ రుల్లోని నివాసాలు, కార్యాలయాల్లో ఈ తనిఖీలు సాగుతున్నాయి. నాలుగు టీమ్ లు ఇందులో పాల్గొంటున్నాయి. ఈ క్రమంలో మిథున్ రెడ్డి కుటుంబ సభ్యులు, నివాసాలు, కార్యాలయాల్లో పనిచేసేవారిని ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. సహజంగానే జరిగినట్లు తమకు కావాల్సిన పేపర్లను స్వాధీనం చేసుకున్నారనే వార్తలు వస్తున్నాయి. నాలుగో నిందితుడు.. ఏపీలో వైఎస్సార్సీపీ హయాంలో మద్యం విధానంలో రూ.3 వేల కోట్లకు పైగా అవినీతి, అక్రమాలు జరిగాయంటూ కూటమి ప్రభుత్వం వచ్చాక కేసులు నమోదుచేసింది. ఇందులో మిథున్ రెడ్డి ఏ4గా ఉన్నారు. ఈ మేరకు అరెస్టు చేయగా 71 రోజులు రాజమహేం ద్రవరం సెంట్రల్ జైల్లో జ్యుడీషియల్ రిమాండ్ లో ఉన్నారు. అయితే, విడుదలైన వెంటనే వైఎస్సార్సీపీ అనంతపురం, శ్రీసత్యసాయి, నెల్లూరు జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్ గా తిరిగి నియమితులు అయ్యారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశాలకు హాజరయ్యే భారత ప్రతినిధుల్లో ఒకరిగా మిథున్ రెడ్డిని ఎంపిక చేసింది. అటు నకిలీ మద్యం.. ఇటు సిట్ సోదాలు ఏపీలో ప్రస్తుతం నకిలీ మద్యం కలకలం రేపుతోంది. టీడీపీ తరఫున గత ఎన్నికల్లో తంబళ్లపల్లె నుంచి పోటీ చేసిన జయచంద్రారెడ్డి, టీడీపీకే చెందిన సురేంద్రనాయుడుతో పాటు జనార్ధనరావు దీనివెనుక ఉన్నారని ఆరోపణలు వస్తున్నాయి. సోమవారం జనార్దనరావు ఓ వీడియో విడుదల చేసి వైఎస్సార్సీపీ మాజీ మంత్రి జోగి రమేశ్ పేరు చెప్పారు. ఇలాంటి సమయంలోనే సిట్... ఎంపీ మిథున్ రెడ్డి నివాసాలు, కార్యాలయంలో సోదాలు చేపట్టడం గమనార్హం.

# 20 ప్రాణాలు బుగ్గిపాలు

జైసల్మీర్

దాదాపు 57 మంది ప్రయాణికులతో మొదలైన ఒక ప్రైవేట్ బస్సు ప్రయాణం అత్యంత విషాదాంతంగా ముగిసింది. బస్సు వేగంగా దూసుకెళ్తున్నప్పుడు ఒక్కసారిగా అంటుకున్న అగ్నికీలలు రెప్పపాటులో బస్సును ఆవహించి అందులోని 20 మంది ప్రయాణికుల ప్రాణాలు తీశాయి. రాజస్థాన్‌లోని జైసల్మీర్ నగరం సమీపంలో మంగళవారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో జైసల్మీర్%–%జోధ్‌పూర్ జాతీయరహదారిపై ఈ ఘోర అగ్నిప్రమాదం జరిగింది. పోలీసుల ప్రాథమిక దర్యాప్తు ప్రకారం బస్సు వెనక భాగంలో షాట్ సర్క్యూట్ సంభవించడంతో ఒక్కసారిగా పెద్ద ఎత్తున పొగ రావడం మొదలైంది. బస్సు అత్యంత వేగంగా వెళ్తుండటంతో గాలులు తోడై మంటలు చెలరేగి వేగంగా బస్సును చుట్టుముట్టాయి. డ్రైవర్ గమనించి బస్సును రహదారిపై ఒక పక్కకు ఆపి అందర్నీ అప్రమత్తంచేసేలోపే 20 మంది ప్రయాణికులు ఆ మంటలకు సజీవ దహనమయ్యారు. 16 మంది ప్రయాణికులకు తీవ్రస్థాయిలో కాలిన గాయాలయ్యాయి. వీరిలో కొందరి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది. విషయం తెల్సుకున్న అగ్నిమాపక, ఆర్మీ సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని క్షతగాత్రులను సమీప ఆస్పత్రులకు తరలించారు. మార్గమధ్యంలో ఇతర వాహనాలు, ట్రాఫిక్ అడ్డుతగలకుండా గ్రీన్‌చానల్ ఏర్పాటుచేశారు. జోధ్‌పూర్ ఆస్పత్రిలో గాయపడిన ప్రయాణికులకు పూర్తిస్థాయిలో చికిత్స, సహాయ సహకారాలు అందించాలని రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. పరిస్థితిని సమీక్షించేందుకు సీఎం జైసల్మీర్‌కు చేరుకున్నారు.





**మొత్తంగా కాలిపోయిన బస్సు**

తొలుత మంగళవారం మధ్యాహ్నం జైసల్మీర్ నుంచి బస్సు జోధ్‌పూర్‌కు బయల్దేరింది. బయల్దేరిన 10 నిమిషాలకే బస్సు అగ్ని ప్రమాదానికి గురైందని పోక్రాన్ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే ప్రతాప్ పురీ మీడియాతో చెప్పారు. వేగంగా వెళ్తున్న బస్సులో చెలరేగిన మంటలు గాలుల ధాటికి రెప్పపాటులో మొత్తంగా అంటుకోవడంతో ప్రమాదతీవ్రత భారీస్థాయిలో ఉంది. మంటలకు బస్సు మొత్తం కాలిపోయింది. బస్సులో పడుకుని ప్రయాణించే విభాగం మొత్తం కాలిబూడిదైంది. కొందరి ప్రయాణికుల మృతదేహాలు అగ్నికికాలిపోయి మాంసం ముద్దలుగా మారిపోయాయి. డీఎన్‌ఏ పరీక్షల తర్వాతే మృతదేహాలను కుటుంబసభ్యులు అప్పగించనున్నారు. విషయం తెల్సి ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుల కుటుంబాలకు తలో రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. గాయపడిన వారికి తలో రూ. 50,000 అందజేయనున్నారు. ప్రమాదంపై రాష్ట్ర గవర్నర్ హరిబావూ బగాదే సైతం తీవ్ర విచారం వ్యక్తంచేశారు. ప్రమాదానికి గురైన బస్సును కొత్త యజమాని కేవలం ఐదు రోజుల క్రితమే కొనుగోలు చేసినట్లు వార్తలొచ్చాయి. ప్రమాద సమయంలో బస్సు నుంచి పెద్ద ఎత్తున మంటలు, దట్టంగా పొగ వెలువ డుతున్న వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారా యి.

# మీ అభివృద్ధిలో భారత్ విశ్వసనీయ భాగస్వామి

న్యూఢిల్లీ

మంగోలియా దేశాభివృద్ధిలో భారత్ విశ్వసనీయ భాగస్వామి పాత్ర పోషిస్తుందని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. నాలుగురోజుల భారత పర్యటనలో భాగంగా మంగళవారం ఢిల్లీకి చేరుకున్న మంగోలియా అధ్యక్షుడు ఉఖ్నా ప్రధాని నరేంద్ర మోదీతో చర్చలు జరిపారు. అధ్యక్ష బాధ్యతలు చేపట్టాక ఉఖ్నా భారత్‌కు రావడం ఇదే తొలిసారి. ఇరువురి ద్వైపాక్షిక చర్చల తర్వాత మోదీ మాట్లాడారు. " భారత్, మంగోలియా బంధం కేవలం ద్వైపాక్షికం కాదు. అంతకుమించిన గాఢమైన, ఆత్మీయ, ఆధ్యాత్మిక బంధం. మన ఇరుదేశాల భాగస్వామ్యం ఇరు దేశాల ప్రజల సత్సంబంధాల్లో ప్రతిబింబిస్తోంది. భారత్ అందించిన 1.7 బిలియన్ డాలర్ల ఆర్థికసాయంతో మంగోలియాలో చేపట్టిన చమురు శుద్ధి కర్మాగారం ప్రాజెక్ట్ ఆ దేశ ఇంధన రక్షణకు మరింత భద్రత చేకూరుస్తుంది. విదేశాల్లో భారత్ చేపట్టిన అతిపెద్ద అభివృద్ధి భాగస్వామ్య ప్రాజెక్ట్ ఇదే. ఇందులో మంగోలియా సిబ్బందితోపాటు 2,500 మందికిపైగా భారతీయ నిపుణులు పనిచేస్తూ ఈ ప్రాజెక్టను సుసాధ్యం చేస్తున్నారు. ఇది మాత్రమేకాకుండా ఎన్నో అంతర్జాతీయ వేదికలపై ఇరు దేశాల భాగస్వాములుగా



కొనసాగుతున్నాయి. ఇండో%–%పసిఫిక్‌లో స్వేచ్ఛా, సులభతర, సమగ్రత వాణిజ్యానికి ఇరుదేశాలు కృషిచేస్తున్నాయి. గ్లోబల్ సౌత్ వాణిని గట్టిగా ఇరుదేశాలు గట్టిగా వినిపిస్తున్నాయి. మంగోలియా పౌరులకు భారత్ ఉచితంగా ఈ%–%వీసాలను అందించనుంది" అని మోదీ చెప్పారు.

**పలు రంగాల్లో పరస్పర సహకారం**

ఈ సందర్భంగా ఉఖ్నా భారత్‌ను పొగిడారు. "స్వచ్ఛ ఇంధన రంగంలో భారత్ అద్భుతంగా నాయకత్వ పాత్ర పోషిస్తోంది. ముఖ్యంగా అంతర్జాతీయ సౌరకూటమిలోనూ భారత్ తనదైన కీలక భూమిక పోషిస్తోంది" అని శ్లాఘించారు. తర్వాత మోదీ మాట్లాడారు. "బౌద్ధమతం విషయంలో ఇరుదేశాలు తోబుట్టువులే. గౌతమ బుద్దుడి ముఖ్య శిష్యులైన సరిపుత్ర, మౌద్గల్యాయానల పవిత్ర అవశేషాలు వచ్చే ఏడాది మంగోలియాకు భారత్ అప్పగించనుంది. గందన్ బౌద్ధారామానికి భారత్ త్వరలో ఒక సాంస్కృతిక ఉపాధ్యాయుడిని పంపనుంది. ఆయన అక్కడి బౌద్ధ ప్రాచీన ప్రతులను అధ్యయనం చేయనున్నారు.

మంగోలియాలో బౌద్ధమత వ్యాప్తికి నాటి బిహార్‌లోని పురాతన నలంద విశ్వవిద్యాలయం ఎంతగానో సాయపడింది. ఇప్పుడు అదే రీతిలో గందన్ మఠం, నలంద వర్సిటీల మధ్య అనుసంధానాన్ని మెరుగుపరుస్తాం "అని మోదీ చెప్పారు. "లద్దాఖ్ స్వయంప్రతిపత్తి పర్వతప్రాంత అభివృద్ధి మండలి, మంగోలియాలోని అరా?ంగాయ్ ప్రావిన్స్‌ల మధ్య సాంస్కృతిక బంధం బలపడేందుకు మంగళవారం ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాం. రక్షణ మొదలు భద్రత, ఇంధనం, గనులు, సమాచార సాంకేతికత, విద్య, ఆరోగ్యం, సంస్కృతిక సహకార రంగాల్లో ఇరుదేశాల భాగస్వామ్యం, పరస్పర సహకారం మరింత బలపడింది" అని మోదీ అన్నారు. 1955లో ఇరుదేశాల మధ్య దౌత్యసంబంధాలు మొదలయ్యాయి.

## రాష్ట్ర ప్రభుత్వం దర్యాప్తు చేయకుంటే మీరే విచారణ చేపడతారా?

న్యూఢిల్లీ

తమిళనాడులో మద్యం షాపు లైసెన్సుల స్కాంలో తమిళనాడు రాష్ట్ర మార్కెటింగ్ కార్పొరేషన్ (టీఎన్‌ఎసఎంఏసీ) పాత్రపై దర్యాప్తు చేపట్టిన ఈడీకి సుప్రీంకోర్టు కీలక ప్రశ్నలు సంధించింది. ఒక నేరాన్ని రాష్ట్రప్రభుత్వం దర్యాప్తు చేయడం లేదని మీరు అనుమానిస్తే.. మీరే వెళ్లి సొంతగా విచారణ చేపడతారా? ఇలాగైతే సమాఖ్యవాదం ఏముంటుంది? దర్యాప్తు హక్కు రాష్ట్రప్రభుత్వానిది. దానిని మీరే లాగేసుకోవడం లేదా' అని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ ఈడీని మంగళవారం నిలదీశారు. మద్యం షాపుల లైసెన్సుల స్కాంలో టీఏఎసఎంఏసీ అవకతవకలకు పాల్పడిందంటూ.. ఈడీ విచారణ చేపట్టింది. కార్పొరేషన్‌కు చెందిన పది కార్యాలయాల్లో ఈ ఏడాది మొదట్లో సోదాలు చేపట్టింది. లెక్కకు రాని రూ.వెయ్యి కోట్ల నగదు స్వాధీనం చేసుకున్నామని తెలిపింది. దీనిని తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఆ వ్యాజ్యం మంగళవారం మరోసారి విచారణకు వచ్చింది. తమిళనాడు తరఫున సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. ఈడీ తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ (ఏఎసజీ) స్పందిస్తూ.. రాష్ట్రప్రభుత్వం 47 కేసులు పెట్టినా.. అవినీతి విచ్చలవిడిగా కొనసాగుతోందని.. అందుచేత ఈడీ దర్యాప్తు చేయొచ్చని అన్నారు. చీఫ్ జస్టిస్ జోక్యం చేసుకుని.. అలాగైతే సమాఖ్యవాదం పరిస్థితేంటని అడిగారు. చట్ట ఉల్లంఘన జరిగిందని దర్యాప్తు సందర్భంగా ఈడీ కనిపెడితే.. దానిని రాష్ట్రప్రభుత్వ దర్యాప్తు సంస్థతో పంచుకోవాలని పీఎంఎల్‌ఏ సెక్షన్ 66(2) చెబుతోందని గుర్తుచేశారు. అనంతరం టీఏఎసఎంఏసీపై ఈడీ దర్యాప్తు, సోదాలు, వస్తువుల స్వాధీనంపై గతంలో విధించిన స్టే ఉత్తర్వులను ధర్మాసనం పొడిగించింది.

## ఐజీ ఆత్మహత్య కేసులో ట్విస్ట్

చండీగఢ్

హరియాణా సీనియర్ పోలీస్ అధికారి, ఇన్‌స్పెక్టర్ జనరల్ (ఐజీ) పూరన్‌కుమార్ కుమార్ ఆత్మహత్య వ్యవహారంలో ఊహించని పరిణామం చోటుచేసుకుంది. పూరన్‌కుమార్‌పై వచ్చిన అవినీతి ఆరోపణపై విచారణ దర్యాప్తు జరుపుతున్న రోహ్‌తక్ ఏఎస్‌ఐ సందీప్‌కుమార్ ఆత్మహత్య చేసుకున్నారు. అంతకుముందు ఆయన పూరన్ కుమార్‌పై తీవ్రమైన అవినీతి ఆరోపణలు చేశారు. సందీప్‌కుమార్ మృతదేహాన్ని రోహ్‌తక్‌లోని ఆయన నివాసంలో గుర్తించారు. మృతదేహం వద్ద మూడు పేజీల లేఖతోపాటు ఆయన మొబైల్‌లో ఆరు నిమిషాల సెల్ఫీ వీడియో లభించాయి. అందులో ఆయన పూరన్‌కుమార్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. తన ను కులం పేరుతో వేధించారని ఆరోపిస్తూ పూరన్ కుమార్ తన ఆత్మహత్య లేఖలో పేర్కొన్న 8 మంది పోలీస్ అధికారుల్లో ఒకరైన రోహ్‌తక్ ఎస్పీ బిజర్నియా ఎంతో నిజాయితీగల మంచి వ్యక్తి అని సందీప్‌కుమార్ తన ఆత్మహత్య లేఖలో పేర్కొనటం గమనార్హం. సందీప్‌కుమార్ తన రివాల్వర్‌తో కాల్చుకుని మరణించాడని రోహ్‌తక్ ప్రస్తుత ఎస్పీ ఎస్ఎస్ భోరియా తెలిపారు. 'మా డిపార్ట్‌మెంట్‌లో సందీప్‌కు మార్ ఎంతో కష్టపడి పనిచేసే నిజాయితీగల వ్యక్తి'అని చెప్పారు. సందీప్ ఆత్మహత్య లేఖ గురించి మీడియా ప్రశ్నించగా.. దాని గురించి ఇప్పుడే మాట్లాడటం సమస్యలకు దారితీస్తుందని, ఫోరెన్సిక్ బృందం దర్యాప్తు జరుపుతోందని పేర్కొన్నారు. కాగా, తన మరణంతో అయినా దేశం నిజం తెలుసుకుంటుందని సందీప్ తన సెల్ఫీ వీడియోలో పేర్కొన్నారు. 'పూరన్‌కుమార్ అవినీతిపరుడు. అందుకు అనేక సాక్ష్యాలు ఉన్నాయి. దర్యాప్తులో వివక్షను నిరసిస్తూ నేను ప్రాణత్యాగం చేస్తున్నాను. ఆ అవినీతి కుటుంబాన్ని అస్సలు వదలొద్దు. కులరాజకీయాలతో వ్యవస్థను హైజాక్ చేస్తున్నారు' అని అందులో పేర్కొన్నాడు. లిక్కర్ కాంట్రాక్టర్ నుంచి పూరన్‌కుమార్ తరఫున రూ.2.5 లక్షలు లంచం తీసుకున్నాడని ఆరోపణలు ఎదుర్కొంటున్న కానిస్టేబుల్ సుశీల్‌కుమార్‌ను అరెస్టు చేయటంలో సందీప్‌కుమార్ కీలకంగా వ్యవహరించారు. కాగా, పూరన్‌కుమార్‌పై కుల వివక్ష ఆరోపణలు ఎదుర్కొంటున్న రాష్ట్ర డీజీపీ శత్రుజీత్ కపూర్‌ను నాయబ్‌సింగ్ సైనీ ప్రభుత్వం సెలవుపై పంపింది. ఆయన స్థానంలో తాత్కాలిక డీజీపీగా 1992 బ్యాచ్ ఐపీఎస్ అధికారి ఓపీ సింగ్‌కు బాధ్యతలు అప్పగించింది.

**మోదీ రాతిగుండె కరగదా?: రాహుల్**

పూరన్‌కుమార్ కుటుంబాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. పూరన్ కుమార్‌ను కులంపేరుతో వేధించి ఆత్మహత్యకు కారణమై అధికారులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. భర్త మృతదేహానికి గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించేందుకు పూరన్‌కుమార్ సతీమణి, సీనియర్ ఐఏఎస్ అధికారి అమ్‌నీత్ పీ కుమార్, ఆయన ఇద్దరు కుమార్తెలు వారాలుగా ఎదురు చూస్తున్నారని.. అయినా ప్రధాని మోదీ, సీఎం సైనీ రాతి మనసులు కరగటం లేదని ఆరోపించారు. ఎంత చదువుకున్నా, ఎంత ప్రజ్ఞా పాటవాలు ఉన్నా, జీవితంలో ఎంత ఎత్తుకు ఎదిగి నా ఈ దేశంలో దళితులపై అణచివేత తప్పదని పూరన్‌కుమార్ ఆత్మహత్య ఘటన నిరూపిస్తోందని రాహుల్‌గాంధీ పేర్కొన్నారు.

# మల్లోజుల వేణుగోపాల్‌రావు లొంగుబాటు

పెద్దపల్లి

గత కొన్ని రోజులుగా వామపక్షవాదులు, ప్రజాసంఘాల శ్రేణులు ఊహిస్తున్నట్లుగానే.. సీపీఐ (మావోయిస్టు) కేంద్ర కమిటీ, పొలిట్ బ్యూరో, సెంట్రల్ మిలిటరీ కమిషన్ సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్‌రావు పోలీసులకు లొంగిపోయారు. నాలుగున్నర దశాబ్దాల ఉద్యమ, అజ్ఞాత జీవితం వీడి మంగళవారం మహారాష్ట్రలోని గడ్చిరోలి పోలీసుల ఎదుట 60 మంది మావోయిస్టులతో కలిసి ఆయన లొంగిపోయారు. వీరిలో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీకి చెందిన ముగ్గురు సభ్యులు, పలు డివిజినల్ కమిటీలకు చెందిన పది మంది సభ్యులు కూడా ఉన్నారు. మొత్తం 54 ఆయుధాలతో సహా వీరు లొంగిపోయారని, ఆ ఆయుధాల్లో ఏడు ఏకే 47లు, తొమ్మిది ఇన్సాస్ రైఫిళ్లు ఉన్నాయని ఒక పోలీసు అధికారి వెల్లడించారు. సోమవారం రాత్రి 10 గంటల సమయంలో మావోయిస్టులు వారంతటవారే లొంగిపోయేందుకు ముందుకు వచ్చారని తెలిపారు. మహారాష్ట్రలోని హెూడ్రి అనే గ్రామం వద్ద నుంచి వారిని పోలీసు వాహనాల్లో గడ్చిరోలి పోలీసు ప్రధాన కార్యాలయానికి తీసుకొచ్చామని వెల్లడించారు. అక్కడ ఆయుధాలను అప్పగించి వారు లొంగిపోయారన్నారు. కాగా, మల్లోజుల వేణుగోపాల్‌రావు మీద రూ.6 కోట్ల రివార్డు ఉంది. వందకు పైగా కేసులు నమోదై ఉన్నాయి.

**అత్యంత కీలక నేతల్లో ఒకరు**

70 ఏళ్ల వయసున్న వేణుగోపాల్‌రావు అలియాస్ భూపతి, సోనును మావోయిస్టు పార్టీలో అత్యంత కీలకమైన నేతల్లో ఒకరిగా భావిస్తారు. ఆ పార్టీ సిద్ధాంతకర్తగా ఆయనకు పేరుంది. ఛత్తీసగఢ్ అడవుల్లోని పార్టీకి బాహ్యాప్రపం చానికి మధ్య ఆయన అనుసంధానకర్తగా కూడా వ్యవహరించినట్లు సమాచా రం. ఆపరేషన్ కగార్ నేపథ్యంలో ఈ ఏడాది మే నెలలో మావోయిస్టు పార్టీ

**లొంగుబాట్ల వెనుక పోలీసు నిఘా వర్గాల సుదీర్ఘ కసరత్తు**

ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు మరణించిన తర్వాత..



పార్టీకి తదుపరి సారథ్యం వహించే నేతల్లో వేణుగోపాల్‌రావు పేరు కూడా ప్రముఖంగా వినిపించింది. అయితే, ఆ బాధ్యతలు తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీకి అప్పగించారని, పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఆయన నియమితులయ్యారని వార్తలు వెలువడ్డాయి. మరోవైపు, కగార్‌లో భాగంగా వరుసగా ఎన్‌కౌంటర్లు జరగటం, మావోయిస్టు పార్టీ అత్యంత సీనియర్ నేతలను, సెంట్రల్ కమిటీ సభ్యులను కోల్పోవటం జరుగుతూ వచ్చింది. వచ్చే ఏడాది మార్చి నాటికి మావోయిస్టు ఉద్యమాన్ని తుదముట్టిస్తామని కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్‌షా చెబుతున్నట్లుగానే ఈ పరిణామాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే, మావోయిస్టు పార్టీలో అంతరంగిక చర్చ ప్రారంభమైనట్లు సమాచారం. ఆయుధాలు విడిచిపెట్టి జనజీవనస్రవంతిలో కలిసి, ప్రజా సమస్యలపై బహిరంగ ఉద్యమాలు నిర్మించాలని తద్వారా మావోయిస్టు పార్టీని రక్షించుకుందామని వేణుగోపాల్ ప్రతిపాదించగా.. దానిని ఇతర నేతలు వ్యతిరేకించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే వేణుగోపాల్ నుంచి అనూహ్యంగా విడుదలైన ఒక బహిరంగలేఖ పెను సంచలనం సృష్టించింది. సాయుధపోరును తాత్కాలికంగా వదిలిపెట్టి శాంతిమార్గంలోకి వస్తామని, ప్రభుత్వంతో చర్చలు జరపటానికి సిద్ధమంటూ ఆయన మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి అభయ్ హెూదాలో, తన ఫొటో ముద్రించి ఉన్న లేఖను విడుదల చేశారు. ఈ లేఖకు ప్రతిగా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్.. సాయుధ పోరాటాన్ని వీడేది లేదంటూ ఓ లేఖ విడుదల చేశారు. ఆ తర్వాత కూడా వేణుగోపాల్ తన ప్రతిపాదనను సమర్థిస్తూ మరో లేఖ విడుదల చేశారు. దీంతో ఆయన లొంగిపోవడం ఖాయమని అంతా భావించారు. వారం రోజుల క్రితమే ఆయన హైదరాబాద్ పోలీసులకు లొంగిపోయారనే వార్తలు కూడా వెలువడ్డాయి. తాజాగా, ఆయన మహారాష్ట్రలో పోలీసుల ఎదుట లొంగిపోయినప్పటికీ, అందుకు సంబంధించిన ఫొటోలను మాత్రం ప్రభుత్వం విడుదల చేయలేదు. కాగా, వేణుగోపాల్‌రావుకు మావోయిస్టు పార్టీలో కొన్ని కమిటీలు మద్దతు తెలపటం, భారీ సంఖ్యలో లొంగిపోవటం వంటి పరిణామాలు కూడా చోటుచేసుకున్నాయి. ముఖ్యంగా, వేణుగోపాల్‌రావు ప్రోద్బలంతోనే తెలంగాణలోని భద్రాది–కొత్తగూడెం, ములుగు ప్రాంతాల్లో పలువురు మావోయిస్టులు లొంగిపోయినట్లుగా పోలీసు వర్గాలు తెలిపాయి.

**ఆనందంగా ఉంది**

తమ బాబాయి అడవులను వీడి జనజీవన స్రవంతిలో కలిసేందుకు ముందుకు రావడం ఆనందంగా ఉందని మల్లోజుల వేణుగోపాల్‌రావు పెద్దన్న ఆంజనేయులు కుమారుడు దిలీపశర్మ తెలిపారు. ఆయన ఎలా ఉంటారో ఇప్పటి వరకు చూడలేదని తెలిపారు. ఉద్యమంలోకి వెళ్లిపోయిన కొడుకులను ఒక్కసారైనా చూడాలన్న కోరిక నెరవేరకుండానే నానమ్మ మధురమ్మ మరణించిందని ఆవేదన వ్యక్తం చేశారు. మావోయిస్టుల పునరావాసానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు అభినందనీయమని దిలీప్ శర్మ పేర్కొన్నారు.

**ఆరుగురు మావోయిస్టుల లొంగుబాటు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు, 81, 141 బెటాలియన్ అధికారులు నిర్వహిస్తున్న ఆపరేషన్ చేయూతతో మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ రోహిత్‌రాజు ఎదుట ఆరుగురు మావోయిస్టులు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో బీజాపూర్ జిల్లాకు చెందిన మిలీషియా కమాండర్ పద్దం లక్మా, సీఎన్ఎం కమాండర్ దొడ్డి బుద్రు, పార్టీ సభ్యులు లేఖం బండి, మడవి కోసా, మిలీషియా మెంబర్ మడవి లక్మా, సుక్మా జిల్లాకు చెందిన పార్టీ సభ్యుడు కుంజం పాపారావు ఉన్నారు.

**కోటన్న స్ఫూర్తిగా అడవి బాట**

పెద్దపల్లి పట్టణానికి చెందిన మధురమ్మ, వెంకటయ్య దంపతులకు మల్లోజుల మూడో సంతానం. ఆయన రెండో అన్న మల్లోజుల కోటేశ్వర్‌రావు అలియాస్ కిషన్‌జీ 1975లో సీపీఐ(ఎంఎల్) పీపుల్స్‌వార్ పార్టీలో చేరి అంచలంచెలుగా ఎదిగారు. కేంద్ర కమిటీ సభ్యుడిగా, పొలిట్‌బ్యూరో సభ్యుడిగా పని చేశారు. 2011 నవంబరు 11న పశ్చిమ బెంగాల్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో కిషన్‌జీ మరణించారు. సోదరుడు కిషన్‌జీ స్ఫూర్తితోనే వేణుగోపాల్‌రావు సైతం 1980 ప్రాంతంలో నక్సల్ ఉద్యమంలోకి అడుగుపెట్టారు. 2010 ఏప్రిల్‌లో దంతేవాడలో 76 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్ల మృతికి కారణమైన ఘటనలో వేణుగోపాల్ కీలకపాత్ర పోషించారని చెబుతారు. అదే ఏడాది కేంద్ర కమిటీ సభ్యుడు చెరుకూరి రాజ్‌కుమార్ ఎన్‌కౌంటర్‌లో మరణించిన అనంతరం కేంద్ర కమిటీ అధికార ప్రతినిధిగా నియమితుడయ్యారు. కేంద్ర కమిటీ సభ్యుడిగా, పొలిట్ బ్యూరో సభ్యుడిగా వేణుగోపాల్ పార్టీలో కీలక బాధ్యతలు నిర్వహించారు. అభయ్ పేరిట లేఖలు విడుదల చేసేవారు. ఉద్యమంలో వేణుగోపాల్‌కు సహచరిగా ఉన్న గడ్చిరోలి జిల్లాకు చెందిన సిడాం విమలచంద్ర అలియాస్ తారక అలియాస్ వత్సల ఈ ఏడాది జనవరి 1న మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ ఎదుట లొంగిపోయారు.



### గ్రామాల్లో తాగునీరు లేకున్నా

# చీప్ లిక్కర్ ఏరులై పారుతుంది : జక్కంపూడి

**టిసిఎస్ అంటే సాఫ్ట్‌వేర్ కంపెనీ కాదు**

**సచివాలయాన్ని ఐసిడిఎస్ కార్యాలయంగా మార్చేస్తారా?**

**కల్తీ మద్యంపై ఎక్సైజ్ శాఖకు వినతిపత్రం**





**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజానగరం నియోజకవర్గానికి గోదావరి జలాలు అందుబాటులో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వంలో ప్రజలకు త్రాగడానికి నీరు లేకున్నా నారావారి కల్తీ మద్యం ఏరులై పారుతూ ప్రజల జీవితాన్ని బలికుంటుందని వైఎస్ఆర్సిపి కేంద్రకమిటీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం జక్కంపూడి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో వైకాపా శ్రేణులు, మహిళలు కాపవరం రామాలయం నుండి ఎక్సైజ్ స్టేషన్ వరకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ నారావారి కల్తీ మద్యం వల్ల ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని, ధరలు తగ్గించి నాణ్యమైన మద్యం ఇస్తామని చెప్పి, నాసిరకం మద్యంతో రేట్లను పెంచుతూ ప్రజల ప్రాణాలను బలికుంటున్నారన్నారు. మండలంలో సచివాలయాన్ని ఐసిడిఎస్ కేంద్రంగానూ, రైతు భరోసాకేంద్రం పోలీస్ స్టేషన్ గాని మార్చేస్తారంటూ ఆమె ఆగ్రహం వ్యక్తం చేసి, ప్రజలకు ఆ సేవలు ఎక్కడి నుంచి అందుతాయన్నారు. కల్తీ మద్యంపై త్వరలో మహిళలలో అవగాహన కల్పించి, చంద్రబాబును గద్దె దించడం తధ్యమన్నారు. రైతు పండించిన ధాన్యానికి రేటు లేకున్నా కల్తీ మద్యానికి మాత్రం రేట్లు పెంచుతూ ఎన్డీఏ నాయకుల ఆర్థికంగా బలపడుతున్నారన్నారు. నక్కా రాంబాబు మాట్లాడుతూ గుమ్ములూరులో నాటుసారా తయారీ కేంద్రాలు, ఇతర రాష్ట్రాల మద్యంపై ఎక్సైజ్ శాఖ ఏ చర్యలు తీసుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కంటే వినయ్ తేజ మాట్లాడుతూ నారా లోకేష్ విశాఖపట్నంలో టిసిఎస్ తీసుకొస్తున్నాం, యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు వస్తాయంటే, ప్రజలు సాఫ్ట్వేర్ కంపెనీ అనుకుంటున్నారని, టిసిఎస్ అంటే తంబళ్లపల్లి చీప్ లిక్కర్ ఫ్యాక్టరీ అని ప్రజలకు తెలియడం లేదని, ప్రజలకు అర్థమైన తర్వాత ఎన్డీఏ ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదన్నారు. అనంతరం ఎక్సైజ్ సిఐకు కల్తీ మద్యంపై వైసీపీ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఎటువంటి అసంఘటన చర్యలు జరక్కుండా సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్య కిషోర్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి క్షరి నాగేశ్వరరావు, వాసంశెట్టి పెద్ద వెంకన్న, ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న, అడపా కనకరాజు, కొండపల్లి దుర్గారావు, తాడి హరిచంద్రప్రసాద్ రెడ్డి, బొరుసు బద్రి, సర్పంచులు జాజుల రాము, వెంటపాటి దుర్గారావు, కడియాల పాపారావు, పసుపులేటి బుల్లియ్య నాయుడు, బొండాడ చందు, నేతుల చిన్ని, కళ్యాణం చిట్టిబాబు,శీర్ల ఉమామహేశ్వరి, రమాదేవి, పలువురు వైకాపా నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### కోరుకొండలో కోర్టు ఫీజు, రెవెన్యూ స్టాంప్‌లు

# అందుబాటులో ఉంచాలి

**సామాజిక సేవను దృష్టిలో ఉంచుకోవాలి**



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** కోరుకొండ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ప్రజలకు వివిధ అవసరాల నిమిత్తం కోర్టు ఫీజు స్టాంపులు, రెవిన్యూ స్టాంప్‌లు అందుబాటులో ఉంచాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. కోరుకొండ సబ్ రిజిస్టర్ కార్యాలయం సిబ్బంది గతంలో అన్ని వర్గాల ప్రజలకు కోర్టు ఫీజు స్టాంపులు, రెవెన్యూ స్టాంపులు ఎటువంటి ఇబ్బంది కలగకుండా విక్రయించేవారని, ఇటీవల సిబ్బంది అటువంటి ప్రజోపకార సేవలకు పూర్తిగా స్వస్తి పలికి, వారికి లబ్ధి చేకూరే సేవలను అందిస్తున్నారని పలువురు బహిరంగంగా వాపోతున్నారు. సబ్ రిజిస్టర్ అధికారి ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రజోపకార సేవలో భాగంగా ప్రజలకు కోర్టు ఫీజు స్టాంపులు, రెవెన్యూ స్టాంపులు, స్టాంపింగ్ తో పాటు ఈసీ రుసుములలోను కాస్త జాగ్రత్త వహించాలని పలువురు హితవు పలుకుతున్నారు. ఉద్యోగ బాధ్యతలు భాగంగా ప్రజాసేవలు అందించాలని పలువురు కోరుతున్నారు. ఈ సమస్యలు జటిలం కాకముందే సిబ్బంది తీరు మార్చుకోవాలని, లేకుంటే తగిన పరిణామాలు తప్పవని పలువురు హెచ్చరిస్తున్నారు.

### రాష్ట్ర ప్రభుత్వ కల్తీ మద్యంపై

# కోటి సంతకాల సేకరణ

**కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలతో కూటమి ప్రభుత్వం చెలగాటమాడుతుంది**

**మాజీ మంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెల్లుబోయిన వేణు**

**రాజవోలులో రచ్చబండ కల్తీ మద్యంపై ఉద్యమం**



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** నోటికొచ్చిన హామీలు ఇచ్చి ప్రజలను వంచనకు గురిచేసిన కూటమి ప్రభుత్వ పాలకులను తూర్పార పట్టాలని, ప్రజలకు జరిగిన మోసాన్ని వైసీపీ శ్రేణులు ఇంటింటికి వెళ్లి వివరించాలని మాజీమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాలకృష్ణ పిలుపు ఇచ్చారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నక్కా రాజబాబు ఆధ్వర్యంలో మంగళవారం రాజవోలు గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన రచ్చబండ కార్యక్రమం, రాష్ట్ర ప్రభుత్వ కల్తీ మద్యంపై కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీమంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గం ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ హాజరయ్యారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ ప్రజలను ఇంకా మభ్యపెడుతూనే పాలన సాగిస్తోందని ముఖ్యఅతిథిగా హాజరైన చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాలకృష్ణ అన్నారు. వైఎస్ఆర్సిపి కార్యకర్తలు అంతా పాలకుల దుర్నీతిని, అక్రమాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు తెలియజేయాలి అన్నారు. రాష్ట్రంలో కల్తీ మద్యం దందాను నిర్వహిస్తూ.. ప్రజల ప్రాణాలతో కూటమి ప్రభుత్వం చెలగాటమాడు తోందని డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ఆరోపించారు. సమావేశంలో నాయకులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గూగుల్ రాకతో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి

**సీతంపేటలో సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** గూగుల్ రాకతో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు)అన్నారు. స్థానిక సీతంపేట ప్రాంతంలో సూపర్ జీఎస్టీ...సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని పార్టీ నాయకులతో కలిసి చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యంగెస్ట్ స్టేట్‌గా ఉన్న నవ్యాంధ్ర ప్రదేశ్ హైయస్ట్ ఇన్వెస్ట్ మెంట్స్ స్టేట్‌గా నిలుస్తుందన్నారు. యువతకు ఉపాధి కల్పించాలనే సంకల్పంతో ఒకవైపు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మరోవైపు మంత్రి నారా లోకేష్ అహర్నిశలు శ్రమించి ప్రపంచ ప్రసిద్ధిగాంచిన కంపెనీలను రాష్ట్రానికి తీసుకువస్తున్నారని వివరించారు. 12 నెలలు పాటు శ్రమించి నేషనల్ పాలసీల్లో కూడా మార్పులు చేయించి 2 లక్షల మందికి ఉపాధి కల్పించి రూ.1.33 పెట్టుబడులు పెట్టే గూగుల్ క్లౌడ్ సంస్థను రాష్ట్రానికి తీసుకురావడంలో మంత్రి నారా లోకేష్ వారి కృషి అభినందనీయమని కితాబిచ్చారు. దేశంలోనే 15 బిలియన్ డాలర్ల ఎఫ్డిఐను సాధించడం ఇదే తొలిసారన్నారు. హైదరాబాద్లో మైక్రోసాఫ్ట్ రావడంతో టెక్ అభివృద్ధికి ఎలా గేమ్ చేంజర్ అయిందో, అలా ఇప్పుడు గూగుల్ విశాఖకు రావడం ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ అభివృద్ధికి గేమ్ చేంజర్‌గా మారనుందన్నారు. ప్రపంచం మొత్తం నేడు సిటీ ఆఫ్ డెస్టినీ వైపే చూస్తుంది. గూగుల్ క్లౌడ్ సంస్థ నేడు మన ప్రభుత్వం ఒప్పందం శుభపరిణామమన్నారు. ప్రపంచంలోనే అమెరికా తర్వాత అతిపెద్ద, దేశంలోనే తొలి ఏఐ హబ్బు గూగుల్ క్లౌడ్ సంస్థ విశాఖలో ఏర్పాటు చేయబోతుందన్నారు. ఈ డేటా సెంటర్ ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడంతో పాటు వ్యవసాయం, వైద్యం, విద్య రంగాలు మెరుగుపడతాయన్నారు. వివిధ దేశాలకు నేరుగా కంప్యూటర్ డేటా పంపేందుకు, బ్రాడ్బ్యాండ్ వేగాన్ని పెంచేందుకు సముద్రగర్భ కేబుల్ వ్యవస్థను ఏర్పాటు గూగుల్ విశాఖలో ఏర్పాటు చేయనుందన్నారు. ఈ సబ్ సీ కేబుల్ నెట్వర్క్ న్ను అంతర్జాతీయ నెట్వర్కు కనెక్ట్ చేసి, దేశంలోని వివిధ ప్రాంతాల్లోని డిజిటల్ ఆధారిత వ్యవస్థలకు గూగుల్ అనుసంధానం చేయనుందని, దీంతో అంతర్జాతీయ స్థాయిలో విశాఖపట్నం కనెక్టివిటీ కేంద్రంగా మారనుందన్నారు. ఈ హబ్లోని ఏఐ టెక్నాలజీ ద్వారా గూగుల్ సెర్చ్, యూట్యూబ్, జీ మెయిల్, యాడ్స్, క్లౌడ్ వంటి ఇతర గూగుల్ సేవలు విశాఖ నుంచే ప్రపంచానికి అందించబడనున్నాయన్నారు. దేశం మొత్తం గర్వించే సంస్థ రాష్ట్రానికి వస్తే దేశవ్యాప్తంగా అందరూ ప్రశంసిస్తుంటే వైసీపీ నేతలు స్వాగతించకుండా కడుపుమంటతో గూగుల్ క్లౌడ్ సంస్థకు భూములు ఇవ్వకుండా అడ్డుపడి ఆ సంస్థపై కూడా తప్పుడు ప్రచారం చేసేందుకు కుట్రలు చేయడం దుర్మార్గని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మండిపడ్డారు.

# హుక్కుంపేట పంచాయతీ కార్మికుడు ప్రసాద్ మృతదేహంతో ఆందోళన..

**కార్మికుడు మృతికి పంచాయతీ అధికారుల నిర్లక్ష్యమే కారణం - కుటుంబ సభ్యులు ఆరోపణ**





**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** హుకుంపేట పంచాయతీలో ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తున్న పసలపూడి ప్రసాద్ (55) కుటుంబాన్ని ఆదుకోవాలని అతని కుటుంబ సభ్యులు, పంచాయతీ కార్మికులు డిమాండ్ చేశారు. మంగళవారం హుక్కుం పేట పంచాయతీ కార్యాలయం వద్ద మృతుడు పసలపూడి ప్రసాద్ మృతదేహంతో ఆందోళన నిర్వహించారు. ప్రసాద్ కుటుంబానికి న్యాయం జరిగే వరకూ ఆందోళన విరమించమని హెచ్చరించారు. పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం వల్లే పంచాయతీ కార్మికుడు పసలపూడి ప్రసాద్ మృతి చెందాడని ఆరోపించారు. మృతుడి కుటుంబ సభ్యులు పసలపూడి దివాకర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉండగా గుండె పోటుతో ట్రాక్టర్ స్టీరింగ్ పై పడి అస్వస్థతకు గురి అయిన పసలపూడి ప్రసాద్‌ను హుకుంపేట పంచాయతీ సిబ్బంది సకాలంలో ఆసుపత్రికి తీసుకు వెళ్లలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అతనిని ఇంటి వద్ద దిగబెట్టి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. సకాలంలో వైద్యం అందక మృతి చెందాడని పేర్కొన్నారు. మృతుడికి తల్లి, చెల్లి,తో పాటు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారని అధికారులు నిర్లక్ష్యం వల్ల ఆ కుటుంబం రోడ్డున పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుడికి పంచాయతీ ఉద్యోగంతో పాటు టిడిపి పార్టీ సభ్యత్వం కూడా ఉందని వివరించారు. సంఘటన స్థలంలో పంచాయతీ సూపర్వైజర్ ఉన్నప్పటికీ హాస్పిటల్ కి తరలించలేదని తెలిపారు. ప్రసాదును సకాలంలో హాస్పిటల్‌కి తరలించి ఉంటే ప్రాణాలతో బయటపడే వాడని అన్నారు. పంచాయతీ కార్మికులకు గత పంచాయితీ ఈవో వెంకట్రావు ఈఎస్ఐ, పిఎఫ్ చెల్లించకపోవడం వల్ల పంచాయతీ కార్మికులు ప్రభుత్వం నుంచి అందవలసిన సౌకర్యాలు కోల్పోతున్నారని తెలిపారు. పంచాయతీ అధికారులు ఈఎస్ఐ, పిఎఫ్ చెల్లించి ఉంటే ఐదు లక్షల రూపాయలు కార్మికుడి కుటుంబానికి ప్రభుత్వం నుంచి అందేవని అన్నారు. మృతుడు కుటుంబానికి ఎక్స్ గ్రేషియా ప్రకటించి ప్రభుత్వం నుంచి అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటనపై పంచాయతీ ఈఓ కాశీ విశ్వనాథ్‌ను వివరణ కోరగా తాను సోమవారం కోర్టు పనిమీద అమరావతిలో ఉన్నానని తెలిపారు. తనకు పంచాయతీ సూపర్వైజర్ ఫోన్ చేసి పసలపూడి ప్రసాద్‌కు అనారోగ్యం వలన కళ్ళు తిరిగి పడిపోయాడని తెలిపారని వివరించారు. మృతుడు పసలపూడి ప్రసాద్ కాంట్రాక్ట్ కార్మికుడని ప్రభుత్వం నుంచి అందవలసిన అన్ని రకాల పథకాలు అందించేందుకు కృషి చేస్తానని, అలాగే ఎంపీడీవో, డిపిఓ, అధికారులకు ,రూరల్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని తగిన న్యాయం చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.నిరసనలో పసలపూడి శ్రీనివాస్, మారంపూడి వెంకన్న, పంచాయతీ కార్మికురాలు ధనలక్ష్మి, పంచాయతీ కార్మికులు, కుటుంబ సభ్యులు, పెద్ద ఎత్తున పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.

### బిల్డర్ బాబి ఆధ్వర్యంలో

# ఓట్ చోర్‌కు నిరసనగా సంతకాల సేకరణ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఓటర్ల జాబితా అవకతవకలపై కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్త నిరసనలో భాగంగా రాజమండ్రి సిటీ నియోజకవర్గంలో తూర్పు గోదావరిజిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బిల్డర్ బాబి ఆధ్వర్యంలో మంగళవారం సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా బిల్డర్ బాబి ఇంటింటికి వెళ్ళి సంతకాలు సేకరించారు. ఓట్ చోరీకి వ్యతిరేకంగా ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సంతకాలు పెట్టి ఈ కార్యక్రమానికి మద్దతు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా బిల్డర్ బాబి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తరఫున ఇలాంటి కార్యక్రమాలు చేసి ఓటు చోరీకి పాల్పడిన బీజేపీ తీరుపై నిరసన వ్యక్తం చేస్తూ ప్రజల తరఫున పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### నైపుణ్య శిక్షణ కేంద్రంలో

# మెటీరియల్ పంపిణీ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక లాలాచెరువులో గల స్వర్ణాంధ్ర సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న బ్యూటిషన్, కుట్టు మరియు మగ్గం వర్క్ లలో శిక్షణ పొందుతున్న 72 మంది విద్యార్థినులకు ఉచితంగా మెటీరియల్ బహుకరించారు. సోమవారం మధ్యాహ్నం స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమ ప్రాంగణంలో గల నైపుణ్య శిక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమం లో సుమారు 36వేల రూపాయల విలువైన మెటీరియల్ ను విద్యార్థినులకు రాంబాబు అందించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ 80వ బ్యాచ్ ఉచిత శిక్షణా కార్యక్రమం ప్రారంభమైందని 45 రోజులు పాటు జరిగే ఈ శిక్షణలో బ్యూటిషన్ కోర్స్ తో పాటు కుట్టు మరియు మగ్గం వర్కులలో మహిళలకు ఉచిత శిక్షణ అందిస్తామన్నారు. ఆసక్తి గల మహిళలు స్వర్ణాంధ్ర ప్రాంగణానికి స్వయంగా వచ్చి చేరవచ్చు అన్నారు. శిక్షణా కాలంలో ఉచిత మెటీరియల్ తో పాటు మధ్యాహ్నం భోజనం శిక్షణానంతరం సర్టిఫికెట్ ఉచితంగా అందిస్తామ న్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాంబాబు కోరారు. ఇప్పటివరకు స్వర్ణాంధ్ర నైపుణ్య శిక్షణా కేంద్రం ద్వారా సుమారు 20వేలకు పైబడి మహిళలు ఉచితంగా శిక్షణ పొందారన్నారు. స్వర్ణాంధ్ర ద్వారా శిక్షణ పొందిన అనేకమంది ప్రభుత్వ పాఠశాలలలో కుట్టు టీచర్లు గాను అలాగే అనేకమంది స్వయం ఉపాధి అవకాశాల ద్వారా కుటుంబాలను పోషించుకుంటున్నారన్నారు. శిక్షణ సమయంలో వ్యక్తిత్వ వికాసం, పరిసరాల పరిశుభ్రత, కుటుంబ నిర్వహణ, ఆర్థిక భద్రతతో పాటు పలు సామాజిక అంశాలపై అవగాహన కల్పిస్తామన్నారు. వివిధ రంగాలలో నిష్ణాతులైన మహిళలను ఆహ్వానించి వారికి ప్రత్యేక పాఠాలు బోధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్ దివ్య, సింధు, మీరాకుమారి స్వర్ణాంధ్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిజినెస్ వాయిస్

### ప్రత్యక్ష పన్నుల నికర వసూళ్లు రూ. 11.89 లక్షల కోట్లు




ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అక్టోబర్ 12 వరకు ప్రత్యక్ష పన్నుల నికర వసూళ్లు 6.33 శాతం వృద్ధితో రూ.11.89 లక్షల కోట్లకు చేరాయి. ఈ మేరకు ఆదాయపు పన్ను శాఖ గణాంకాలు విడుదల చేసింది. కార్పొరేట్ పన్ను వసూళ్లు పెరగడం, రిఫండ్‌లు నెమ్మదించడం ఇందుకు నేపథ్యం. స్థూలంగా చూస్తే ప్రత్యక్ష పన్ను వసూళ్లు(రిఫండ్‌లకు ముందు) రూ. 13.92 లక్షల కోట్లుగా ఉన్నాయి. గత సంవత్సరం ఇదే కాలంలో రూ. 13.60 లక్షల కోట్లుగా ఉన్నాయి. జారీ చేయబడిన వాపసులు రూ. 2.03 లక్షల కోట్లకు తగ్గాయి, ఇది 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ. 2.41 లక్షల కోట్లతో పోలిస్తే దాదాపు 16 శాతం క్షీణత. మొత్తం వసూళ్లలో కార్పొరేట్ పన్ను వసూళ్లు రూ. 4.91 లక్షల కోట్ల నుంచి రూ. 5.02 లక్షల కోట్లకు పెరిగాయి, అయితే కార్పొరేటేతర పన్ను వసూళ్లు (వ్యక్తులు, హెచ్‌యూఎఫ్‌లు సహా) రూ. 5.94 లక్షల కోట్ల నుంచి రూ. 6.56 లక్షల కోట్లకు పెరిగాయి. సెక్యూరిటీ లావాదేవీల పన్ను (ఎస్‌టీటీ) వసూల్లు స్వల్పంగా రూ. 30,878 కోట్లకు పెరిగాయి. ఇతర పన్నులు మొత్తం రూ. 294 కోట్లుగా ఉన్నాయి. 2025-26 పూర్తి ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వం రూ. 25.20 లక్షల కోట్ల ప్రత్యక్ష పన్ను వసూళ్లు జరుగుతాయని ఇది గత ఆర్థిక సంవత్సరం కంటే 12.7 శాతం అధికం.

### 8 ఏళ్ల కనిష్టానికి రిటైల్ ద్రవ్యోల్బణం



దేశంలో రిటైల్ ద్రవ్యోల్బణం గణనీయంగా తగ్గింది. సోమవారం కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం, సెప్టెంబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 1.54 శాతంగా నమోదైంది.ఇది 2017 తర్వాత నమోదైన అత్యల్పమని మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇక, అంతకుముందు ఆగష్టులో నమోదైన 2.07 శాతం కంటే కూడా భారీగా దిగొచ్చింది. సమీక్షించిన నెలలో ద్రవ్యోల్బణ తగ్గుదలకు ప్రధానంగా కూరగాయలతో పాటు పాటు వంటనూనె, పండ్లు, తృణ ధాన్యాలు, పప్పుధాన్యాలు, గుడ్లు, ఇంధన ధరలు తగ్గిపోవడమే. సెప్టెంబర్ నెలలో అహార పదార్థాల ద్రవ్యోల్బణం -2.28 శాతంగా ఉంది. 2018, డిసెంబర్ తర్వాత ఆహార ద్రవ్యోల్బణం అత్యల్పంగా నమోదైంది. అలాగే, గ్రామీణ ప్రాంతాల్లో మొత్తం ద్రవ్యోల్బణం -2.17 శాతం, పట్టణ ప్రాంతాల్లో -2.47 శాతం ఉంది. గత నెలలో ఇంధన ద్రవ్యోల్బణం 2.43 శాతంగా, విద్యుత్ ధరలు ఆగస్టులో 2.43 శాతం నుంచి సెప్టెంబర్‌లో 1.98 శాతానికి తగ్గాయి. కూరగాయల ధరలు సెప్టెంబర్ నెలలో 21.38 శాతం తగ్గాయని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

# హెచ్‌సీఎల్ టెక్ లాభం రూ.4,235 కోట్లు




ఐటీ సేవల కంపెనీ హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) రెండో త్రైమాసికంలో రూ.4,235 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని నమోదు చేసింది. 2024-25 జులై-సెప్టెంబరు లాభం రూ.4,237 కోట్లతో పోలిస్తే లాభంలో పెద్దగా మార్పులేదు. ఇదే సమయంలో ఏకీకృత ఆదాయం రూ.28,862 కోట్ల నుంచి 10.6% వృద్ధితో రూ.31,942 కోట్లకు చేరింది. జూన్ త్రైమాసిక లాభం రూ.3,843 కోట్లతో చూస్తే 10.2 శాతం వృద్ధి సాధించింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఆదాయ వృద్ధి అంచనా 3-5 శాతాన్ని కొనసాగిస్తున్నట్లు కంపెనీ పేర్కొంది. సేవల వ్యాపారం ఆదాయ అంచనాలను 3-5 శాతం నుంచి 4-5 శాతానికి సవరించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రూ.12 మధ్యంతర డివిడెండును కంపెనీ బోర్డు ప్రకటించింది. రికార్డు తేదీని అక్టోబరు 17గా, డివిడెండు చెల్లింపు తేదీని అక్టోబరు 28గా నిర్ణయించారు. 'గత త్రైమాసికంలో అడ్వాన్స్‌డ్ ఏఐ ఆదాయం 100 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.880 కోట్లు)ను దాటింది. మొత్తం ఆదాయంలో ఇది 3 శాతానికి సమానం. నిర్వహణ మార్జిన్ 17.5 శాతంగా ఉంది. జూన్ త్రైమాసికంతో పోలిస్తే మార్జిన్లు 116 బేసిస్ పాయింట్లు వృద్ధి చెందాయి. అన్ని విభాగాల్లో కలిపి 2.6 బి.డాలర్ల ఆర్డర్లు పొందాం' అని హెచ్‌సీఎల్ టెక్ సీఈఓ, ఎండీ సి.విజయ్ కుమార్ పేర్కొన్నారు. కొత్త ఒప్పందాల మొత్తం కాంట్రాక్టు విలువ (టీసీవీ) రెండో త్రైమాసికంలో 15.8 శాతం పెరిగి 2.56 బి.డాలర్లు (రూ.22,500 కోట్లు)గా నమోదైంది. ఎటువంటి భారీ ఆర్డరు లేకుండా కంపెనీ తొలిసారి 2.5 బి.డాలర్ల మైలురాయిని అధిగమించిందని విజయ్ కుమార్ తెలిపారు. కంపెనీ మొత్తం వ్యాపారంలో 56.2% వాటా కలిగిన అమెరికా ఆదాయం 2.4 శాతం పెరిగింది. ఐరోపా 7.6%, భారత వ్యాపారం 0.6% వృద్ధి సాధించాయి. హెచ్1బీ వీసా ఫీజుల పెంపు గురించి మాట్లాడుతూ, వీసాలపై ఆధారపడటాన్ని కంపెనీ తగ్గించుకుందని, స్థానిక నియామకాలు, శిక్షణకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు వెల్లడించారు. త్రైమాసిక వేరియబుల్ పేను ఫిక్స్‌డ్ పేగా చేసి, ఉద్యోగుల వేతనాలు చెల్లించనున్నట్లు కంపెనీ ప్రకటించింది. అక్టోబరు నుంచి వేతనాల పెంపును అమలు చేస్తున్నట్లు తెలిపింది. సమీక్షా త్రైమాసికంలో కంపెనీ నికరంగా 3,489 మంది ఉద్యోగులను చేర్చుకుంది. సెప్టెంబరు త్రైమాసికం చివరకు మొత్తం ఉద్యోగుల సంఖ్య 2,26,440గా నమోదైంది. జూన్ త్రైమాసికంలో ఇది 2,23,151గా ఉంది. గత త్రైమాసికంలో కంపెనీ 5,196 మంది ఫ్రెషర్లను నియమించుకుంది.

# ఉద్యోగులు ఇక పీఎఫ్ నుంచి 100 శాతం తీసుకోవచ్చు




ఉద్యోగులకు ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ ఈపీఎఫ్‌ఓ అదిరే శుభవార్త చెప్పింది. ప్రావిడెంట్ ఫండ్ ఖాతా నుంచి డబ్బులు ఉపసంహరణకు సంబంధించిన నిబంధనల సరళీకరణకు ముందుకొచ్చింది. ఇప్పుడు పీఎఫ్ ఖాతాదారులు ఉద్యోగి, యజమాని వాటా సహా పీఎఫ్ అకౌంట్లోని నిధుల్లో ఉపసంహరించుకోగల బ్యాలెన్సులో 100 శాతం విత్ డ్రా చేసుకోవచ్చని తెలిపింది. ఈ మేరకు కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ నేతృత్వంలో జరుగుతోన్న ఈపీఎఫ్‌ఓ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీల సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. దీంతో ఏడు కోట్లకు పైగా ఉన్న పీఎఫ్ ఖాతాదారులకు ప్రయోజనం కలగనుంది. ఈపీఎఫ్‌ఓ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పీఎఫ్ పాక్షిక ఉపసంహరణకు సంబంధించి 13 సంక్లిష్టమైన రూల్స్‌ను ఒకే నిబంధనగా క్రమబద్ధీకరించింది సీబీటీ. మూడు రకాలుగా విభజించింది. అందులో ముఖ్యమైన అవసరాలు (అనారోగ్యం, విద్య, వివాహం), గృహ అవసరాలు, ప్రత్యేక పరిస్థితులుగా వర్గీకరించింది. అలాగే పీఎఫ్ విత్ డ్రా పరిమితులను సైతం పెంచింది. పిల్లల చదువుల కోసం 10 సార్లు తీసుకోవచ్చు. అలాగే వివాహం విషయంలో 5 సార్లు వరకు పార్శియల్ విత్ డ్రాకుఅవకాశం కల్పిస్తోంది. ప్రస్తుత రూల్స్ ప్రకారం అయితే ఈ రెండు అవసరాలకు 3 సార్ల వరకే లిమిట్ ఉంటుంది. మరో కీలక నిర్ణయం తీసుకుంది. అన్ని రకాల పాక్షిక ఉపసంహరణలకు పీఎఫ్ ఖాతాదారుల కనీస సర్వీసును ఏడాదికి (12 నెలలకు) తగ్గించింది. గతంలో ప్రత్యేక పరిస్థితులు ఆప్షన్ కింద పార్శియల్ పీఎఫ్ విత్ డ్రాకు నిరుద్యోగం, పకృతి విపత్తులు, కంపెనీల మూసివేత వంటి కారణాలు మాత్రమే చూపాల్సి ఉండేది. కానీ ఇప్పుడు ఎలాంటి కారణాలు చెప్పాల్సిన అవసరం లేదు. కారణాలు లేకుండానే దరఖాస్తు చేసుకుని పీఎఫ్ విత్ డ్రా చేసుకోవచ్చు. అలాగే పీఎఫ్ అకౌట్లో జమ చేసే మొత్తంలో 25 శాతాన్ని కనీస బ్యాలెన్స్‌గా ఉంచేలా రూల్ తీసుకొచ్చారు. తద్వారా ఈపీఎఫ్‌ఓ అందించే అధిక వడ్డీ (ప్రస్తుతం 8.25 శాతం) ద్వారా పెద్ద మొత్తంలో పదవీ విరమణ ప్రయోజనాలు పొందేందుకు దోహదపడుతుంది.

## క్రీడా వాయిస్

# విండీస్‌పై రెండో టెస్టులో విజయం.. సిరీస్ క్లీన్‌స్వీప్ చేసిన భారత్



**దిల్లీ:** వెస్టిండీస్‌తో జరిగిన రెండో టెస్టులో భారత్ ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. దీంతో రెండు టెస్టుల సిరీస్‌ను 2-0తో క్లీన్‌స్వీప్ చేసింది. 121 పరుగుల లక్ష్యఛేదనలో 63/1తో ఆఖరి రోజు ఆటను ప్రారంభించిన టీమ్ఇండియా మరో రెండు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. కేఎల్ రాహుల్ (58లిబీ 108 బంతుల్లో.. ఓవర్‌నైట్ స్కోరు 25) హాఫ్ సెంచరీతో మెరిశాడు. సాయి సుదర్శన్ (39బీ 76 బంతుల్లో) ఓవర్‌నైట్ స్కోరుకు మరో 9 పరుగులు జోడించి ఔటయ్యాడు. స్లిప్‌లో షై హెూప్ స్టన్నింగ్ క్యాచ్ (రోస్టన్ ఛేజ్ బౌలింగ్) అందుకోవడంతో సుదర్శన్ వెనుదిరిగాడు. శుభ్‌మన్ గిల్ (13బీ 15 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్) కూడా ఛేజ్ బౌలింగ్‌లోనే గ్రీవ్స్‌కు చిక్కాడు. ధ్రువ్ జురెల్ (6లి) నాటౌట్‌గా నిలిచాడు. యశస్వి జైస్వాల్ (8)ని వారికన్ నాలుగో రోజే ఔట్ చేసిన సంగతి తెలిసిందే. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 518/5 వద్ద డిక్లేర్ చేసింది. యశస్వి జైస్వాల్ (175), శుభ్‌మన్ గిల్ (129లి), ధ్రువ్ జురెల్ (44), నితీశ్ రెడ్డి (43) అదరగొట్టారు. కుల్‌దీప్ యాదవ్ (5/82), జడేజా (3/46) విజృంభించడంతో ఫస్ట్ ఇన్నింగ్స్‌లో విండీస్ 248 పరుగులకే కుప్పకూలి 270 పరుగుల లోటుతో ఫాలో ఆన్‌లో పడింది. రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం కరేబియన్ జట్టు గొప్పగా పోరాడింది. కాంప్‌బెల్ (115), షై హెూప్ (103) సెంచరీలకు తోడు జస్టిన్ గ్రీవ్స్ (50లి), రోస్టన్ ఛేజ్ (40), జైడెన్ సీల్స్ (32) రాణించడంతో 390 పరుగులకు ఆలౌటైంది.

వెస్టిండీస్‌పై భారత్‌కు ఇది వరుసగా పదో టెస్టు సిరీస్ విజయం.

కుల్‌దీప్ యాదవ్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, రవీంద్ర జడేజా ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచారు.

## కెప్టెన్ టు కెప్టెన్.. హాఫ్ సెంచరీ తర్వాత వెనుదిరిగిన ఆటపట్టు



మహిళల వన్డే వరల్డ్ కప్‌లో రెండో విజయంపై కన్నేసిన శ్రీలంకకు కెప్టెన్ చమరి ఆటపట్టు (53) శుభారంభమిచ్చింది. విష్మీ గుణరత్నే(33 నాటౌట్)తో కలిసి న్యూజిలాండ్ బౌలర్లను దంచేసన ఆటపట్టు అర్ధ శతకంతో చెలరేగింది. ఆ తర్వాత గేర్ మార్చాలనుకున్న ఆమె వెనుదిరిగింది. కివీస్ కెప్టెన్ సోఫీ డెవినే ఓవర్లో సిక్సర్‌కు యత్నించి బౌండరీ వద్ద మ్యాడీ గ్రీన్ చేతికి చిక్కింది. దాంతో.. తొలి వికెట్ 101 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. గుణరత్నే జతగా హాసిన పెరీరా జట్టుకు భారీ స్కోర్ అందించే పనిలో ఉంది. 25 ఓవర్లకు శ్రీలంక స్కోర్.. 103-1. కొలంబోలోని ప్రేమదాస మైదానంలో టాస్ గెలిచి బ్యాటింగ్ తీసుకున్న శ్రీలంకకు అదిరే ఆరంభం లభించింది. న్యూజిలాండ్ బౌలర్లను దీటుగా ఎదుర్కొన్న చమరి ఆటపట్టు (53), విష్మీ గుణరత్నే(33 నాటౌట్)లు పవర్ ప్లేలో రన్స్ జోడించారు. ఆ తర్వాత కూడా వైట్‌ఫెర్న్స్ బౌలర్లను విసిగించిన ఈ ద్వయం జట్టు స్కోర్ వంద దాటించింది. డెవినే ఓవర్లోనే ఫోర్, ఆపై రెండు పరుగులతో వన్డేల్లో 20వ డెవినే ఓవర్లోనే ఫోర్, ఆపై రెండు పరుగులతో వన్డేల్లో 20వ డెవినే ఓవర్లోనే ఫోర్, ఆపై రెండు పరుగులతో వన్డేల్లో 20వ హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న ఆటపట్టు ఆ తర్వాతి ఓవర్లో వెనుదిరిగింది. సోఫీ డెవినే బౌలింగ్‌లో ఆఫ్‌సైడ్ పెద్ద షాట్ ఆడిన ఆటపట్టు.. బౌండరీ లైన్ వద్ద గ్రీన్ చేతికి దొరికింది. దాంతో.. వికెట్ కోసం నిరీక్షిస్తున్న కివీస్‌కు తొలి వికెట్ లభించింది.

### దేశీయ క్రికెట్ మహా సంగ్రామం ప్రారంభం



అక్టోబర్ 15 దేశీయ క్రికెట్ మహా సంగ్రామం రంజీ ట్రోఫీ 2025-26 ప్రారంభం కానుంది. ఈ టోర్నీకి ఇది 91వ ఎడిషన్. ఇందులో మొత్తం 38 జట్లు పోటీపడనున్నాయి. 28 రాష్ట్రాలకు చెందిన జట్లు (కొన్ని రాష్ట్రాలకు సంబంధించి రెండుకు మించి జట్లు ఉన్నాయి), 4 కేంద్ర పాలిత ప్రాంతాల జట్లు, అలాగే సర్వీసెస్, రైల్వేస్ జట్లు పాల్గొంటున్నాయి. గత సీజన్‌లో విదర్భ విజేతగా, కేరళ రన్నరప్‌గా నిలిచాయి. తొలి మ్యాచ్‌లో ఉత్తర్‌ప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ జట్లు తలపడనున్నాయి. రేపు మొత్తం 16 మ్యాచ్‌లు ప్రారంభమవుతాయి. ఈ టోర్నీ కోసం? దాదాపుగా అన్ని జట్లు తమ ఆటగాళ్లను ప్రకటించాయి. ఈసారి టోర్నీకి చాలామంది టీమిండియా స్టార్లు అందుబాటులో ఉన్నారు.

రంజీ ట్రోఫీ 2025-26లో ఆడనున్న కీలక ఆటగాళ్లు..

ముంబై- శార్దూల్ ఠాకూర్, అజింక్య రహానే, ఆయుశ్ మాత్రే, శివమ్ దూబే, సర్ఫరాజ్ ఖాన్

కేరళ- సంజూ శాంసన్

కర్ణాటక- మయాంక్ అగర్వాల్, కరుణ్ నాయర్

జార?ండ్- ఇషాన్ కిషన్

హైదరాబాద్- తిలక్ వర్మ

బీహార్- వైభవ్ సూర్యవంశీ

బెంగాల్- మహ్మద్ షమీ

ఉత్తరప్రదేశ్- రింకూ సింగ్

అస్సాం- రియాన్ పరాగ్

కాగా, రంజీ ట్రోఫీలో అత్యధిక టైటిళ్లు ముంబై గెలుచుకుంది. ఆ జట్టు ఇప్పటివరకు 42 సార్లు ఛాంపియన్‌గా నిలిచింది. ముంబై తర్వాత కర్ణాటక/మైసూర్ అత్యధికంగా 8 టైటిళు సాధించింది. ఆతర్వాతి స్థానాల్లో ఢిల్లీ (7), మధ్యప్రదేశ్/హెూల్కర్ (5), బరోడా (5), సౌరాష్ట్ర (2), విదర్భ (2), బెంగాల్ (2), తమిళనాడు/మద్రాస్ (2), రాజస్తాన్ (2) జట్లు ఉన్నాయి.



# లిటిల్ హార్ట్స్ మౌళికి భారీ రెమ్యునరేషన్‌తో మైత్రీ సినిమా!

లిటిల్ హార్ట్స్ సినిమాతో నటుడు మౌళి భారీ క్రేజ్ తెచ్చుకున్నాడు. గతేడాదిలో 'హ్యాష్‌ట్యాగ్ 90%౦%' అనే వెబ్ సిరీస్‌తో యూత్‌కు బాగా దగ్గరైన మౌళి తన టైమింగ్ డైలాగ్స్‌తో గుర్తింపు సంపాదించాడు. హీరోగా తొలి సినిమా 'లిటిల్ హార్ట్స్'తో బాక్సాఫీస? వద్ద కాసుల వర్షం కురిపించాడు. ఇప్పుడు పెద్ద నిర్మాతలు కూడా తనతో ఒక సినిమా చేద్దాం అనుకునే రేంజ్‌కు చేరుకున్నాడు. కొత్త దర్శకులు కూడా ఇప్పటికే స్టోరీ చెప్పేందుకు రెడీ అవుతున్నారు. ఈ క్రమంలోనే ఒక భారీ నిర్మాణ సంస్థ నుంచి మౌళికి బిగ్ ఆఫర్ వచ్చినట్లు వార్తలు వస్తున్నాయి. చిన్న సినిమాగా విడుదలైన లిటిల్ హార్ట్స్ బాక్సాఫీస్ వద్ద రూ. 40 కోట్లకు పైగానే కలెక్షన్స్ రాబట్టింది. ఓటీటీలో కూడా ఈ చిత్రం దూసుకుపోతుంది. దీంతో అతని మార్కెట్ కూడా పెరిగింది. ఇప్పుడు మౌళికి ఏకంగా మైత్రీ మూవీ మేకర్స్ నుంచి సినిమా ఆఫర్ ఇవ్వడమే కాకుండా అడ్వాన్స? కూడా ఇచ్చేశారని తెలుస్తోంది. ఏకంగా రూ. కోటి రెమ్యునరేషన్ కూడా వారు ఇస్తామని చెప్పినట్లు సమాచారం. కేవలం రెండో సినిమాకే ఈ రేంజ్ రెమ్యునరేషన్ ఇస్తామని చెప్పడం పెద్ద విషయమేనని చెప్పాలి. ఒక సినిమా హిట్ అయినప్పటికీ మరో ఛాన్స్ రావడం కష్టంగా ఉన్న ఈరోజుల్లో ఒక పెద్ద నిర్మాణ సంస్థ తన వద్దకే వచ్చి ఇలా ఆఫర్ ఇవ్వడం అంటే సాధారణ విషయం కాదు. దీనంతటికీ కారణం మౌళికి యూత్‌తో బాగా కనెక్ట్ ఉంది. సోషల్‌మీడియాలో భారీ ఇమేజ్ ఉంది. అందుకే తనకు మైత్రీ మూవీస్ సినిమా అవకాశం ఇచ్చినట్లు టాక్. ఈ సినిమా గురించి మరిన్ని వివరాలు త్వరలో రావచ్చు.



# డిఫరెంట్ లుక్‌లో శ్రీలీల.. పోస్ట్ వైరల్

యంగ్ సెన్సేషన్ శ్రీలీల.. ఈ ఏడాది 'రాబిన్‌హుడ్', 'జూనియర్' సినిమాలతో వచ్చింది. కానీ ఈ రెండు బాక్సాఫీస్ దగ్గర ఫెయిలయ్యాయి. ఈనెల 31న 'మాస్ జాతర' మూవీతో రానుంది. దీనిపై పెద్దగా అంచనాలైతే లేవు. ఇవి కాకుండా తెలుగు, తమిళ, హిందీలో తలో చిత్రం చేస్తోంది. ఇప్పుడు ఇన్ స్టాలో కొత్తగా ఓ ఫొటో పోస్ట్ చేసింది. ఇప్పుడిది ఏంటా అనే క్వశ్చన్ మార్క్‌గా మారింది. 'ఏజెంట్ మిర్చి'గా శ్రీలీల.. అక్టోబరు 19న ప్రకటన రానుందని చెబుతూ ఓ ఫొటోని ఇన్ స్టాలో పోస్ట్ చేసింది. ఇందులో గ్లామరస్‌గా రఫ్ అండ్ టఫ్ లుక్‌లో కనిపించింది. క్యాప్షన్ చూస్తుంటే ఇదేదో హిందీ ప్రాజెక్టులా అనిపిస్తుంది. అయితే అది సినిమానా లేదా వెబ్ సిరీస్ అనేది క్లారిటీ రావాల్సి ఉంది. ఇవేం కాకుండా యాడ్ లాంటిది అయినా ఆశ్చర్యపోనక్కర్లేదు.ఇకపోతే శ్రీలీల ప్రస్తుతం పవన్ కల్యాణ్ 'ఉస్తాద్ భగత్ సింగ్', శివకార్తికేయన్ 'పరాశక్తి', కార్తిక్ ఆర్యన్‌తో ఓ రొమాంటిక్ సినిమా చేస్తోంది. ఇండస్ట్రీలో ఈ బ్యూటీ నిలబడాలంటే ఇవి కచ్చితంగా హిట్ కావాల్సిన పరిస్థితి. ఎందుకంటే హీరోయిన్‌గా కెరీర్ మొదలుపెట్టిన వరస చిత్రాల్లో నటించింది. కాకపోతే 'ధమాకా', 'భగవంత్ కేసరి'తో పాటు 'పుష్ప 2'లో ఐటమ్ సాంగ్ తప్పితే మిగతావి ఏవి ఉపయోగపడలేదు. ఇప్పుడు చేస్తున్న మూవీస్‌పై కాస్త బజ్ ఉంది. మరి శ్రీలీల లక్ ఏమవుతుందో చూడాలి?

## థామాలో రష్మిక-మలైకా స్పెషల్ డ్యాన్స్.. 'పాయిజన్ బేబీ' వీడియో చూశారా.!




బాలీవుడ్‌లో హారర్-కామెడీ స్త్రీ యూనివర్స్ నుంచి మరో బ్లాక్‌బస్టర్ సిద్ధమవుతోంది. మడాక్ ఫిల్మ్స్ బ్యానర్‌పై ఆయుష్మాన్ ఖురానా, రష్మిక మందన్నా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'థామా'. ఈ చిత్రం దీపావళి కానుకగా అక్టోబరు 21న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా ప్రమోషన్స్‌లో భాగంగా సినిమా నుంచి 'పాయిజన్ బేబీ' అంటూ సాగే స్పెషల్ వీడియోను విడుదల చేశారు. ఈ సాంగ్‌లో రష్మిక మందన్నా, మలైకా అరోరా తమ డ్యాన్స్‌తో అభిమానులకు పిచ్చెక్కిస్తున్నారు. ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వంలో రూపొందిన ఈ హారర్-కామెడీ, మడాక్ యూనివర్స్‌లోని ఐదో చిత్రం ('స్త్రీ', 'భేదియా', 'ముంజ్యా', 'స్త్రీ 2' తర్వాత థామా).

# నేను భయపడ్డా కానీ ఊహించినంత ఏం జరుగలేదు.. పెళ్లిపై కీర్తిసురేశ్



మహానటి సినిమాతో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది కీర్తిసురేశ్. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో స్టార్ హీరోలతో సినిమాలు చేస్తూ వన్ ఆఫ్ ది లీడింగ్ హీరోయిన్‌గా కొనసాగుతోంది. సుదీర్ఘ కాలంగా రిలేషన్‌షిప్‌లో ఉన్న కీర్తిసురేశ్, ఆంటోనీ థట్టిల్ ఫైనల్‌గా 2024లో వివాహబంధంతో ఒక్కటయ్యారు. తన కాలేజీ రోజుల్లో లవ్ స్టోరీ గురించి చెబుతూ తాము పెళ్లి చేసుకోవడానికి 15 ఏళ్ల వెయిట్ చేశామంది. జగపతిబాబు టాక్ షో జయమ్ము నిశ్చయమ్మురా టాక్ షోలో ఆసక్తికర విషయాన్ని షేర్ చేసుకుంది కీర్తిసురేశ్.కీర్తిసురేశ్, ఆంటోనీ రిలేషన్‌షిప్ 2010లో మొదలైందట. ఈ విషయంపై కీర్తిసురేశ్ మాట్లాడుతూ.. తాను సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చేకంటే ముందు 2010 ఇద్దరి రిలేషన్‌షిప్ మొదలుపెట్టినట్టు చెప్పారు. నేను కాలేజీ పూర్తి చేసి నా కెరీర్‌పై ఫోకస్ పెట్టాలనుకున్నా. ఐదారేళ్లు లాంగ్ డిస్టేన్స్ రిలేషన్‌షిప్‌లో ఉన్నాం. అతను ఖతార్‌లో ఉంటే.. నేను చెన్నైలో ఉన్నా. అతడు ఇండియా వచ్చిన తర్వాత మేమిద్దరం సెటిల్ అవ్వడానికి టైం కావాల్సి వచ్చింది. తమ మధ్య మతపరమైన విబేధాల కారణంగా నా కుటుంబం మా ఇద్దరి పెళ్లిని ఒప్పుకోదేమోనని భయపడ్డా. ఇంట్లో మతం సమస్యగా మారొచ్చని అనుకున్నాం. నాలుగేళ్ల క్రితం నాన్నతో ఆంటోని గురించి మాట్లాడాను. ఆయన చాలా తేలికగా పని అయిపోయేలా చేశారు. నేను ఊహించనంతగా అసలేం జరుగలేదంది కీర్తిసురేశ్.



# సంక్రాంతికి రెడీ అవుతున్న 'మన శంకర వరప్రసాద్ గారు'

మెగాస్టార్ చిరంజీవి హీరోగా, లేడీ సూపర్‌స్టార్ నయనతార హీరోయిన్‌గా నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రం కోసం మెగా ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ భారీ చిత్రంలో విక్టరీ వెంకటేష్ కీలక పాత్రలో కనిపించనున్నారు. 2026 సంక్రాంతి బరిలో సినిమాను విడుదల చేయాలని మేకర్స్ లక్ష్యంగా పెట్టుకున్నారు. షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా కొనసాగుతోంది. ఇటీవల దసరా సందర్భంగా విడుదలైన 'మీసాల పిల్ల' ఫస్ట్ సింగిల్ ప్రోమో మెగా అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంది. చిరంజీవి గ్రేస్, ఎనర్జీతో చేసిన స్టెప్పులు, భీమ్స్ సిసిరీలియో ఇచ్చిన బీట్ ఫ్యాన్స్‌ను ఫుల్ ఉత్సాహంలోకి తెచ్చాయి. ఇప్పుడు ఆ పాట ఫుల్ లిరికల్ వీడియో కోసం ఎదురుచూస్తున్న అభిమానుల కోసం ఫుల్ సాంగ్ విడుదల చేశారు. ఈ సాంగ్ శ్రోతలని ఎంతగానో ఆకట్టుకుంది. లిరిక్స్ చాలా క్యాచీగా ఉన్నాయి. ఉదిత్ నారాయణ చాలా రోజుల తర్వాత చిరు సినిమా కోసం వాయిస్ అందించారు. దీంతో సాంగ్‌పై హైప్ మరింత పెరిగింది. 'మీసాల పిల్ల' పాటకు భీమ్స్ సిసిరీలియో ఎనర్జిటిక్ మ్యూజిక్ అందించిన విషయం తెలిసిందే. చిరంజీవి స్టెప్పులు, అనిల్ మాస్ ట్రీట్మెంట్ కలిస్తే ఈ పాట సంక్రాంతి సెన్సేషన్ అవుతుందనే అంచనాలు పెంచేసింది.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైం వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
విద్యా వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

## 'కాంతార'కు అక్కడ మాత్రమే భారీ నష్టాలు



కన్నడ సినిమా కాంతార చాప్టర్ 1 ప్రపంచవ్యాప్తంగా భారీ కలెక్షన్స్‌తో దూసుకుపోతుంది. ఇప్పటికే రూ. 500 కోట్ల క్లబ్‌లో చేరిపోయిన ఈ చిత్రం కలెక్షన్ల జోరు మాత్రం తగ్గడం లేదు. సోమవారం కూడా సుమారు రూ. 20 కోట్లకు పైగానే రాబట్టినట్లు బాక్సాఫీస్ వర్గాలు చెబుతున్నాయి. 12 రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా రూ.675 కోట్ల గ్రాస్ మార్క్‌ను అందుకున్నట్లు ఇండస్ట్రీ వర్గాలు తెలుపుతున్నాయి. దీంతో బాహుబలి-1 ఫైనల్ కలెక్షన్స్ మార్క్‌ను కాంతార దాటేసింది. అయితే, కాంతారా చాప్టర్ 1 అమెరికాలో బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్లు రాబట్టినప్పటికీ గణనీయమైన నష్టాలను చవిచూసే ఛాన్స్ ఉంది. ఇప్పటివరకు, ఈ చిత్రం దాదాపు రూ. 4 మిలియన్ల డాలర్స్ (రూ. 36 కోట్లు) వసూలు చేసింది. అందుకు సంబంధించిన పోస్టర్‌ను కూడా తాజాగా మేకర్స్ షేర్ చేశారు. ఈ కలెక్షన్స్ నంబర్ పర్వాలేదనిపించినప్పటికీ బ్రేక్-ఈవెన్ మార్కుకు చాలా దూరంలో ఉంది. ఈ సినిమాను చాలా ఎక్కువ ధరకు అమెరికాలో కొనుగోలు చేశారని తెలుస్తోంది. ఈ మూవీ బ్రేక్ ఈవెన్ చేయడానికి దాదాపు రూ. 8 మిలియన్ల డాలర్స్ అవసరం అవుతుంది. ఆ మార్క్‌ను కాంతార అందుకోవడం దాదాపు అసాధ్యమనే చెప్పాలి. దీంతో అమెరికాలో కాంతార నష్టాలు మిగల్చడం తప్పదని సమాచారం. అయితే, తెలుగు, కన్నడ, తమిళ్, హిందీ బెల్ట్‌లో మాత్రం భారీ లాభాల దిశగా కాంతార దూసుకుపోతుంది. దీపావళి సందర్భంగా ఈ వారంలో మరో నాలుగు ప్రధాన సినిమాలు విడుదల కానున్నడంతో కాంతారా చాప్టర్ 1 కలెక్షన్స్ ప్రపంచవ్యాప్తంగా మరింత తగ్గే ఛాన్స్ ఉంది. ఏదేమైనా మరో మూడు రోజులు మాత్రమే కాంతార సందడి కనిపించనుంది. ఈ ఏడాదిలో ఛావా సినిమా రూ. 800 కోట్ల కలెక్షన్స్‌తో టాప్ వన్‌లో ఉంది. ఇప్పుడు కాంతార కూడా ఆ మార్క్‌ను అందుకోవాలని చూస్తుంది. 2022లో విడుదలైన కాంతార చిత్రానికి ప్రీక్వెల్‌గా కాంతార చాప్టర్ 1 నిర్మించారు. రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో రుక్మిణి వసంత్, జయరామ్, గుల్షన్ దేవయ్య కీలక పాత్రల్లో నటించారు.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com